




ESTD: 1999

www.voodayam.com

# వుదయం








ఆదిలాబాద్ | 14-02-2026 శనివారం | సంపుటి : 13 | సంచిక : 272 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal | Follow us on


| 7 కార్పొరేషన్లలో చేతికి 4 | 2 కార్పొరేషన్లలో కమలం | సిపిఐ 01 | మున్సిపాలిటీలు 64 కాంగ్రెస్ కైవసం | హంగ్ 36 | బిఆర్ఎస్ 15 | ఏఐఎఫ్‌బి 01 |
|---|---|---|---|---|---|---|

# హస్తపురిలో

# హంగ్ దరువు

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పట్టం
- నాలుగు కార్పొరేషన్లు, 64 పుర పీఠాలు 'హస్త'గతం
- కార్పొరేషన్లలో ఖాతా తెరవని బీఆర్ఎస్
- 15 మున్సిపాలిటీలకే పరిమితమైన గులాబీ పార్టీ
- రెండు కార్పొరేషన్లలో వికసించిన కమలం
- 38 స్థానాల్లో హంగ్
- కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఎగిరిన ఎర్రజెండా
- వడ్డేపల్లి పీఠం ఏఐఎఫ్ బి పరం
- స్వతంత్రులు, ఇతర పార్టీ అభ్యర్థులకు ప్రధాన పార్టీల గాలం
- 'క్యాతనపల్లి'ఫలితాల్లో మంత్రి వివేక్‌కు ఎదురుదెబ్బ
- మాజీ ఎమ్మెల్సీ కవితకు ఏఐఎఫ్ బి షాక్
- మేయర్ ఎన్నికల్లో విప్ జారీకి బీఆర్ఎస్ నిర్ణయం
- చిక్కుల్లో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు
- విప్ ధిక్కరిస్తే పదవి పోయే ప్రమాదం
- దుబ్బాక 3వ వార్డులో లక్కీడ్రా.. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు
- మధిరలో పదో వార్డు నుంచి టీడీపీ గెలుపు
- నేరేడుచర్ల లో 14వ వార్డులో జనసేన అభ్యర్థి విజయం
- చిట్యాలలో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ట్రాన్స్ జెండర్ గెలుపు
- జగిత్యాల మున్సిపాలిటీలో జీవన్ రెడ్డి అనుచరుల హవా
- 14 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి విజయం
- చేర్యాలలో సస్పెండ్ అయిన పోలీస్ కానిస్టేబుల్ భార్య గెలుపు

## కింగ్ మేకర్లుగా ఇండిపెండెంట్లు

విజేతలను క్యాంపులకు తరలింపు

చిట్యాలలో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన ట్రాన్స్ జెండర్ గెలుపు

వార్డుల వారీగా పార్టీల గెలుపు

| కాంగ్రెస్ | బిఆర్ఎస్ | బిజెపి | సిపిఐ | ఇతరులు |
|---|---|---|---|---|
| 1346 | 723 | 261 | 0 | 252 |

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి) :** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. ఎన్నికలు జరిగిన ఏడు కార్పొరేషన్లలో నాలుగు చోట్లా గెలుపుబావుటా ఎగురవేసిన హస్తం.. 64 పుర పీఠాలను కైవసం చేసుకున్నది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీల్లో మాత్రమే తన ప్రభావాన్ని చూపింది. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో ఆధిక్యత ప్రదర్శించిన బీజేపీ... ఒక్క మున్సిపాలిటీలోనూ వికసించలేకపోయింది. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు తెలిపి.. ఈ సారి కొత్తగూడెం నుంచి సొంతంగా పోటీ చేసిన సీపీఐ అనూహ్యంగా ఆ కార్పొరేషన్ పై ఎర్రజెండా ఎగురవేసి.. అధికార పార్టీకి ఝలక్ ఇచ్చింది. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో 10 వార్డులకు గానూ ఎనిమిది వార్డుల్లో గెలిచిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్ బి) ఆ పుర పీఠాన్ని కైవసం చేసుకున్నది. ఏఐఎఫ్ బి గెలుపుతో ఖంగుతిన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు అక్కడ ఓటమిపై పోస్ట్ మార్టం నిర్వహించే పనిలో నిమగ్నమయ్యాయి. అన్నింటికి మించి ఈ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా... సమాన ఓట్లతో 38 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. దీంతో అక్కడ స్వతంత్ర, ఇతర పార్టీల అభ్యర్థుల మద్దతు కోసం ప్రధాన పార్టీలు సర్వశక్తులొడ్డుతున్నాయి. ఇదిలావుంటే.. ఖమ్మం జిల్లా మధిరలో 10వ వార్డు కౌన్సిలర్‌గా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడేపూడి రేవతి విజయం సాధించారు. ఇటు సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డు నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేసిన ఆరూరి విజయలక్ష్మీ ఘన విజయం సాధించారు. ఆమె తన సమీప ప్రత్యర్థిపై 60 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాష్ట్రవ్యాప్తంగా హస్తం పార్టీ అభ్యర్థులు జయభేరీ మోగిస్తున్న వేళ.. నేరేడు చర్ల 14వ వార్డులో అటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కాదని.. జనసేన పార్టీ అభ్యర్థికి ఓటర్లు పట్టం కట్టడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచనలంగా మారింది. ఈ విజయంతో జనసేన పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం వచ్చినట్లయింది. ఈసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ 336 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలిపింది. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో 16వ వార్డు లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన తన భార్య విజయలక్ష్మి ఓటమిని తట్టుకోలేక భర్త వెంకట్ రెడ్డి అస్వస్థతకు గురయ్యాడు. దీంతో ఆయన్ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు.

### సీఎం, డిప్యూటీ సీఎం ఇలాకాల్లో హస్తానిదే హవా

ఈ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. కొడంగల్ మున్సిపాలిటీ లోని మొత్తం 12 వార్డులకు కాంగ్రెస్ 10 స్థానాలను కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కేవలం ఒక్కో వార్డు కే పరిమితం అయ్యాయి. 123 కేంద్రాల్లో లెక్కింపు చేపట్టగా..మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. అనంతరం సాధారణ ఓట్ల లెక్కింపు జరిగింది. 144 సెక్షన్ మధ్య పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తోన్న మధిర మున్సిపాలిటీనీ కాంగ్రెస్ కైవసం చేసుకున్నది.

### 38 స్థానాల్లో హంగ్.. ప్రధాన పార్టీలకు తప్పని ఇబ్బందులు

మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల రూపంలో కొత్త తలనొప్పులు వచ్చి పడ్డాయి. ఆయా మున్సిపాలిటీల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిచినప్పటికీ.. విజయానికి కావాల్సిన సీట్లు రాకపోవడంతో.. ఇప్పుడు ఆ పార్టీలకు స్వతంత్రుల మద్దతు అవసరమైంది. ఈ నేపథ్యంలోనే ఇండిపెండెంట్లుగా పోటీ చేసి గెలిచిన వారికి బాగా డిమాండ్ పెరిగింది. దీంతో వాళ్లు.. తమకు ఏ పార్టీ అయితే ఛైర్మన్ పదవి ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామని గొంతెమ్మ కోరికలు కోరుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 37కి పైగా మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మ్యాజిక్ ఫిగర్ దక్కలేదు. దీంతో ఎలాగైనా మున్సిపల్ ఛైర్మన్ పీఠం కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీ అభ్యర్థులను తమ వైపు తిప్పుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. పలుకోట్ల స్వతంత్ర అభ్యర్థులను క్యాంపులకు తరలించే ప్రయత్నం చేయగా ప్రత్యర్థులు అడ్డుకుంటున్నారు.

మిగతా 2లో



## ఈ విజయం ప్రజలకు అంకితం

మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం అన్నారు. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమన్నారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద – మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని చెప్పారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గట్టిపోటీ ఇచ్చాం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఎఎంఎస్) :** మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గట్టి పోటీనిచ్చామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వెల్లడించారు. గత మున్సిపల్ ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమను గుర్తించారని చెప్పారు.. కొన్నిచోట్ల స్వల్ప మెజారిటీతో ఓడిపోయామని, సంస్థాగతంగా బీజేపీ బలపడటం సంతోషకరమన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందన్న రాంచందర్ రావు... బీజేపీ ఓటు షేర్ భారీగా పెరిగిందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా బీజేపీ ప్రభావం ఉండబోతోందని జోస్యం చెప్పారు. జనసేన పార్టీతో పొత్తుపై తాము ఇంకా ఏమీ నిర్ణయించుకోలేదన్నారు. అనారోగ్యంతోనే పవన్ కల్యాణ్ ప్రచారానికి రాలేకపోయారని రాంచందర్ రావు వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనన్న విమర్శలను కొట్టిపారేస్తూ.. మైనారిటీ ఓట్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ వైపు మళ్లాయని, బీజేపీ ఒంటరిగానే పోరాడుతుందని స్పష్టం చేశారు.

## కరీంనగర్ లో బీజేపీని అడ్డుకోలేకపోయారు

### 66 డివిజన్లలో 31 గెలిచాం

### ముగ్గురు ఇండిపెండెంట్లు మద్దతిస్తున్నారు కేంద్రమంత్రి బండి సంజయ్



**వుదయం, కరీంనగర్ :** కరీంనగర్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఓటర్లకు విచ్చలవిడిగా డబ్బులు పంచినా బీజేపీ గెలుపును అడ్డుకోలేకపోయారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లోని చొప్పదండిలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారన్న కేంద్రమంత్రి... ఎంఐఎం బాస్ అసదొద్దీన్ కూడా వచ్చి వెళ్లారన్నారు. మహామహులు ప్రచారం చేసినా కార్పొరేషన్ ను టచ్ చేయలేకపోయారని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవడం పట్టలేని సంతోషాన్ని ఇస్తోందన్నారు.

మిగతా 2లో

## ఎలివేటెడ్ నిర్వాసితులకు న్యాయం

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఎఎంఎస్) :** హైదరాబాద్ లోని పారడైజ్ జంక్షన్ నుంచి షామీర్ పేట ఓ ఆర్ ఆర్ జంక్షన్ వరకు 18.70 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు భూ సేకరణ ప్రక్రియలో పారదర్శకత, స్పష్టత ఉండేలా చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి హామీ ఇచ్చారు. ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో ట్రాఫిక్ తగ్గింపు, కనెక్టివిటీ మెరుగుదల, పట్టణ మౌలిక సదుపాయాల బలోపేతానికి ఈ ఎలివేటెడ్ కారి డార్ ప్రాజెక్ట్ ఎంతో అవసరం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ

మిగతా 2లో

## బెయిల్ మీద ఉన్న వారిని తిరిగి అరెస్టు చేయడానికి నిబంధనలు



5

## ఆరావళిని తాకితే సహించం

హర్యానా జూ సఫారీ ప్రాజెక్టు కోసం ఎటువంటి అభ్యర్థనను ఈ దశలో స్వీకరించం : సుప్రీంకోర్టు

## మేమే ప్రత్యామ్నాయం

- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు తమ తీర్పుతో స్పష్టత ఇచ్చారు
- ఇదే ఉత్సాహంతో జడ్పీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తలబడతాం
- విరోచితంగా పోరాడిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు
- కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధం
- గద్వాలలో ఒక్క ఓటుతో గెలిచాం



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణలో అధికార కాంగ్రె స్కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు తో ఇది తేలిపోయిందన్నారు. ఎన్ని కల్లో కాంగ్రెస్ కు తామే ప్రత్యామ్నాయం అని గొప్పలు చెప్పుకున్న బీజేపీ పుర ఫలితాల్లో ఘోరపరాజయం పాలైందన్నారు.

మిగతా 2లో

## ప్రజాపాలనకు పట్టం



**వుదయం, ఖమ్మం :** మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలు ప్రజాపాలనకు ప్రజలు పట్టం కట్టిన తీర్పు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్రం మొత్తం వ్యక్తమైన ఈ ఆదరణ రానున్న మార్పుకు సంకేతమని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. వారి అభిమానాన్ని వమ్ము కానివ్వకుండా మరింత బాధ్యతతో, మరింత కట్టుబాటుతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం విడుదలైన 'పుర' ఫలితాలపై ఆయన ఖమ్మంలో మీడియా ప్రకటన విడుదల చేశారు. నమ్మకం, విశ్వాసం ఉన్నప్పుడు అది ఆదరణగా మారుతుందని ప్రజలు మరోసారి నిరూపించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లుగా విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు వంటి కీలక రంగాల్లో సాధికారత లక్ష్యంగా అవిశ్రాంతంగా పనిచేస్తోందన్నారు. ఈ గెలుపు ఆ కృషికి లభించిన గౌరవమన్నారు. నిష్కల్మష నాయకత్వం, పారదర్శక పరిపాలన, సమష్టి కృషే ఈ విజయానికి పునాదులని చెప్పారు. ఈ ఎన్నికల్లో కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా శ్రమించార న్న భట్టి... ప్రజలు అభివృద్ధికి మద్దతు ఇ చ్చార ని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం తనకు రాజకీయ ప్రస్థానం మాత్రమే కాదన్న భట్టి.. తన ప్రాణం అన్నారు. మధిర ప్రజలు చూపించిన అపారమైన ప్రేమ, అచంచలమైన విశ్వాసం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ ఎన్నికల్లో 22 స్థానాల్లో 21 స్థానాల్లో అఖండ విజయాన్ని అందించిందని చెప్పారు. ఈ విజయాన్ని మరింత బాధ్యతగా స్వీకరిస్తున్నట్లు తెలిపారు.



2

## ఆ హైదరాబాద్ వాడిని యూపికి రానివ్వొద్దు



అతడు వస్తే మనల్ని ఖతం చేసి పోతాడు

హైదరాబాద్ అంటేనే షేర్వానీ, బిర్యానీ, పరేషానీ

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



### ఆ హైదరాబాద్ వాడిని

# యూపికి రానివ్వొద్దు

### ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (వుదయం బ్యూరో) :**

'ఆ హైదరాబాద్ వాడిని యూపీకి అస్సలు రానీయ వద్దు.. అతను వస్తే మనల్ని ఖతం చేసి పోతాడు' అని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా.. 'హైదరాబాద్ అంటేనే షేర్వానీ.. బిర్యానీ.. పరేషానీ'అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో యూపీకి చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్‌తో పాటు మరో ఇద్దరు నేతలతో ఖర్గే సంభాషించారు. ఇందులో హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదొద్దీన్ ఓవైసీని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. నేరుగా అసదొద్దీన్ పేరును ప్రస్తావించకుండానే ఆయనతో జాగ్రత్తగా ఉండాలని ఇమ్రాన్ మసూద్ ను అప్రమత్తం చేశారు. ఖర్గే.. అసదొద్దీన్ ను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. ముస్లిం ఓటు బ్యాంకు కలిగిన ఇమ్రాన్ మసూద్ వంటి నేతలతో ఖర్గే మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేయడం వెనుక రాజకీయ ప్రాధాన్యత నెలకొన్నది. దీంతో ఖర్గేకు హైదరాబాద్ అంటే ఎందుకంత భయం? అని నెటిజన్లు ప్రశ్నించారు. ఓవైసీ పేరు ఎత్తకుండానే ఖర్గే తనలోని భయాన్ని బయటపెట్టారని విమర్శిస్తున్నారు. ఖర్గే చేసిన ఈ 'ఆఫ్ ది రికార్డ్' సంభాషణ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## ఎలివేటెడ్ నిర్వాసితులకు న్యాయం

### సభ్యులతో భేటీ అయిన కలెక్టర్...

**మొదటి పేజీ తరువాయి..**

భూ నిర్వాసితులతో మాట్లాడి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భూ నిర్వాసితులకు పరిహార విషయంలో ప్రభుత్వ విధివిధానాలు తెలియజేస్తామన్నా కలెక్టర్.. వారి అభిప్రాయాలనూ పరిగణలోకి తీసుకుని ముందుకువెళ్తామన్నారు. కాగా హైదరాబాద్ పరిధిలోని ప్యారడైజ్ నుంచి లోతుకుంట పరిధి వరకు 11.70 కిలోమీటర్ల భూ సేకరణకు సంబంధించి తిరుమలగిరి, కాకాగుడా, తోకట్ట, మచ్చ బొల్లారం గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూ సేకరణ అధికకారి అపర్ణ, హెచ్ఎండిఏ భూసేకరణ అధికారి అర్చన, ఆర్ అండ్ బి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు ఊరట

- మంత్రి సీతక్క చొరవతో అంతర్ జిల్లా డిప్యూటేషన్‌కు అనుమతులు
- 223 మంది పంచాయతీ కార్యదర్శులకు ఉపశమనం
- ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన పంచాయతీ కార్యదర్శుల సంఘాలు

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వంలో జారీ చేసిన జీవో నెం.317 కారణంగా స్థానికత కోల్పోయి దూర ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాల పాటు అంతర్ జిల్లా డిప్యూటేషన్‌పై నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం వెనుక పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క కీలక పాత్ర పోషించారు. జీవో 317 వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీరియస్‌గా తీసుకున్న మంత్రి సీతక్క, పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేశారు.

జీవో 317 వల్ల జరిగిన నష్టాలను సరిదిద్దేందుకు కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం జీవో 190 జారీ చేసింది. ఆ నిర్ణయానికి అనుగుణంగా అంతర్ జిల్లా డిప్యూటేషన్ ప్రక్రియను ప్రారంభించిన తొలి శాఖగా పంచాయతీ రాజ్ శాఖ నిలవడం మంత్రి సీతక్క కృషికి నిదర్శనం. ఖాళీలున్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా డిప్యూటేషన్లకు అనుమతులిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పరిపాలన బలోపేతం చేయడం, సిబ్బందికి న్యాయం చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దుతూ, పారదర్శకంగా, న్యాయబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ నిర్ణయంతో పంచాయతీ కార్యదర్శులకు గణనీయమైన ఉపశమనం లభించడంతో పాటు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలుకానున్నాయి. మంత్రి సీతక్క నాయకత్వంలో పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది సంక్షేమం మరియు గ్రామీణ పరిపాలన బలోపేతానికి కట్టుబడి ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**ప్రభుత్వం, మంత్రి సీతక్కకు సంఘాల ధన్యవాదాలు...**

ఈ నిర్ణయంపై రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. తమ సమస్యలను సానుకూలంగా పరిగణించి వేగంగా పరిష్కరించిన తెలంగాణ ప్రభుత్వం, మంత్రి సీతక్కకు సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికత కోల్పోయి కుటుంబాలకు దూరంగా పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్న పంచాయతీ కార్యదర్శులకు ఈ నిర్ణయం ఎంతో ఊరట కలిగించిందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకుని న్యాయం చేసిన మంత్రి సీతక్కకు, శాఖ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ చేశారు.

## పంచాయతీలకు రూ.387 కోట్ల కేంద్ర నిధులు

### నిధుల విడుదలపై మంత్రి సీతక్క హర్షం

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ.387 కోట్లు విడుదల చేసింది. పంచాయతీలకు పాలక వర్గాలు లేనికారణంగా కేంద్రంనుంచి రావాల్సిన 15వ ఆర్థికసంఘం నిధులు నిలిచిపోయాయి. రెండు నెలలకిందట ఎన్నికలు జరిగి, సర్పంచులు కొలువుదీరడంతో.. బకాయి నిధులను విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. దీని ఆధారంగా విడతలవారీగా బకాయి నిధులు చెల్లించేందుకు కేంద్ర ఆర్థికశాఖ సుముఖత వ్యక్తం చేసింది. అందులో భాగంగానే ఈనెల 5న మొదటి విడత రూ.259.36 కోట్లు విడుదల చేసిన కేంద్రం.. గురువారం రూ.387 కోట్లు విడుదల చేసింది. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధుల విడుదల ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి 15వ ఆర్థికసంఘం నిధులు ఇంకా రూ.2400 కోట్ల వరకు రావాల్సి ఉంది. అయితే ఈ మొత్తాన్ని విడతల వారిగా మార్చి 31నాటికి చెల్లించే అవకాశం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధులు విడుదల చేయడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి చేసిన ప్రతిపాదనలపై కేంద్రం స్పందించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని నిర్ణయించడం పంచాయతీల ప్రగతికి బాటలు వేసినట్లయిందన్నారు.

# 66 డివిజన్లలో 31 గెలిచాం

- ముగ్గురు ఇండిపెండెంట్లు మద్దతిస్తున్నారు
- కేంద్రమంత్రి బండి సంజయ్

**వుదయం, కరీంనగర్ :**

కరీంనగర్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఓటర్లకు విచ్చలవిడిగా డబ్బులు పంచినా బీజేపీ గెలుపును అడ్డుకోలేకపోయారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లోని చొప్పదండిలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారన్న కేంద్రమంత్రి... ఎంఐఎం బాస్ అసదొద్దీన్ కూడా వచ్చి వెళ్లారన్నారు. మహామహులు ప్రచారం చేసినా కార్పొరేషన్ ను టచ్ చేయలేకపోయారని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవడం పట్టలేని సంతోషాన్ని ఇస్తోందన్నారు. కరీంనగర్‌లో బీజేపీని అడ్డుకోలేకపోయారు. ఈ అద్భుత అవకాశాన్ని ఇచ్చిన ఓటర్లకు కృతజ్ఞతలు చెప్పారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిపైనే పోరాటం చేశామన్న ఆయన విజయం సాధించామని చెప్పారు. కార్పొరేషన్ లో మొత్తం 66 డివిజన్లలో 31 గెలిచామనీ మద్దతు ఇవ్వడానికి మరో ముగ్గురు ఇండిపెండెంట్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అభివృద్ధి కోసం మీతో కలిసి వస్తామని మరో ముగ్గురు తమను సంప్రదించారని చెప్పారు. ఓటర్లు ఇచ్చిన తీర్పుతో కరీంనగర్‌ను అత్యంత అద్భుతంగా అభివృద్ధి చేస్తామని బండి సంజయ్ తెలిపారు.





**మేమే ప్రత్యామ్నాయం...**

శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఈ ఎన్నికల్లో ఆశించిన మేరకు మంచి ఫలితాలు సాధించామని చెప్పారు. తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని పల్లె, పట్టణ ప్రజలు తేల్చారన్నారు. ఈ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహంతోనే రాబోయే జడ్పీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తలబడతామన్నారు. ఈ ఎన్నికల్లో వీరోచితంగా పోరాడిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. 15 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ స్పష్టమైన గెలుపొందామని, మరో 30 స్థానాల్లో హంగ్ ఉందని వీటిల్లో ఎలా వ్యహరించాలనేది స్థానిక నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గద్వాలలో నాలుగుసార్లు రీకౌంటింగ్ చేసి చివరికి ఒక్క ఓటుతో గెలిచామన్నారు. ఈ ఎన్నికల్లో చాలా చోట్ల కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు.

**సీపీఐకి ఓపెన్ ఆఫర్...**

కొత్తగూడెం కార్పొరేషన్‌లో హంగ్ పరిస్థితి ఏర్పడటంతో ఇక్కడ మేయర్ సీటు కోసం సీపీఐకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని కేటీఆర్ చెప్పారు. సింగరేణి లో జరిగిన బొగ్గుకుంభకోణాన్ని తాము భయటపెట్టాక పెద్దపల్లి జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు సీపీఐ బహిరంగంగా మద్దతు ఇచ్చిందన్నారు. దాంతో కొత్తగూడెంలో సీపీఐకి తాము మద్దతు ఇచ్చేందుకు సిద్ధమేనన్నారు. ఈ విషయాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో సైతం మాట్లాడానన్నారు. కాంగ్రెస్, బీజేపీని నిలువరించడం కోసం ఈ నిర్ణయాంతో ఉన్నామని కేటీఆర్ ప్రకటించారు. మరోవైపు కొత్తగూడెంలో 60 డివిజన్లు ఉంటే కాంగ్రెస్, సీపీఐ చెరో 22 స్థానాల్లో గెలిచాయి. మిగతా చోట్ల బీఆర్ఎస్ 8, బీజేపీ 1, సీపీఎం 1, స్వతంత్రులు ఆరు చోట్ల గెలుపొందారు. ఇక్కడ కూనంనేని, ఎంపీ రఘురామిరెడ్డి ఇద్దరికీ చెరో ఎక్స్ అఫీషియోతో ఉపయోగించుకున్నా హంగ్ పరిస్థితే ఉంది. ఇప్పుడు బీఆర్ఎస్ ఆఫర్ తో సీపీఐ కోర్టులో బంతి ఉంది. అయితే ఇక్కడ బీఆర్ఎస్ ఆఫర్ ను సీపీఐ అంగీకరిస్తే తెలంగాణ రాజకీయాల్లో ఇదో సరికొత్త సమీకరణంగా మారుతుంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి సీపీఐ కాంగ్రెస్ తో పొత్తు లేదా ఫ్రెండ్లీ పోటీలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు బీఆర్ఎస్ తో జత కడితే ఇది ఆసక్తికర పరిణామంగా మారనుంది.

# హస్తపురిలో హంగ్ దరువు



### విజయం ప్రజలకు అంకితం : సీఎం రేవంత్‌రెడ్డి



మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం అన్నారు. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమన్నారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద – మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని చెప్పారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ.. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**మొదటి పేజీ తరువాయి..**

ఈ క్రమంలో ఆయా మున్సిపాలిటీల్లో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. దీంతో భారీగా మోహరించిన పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు.

తారాస్థాయికి క్యాంపు రాజకీయాలు...

మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపుల రాజకీయాలు ఇప్పటికే తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే గెలిచిన వారు చేజారిపోకుండా ఉండేందుకు అన్ని పార్టీలు తమ అభ్యర్థులను క్యాంపులకు తరలించాయి. ఎవరికీ తెలియకుండా రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లాయి. ఇక హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో మెజారిటీ మార్కును అందుకునేందుకు ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు గాలం వేస్తున్నాయి. తమ పార్టీకి మద్దతు తెలిపిన వారికి భారీగా ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఏది అడిగినా చేసే విధంగా వారిని బుజ్జగిస్తూ.. తమ వైపు లాక్కునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే.. ఇదే అదునుగా భావిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు.. గొంతెమ్మ కోరికలకు తెరలేపుతున్నారు. తమకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తమ మద్దతు కావాలంటే.. తామే మున్సిపల్ ఛైర్మన్ కుర్చీలో కూర్చుంటామని తేల్చి చెబుతున్నారు. దీంతో ఆయా పార్టీలు తలలు పట్టుకుంటున్నాయి. ఇన్ని రోజులు తమ పార్టీ కోసం పనిచేసి.. తమ పార్టీ గుర్తు మీద ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్లుగా గెలిచిన వారిని కాదని.. ఇప్పుడు మద్దతు తెలిపిన వ్యక్తికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని ఎలా కట్టబెడతామని అయోమయంలో పడ్డాయి. ఒకవేళ వారికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని అప్పగించినా.. ఆ తర్వాత తమ పార్టీ నుంచి జంప్ అయితే పరిస్థితి ఏంటి అనే ఆలోచనలో ప్రధాన పార్టీలు పడ్డాయి. అంతమందిని గెలిపించుకున్నా.. మెజార్టీ మార్కును అందుకోకపోవడంతో.. ఆయా మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి చాలా దారుణంగా మారింది. దాదాపు ఇప్పటివరకు వెల్లడైన ఫలితాలను బట్టి చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా 37 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. దీంతో ఆ మున్సిపాలిటీ పరిధిలో జోరుగా అభ్యర్థులను కొనుగోలు చేసే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉదాహరణకు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మొత్తం 11 మంది ఇండిపెండెంట్లు పోటీ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ధీటుగా ప్రచారం చేసిన ఏడో వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్.. తన సీటులో గెలుపొందారు. అలియాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా.. అందులో కాంగ్రెస్ పార్టీ 8 వార్డులు.. బీఆర్ఎస్ 7 వార్డులు, బీజేపీ 3 వార్డులు.. ఒక వార్డులో బీఎస్పీ విజయం సాధించాయి. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన గాదె వెంకటేష్ మద్దతు కీలకంగా మారింది. దీంతో ఆయనను ఒప్పించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రయత్నాలు చేయగా.. మున్సిపల్ ఛైర్మన్ పదవిని తనకు ఏ పార్టీ ఇస్తే వారికే తాను మద్దతు తెలుపుతానని గాదె వెంకటేష్ తేల్చి చెప్పడంతో పార్టీలకు పెద్ద షాక్ తగిలినట్లయింది. మరోవైపు.. జనగామ మున్సిపాలిటీలోనూ ఇదే రకమైన పరిస్థితి నెలకొంది. జనగామలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సమాన వార్డుల్లో విజయం సాధించగా.. 15వ వార్డులో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి పాండు మద్దతు రెండు పార్టీలకు కీలకంగా మారింది. దీంతో అతడి మద్దతు పొందేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు.. పాండును తమ వాహనాల్లో ఎక్కించుకుని తీసుకెళ్లేందుకు ఘర్షణకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత చెలరేగింది. అయితే తనకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానంటేనే ఏ పార్టీకైనా మద్దతు పలుకుతానని చెప్పడంతో వారు షాక్‌కు గురయ్యారు. మరోవైపు 23వ వార్డు అభ్యర్థిని బీఆర్ఎస్ నేతలు క్యాంప్‌నకు తరలిస్తుండగా స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడ్డుకున్నారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. ఎంపీ చామలను ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు రెచ్చిపోవడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది.

**కొత్తగూడెంలో ఎగిరిన ఎర్రజెండా..**

భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో అనూహ్య ఫలితం వెలువడింది. సీపీఐ పార్టీ కొత్తగూడెం కార్పొరేషన్‌ను కైవసం చేసుకుంది. కొత్తగూడెంలో మొత్తం 47 డివిజన్లు ఉండగా.. సీపీఐ 25, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 4, బీజేపీ 1, సీపీఎం 1, ఇండిపెండెంట్ 2 అభ్యర్థులు విజయం సాధించారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ హవా కొనసాగుతున్న తరుణంలో అనూహ్యంగా కొత్తగూడెంలో ఎర్రజెండా రెపరెపలు ఆడటం వామపక్ష శ్రేణులకు ఎక్కడలేని ఉత్సాహాన్ని ఇచ్చింది.

**కవితకు ఏఐఎఫ్ బి షాక్..**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జాగృతి అధ్యక్షురాలు కవితకు షాక్ ఇచ్చింది. కవిత మద్దతు ఇచ్చిన ఆ పార్టీ అభ్యర్థులు మొత్తం పది వార్డులకు ఎనిమిది చోట్ల సింహం గుర్తుపై గెలిచి సత్తా చాటారు. ఫలితాలు వెలువడ్డాకా ఏఐఎఫ్ బి నాయకుడు వడ్డేపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. వడ్డేపల్లిలో తమ గెలుపుకు జాగృతికి ఎలాంటి సంబంధం లేదన్నారు. తాము పార్టీ నుండి బీఫాం తీసుకోవడానికి వెళ్లినపుడు కవిత తమకు జాగృతి కండువా కప్పారన్నారు. అంతే తప్ప ఆమె తమకు మద్దతుగా ప్రచారానికి వచ్చింది లేదన్నారు. ప్రచారంలో ఆమె కండువా మేము వేసుకున్నది లేదని స్పష్టం చేశారు. ఆరోజు తర్వాత ఆమెతో తాము మాట్లాడనే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు రాష్ట్ర రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా ఎదుగుతానని శపథం చేసిన కవిత తన పార్టీ ఇంకా సిద్ధంగా లేకపోవడంతో ఏఐఎఫ్ బీ పార్టీకి మద్దతు తెలిపారు. దీంతో అక్కడ ఆ పార్టీ గెలుపొందగా జాగృతి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ఇంతలో తమ పార్టీ గెలుపునకు కవితకు ఎలాంటి సంబంధం లేదని వడ్డేపల్లి శ్రీనివాస్ ప్లేట్ ఫిరాయించడం హాట్ టాపిక్ గా మారింది.

**వివేక్ కు ఎదురుదెబ్బ..**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు మంత్రి వివేక్ వెంకటస్వామికి ఊహించని షాక్ ఇచ్చాయి. ఆయన సొంత నియోజకవర్గ పరిధిలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. ఆ స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు ముందస్తు పొత్తుతో ఎన్నికలకు వెళ్లటం కలిసి వచ్చింది. క్యాతనపల్లిలో మొత్తం 22 వార్డులు ఉండగా.. ఈ రెండు పార్టీలు 14 వార్డులు కైవసం చేసుకున్నాయి. దీంతో వారికి మున్సిపల్ పీఠం దక్కించుకోవడం ఈజీ అయింది. బీఆర్ఎస్ 10 వార్డులు, కాంగ్రెస్ 7 వార్డులు, సీపీఐ 4 వార్డులు, ఇండిపెండెంట్ ఒక వార్డులో విజయం సాధించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేసింది. పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి.

**ఆందోళనకు దిగిన కాంగ్రెస్ మహిళా అభ్యర్థి..**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కాంగ్రెస్ మహిళా అభ్యర్థి ఆందోళనకు దిగారు. కౌంటింగ్ కేంద్రంలో బీజేపీ అభ్యర్థి, మాజీ మేయర్ సునీల్‌రావు అధికారులను బెదిరిస్తున్నారని 38వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి దేశబోయిన హారిక ఆరోపించారు. 'తమ ప్రత్యర్థులైతే గెలవాలి.. మీ సంగతి చెబుతాను.. మీకు వాళ్లు ఏమైనా ఇచ్చారా..?'అంటూ సునీల్‌రావు బెదిరిస్తున్నారని కౌంటింగ్ కేంద్రం వద్ద ఆందోళన చేశారు. పోలీసులు కూడా మాజీ మేయర్‌కు వంత పాడుతున్నారని ఆరోపించారు. తాను 38వ డివిజన్‌లో గెలిచినా.. ఓడినా.. పర్వాలేదని, కానీ తన డివిజన్‌కు సంబంధించిన ప్రతి ఒక్క ఓటును మళ్లీ లెక్కించాలని ఆమె డిమాండ్ చేశారు.

**సిరిసిల్లలో బీఆర్ఎస్‌కు పట్టం..**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి షాక్ ఇచ్చి బీఆర్ఎస్ కు పట్టం కట్టారు. మొత్తం 39 వార్డులకు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 27 స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్... మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్ 6 స్థానాలకు, బీజేపీ 5 స్థానాలకు పరిమితం కాగా, ఒక చోట స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు వెలువడుతున్న కొద్దీ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది, గులాబీ రంగుతో సిరిసిల్ల పట్టణం మెరిసిపోయింది.

**దుబ్బాక 3వ వార్డులో లక్కీడ్రా.. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు..**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో హోరాహోరీగా సాగిన ఎన్నికల పోరులో 3వ వార్డులో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి ఇరు పార్టీల మధ్య ఆధిక్యం దోబూచులాడింది. చివరకు లెక్కింపు పూర్తయ్యేసరికి ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో అధికారులు అశ్చర్యపోయారు. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఎక్కడా చిన్న తప్పు కూడా జరగకూడదన్న ఉద్దేశంతో ఎన్నికల అధికారులు రెండుసార్లు రీ-కౌంటింగ్ నిర్వహించారు. అయితే, రెండోసారి లెక్కించినా ఫలితంలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో ఎన్నికల నిబంధనల ప్రకారం.. ఓట్లు సమానంగా వచ్చిన నేపథ్యంలో విజేతను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయాలని నిర్ణయించారు. అనంతరం అధికారులు చిన్న స్లిప్పులపై ఇద్దరు అభ్యర్థుల పేర్లు రాసి ఓ బాక్సులో వేసి డ్రా తీయగా బీఆర్ఎస్ అభ్యర్థి పేరు రావడంతో అధికారులు ఆ అభ్యర్థిని విజేతగా ప్రకటించారు.

**ట్రాన్స్‌జెండర్ నాగిళ్ల సుధాకర్ 109 ఓట్ల మెజారిటీతో విజయం..**

నల్లగొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ఒకటో వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్‌జెండర్ నాగిళ్ల సుధాకర్... కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థి జిట్ట నగేష్‌పై 109 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రాజకీయ నేపథ్యం, పార్టీల అండదండలు లేకపోయినా ప్రజల మద్దతుతో ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించిన సుధాకర్.. ఓటు వేసిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

**చిక్కుల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు..**

మున్సిపల్ ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు చిక్కుల్లో పడ్డారు. మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్ల ఎంపికలో కీలకమైన ఎక్స్ అఫిషియో ఓటు వీరి మెడకు చుట్టుకుంది. సాంకేతికంగా వీరంతా ఇంకా బీఆర్ఎస్ సభ్యులుగానే కొనసాగుతున్నారని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేసిన నేపథ్యంలో.. బీఆర్ఎస్ అధిష్ఠానం వీరికి షాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. మేయర్, ఛైర్మన్ ఎన్నికల సమయంలో వీరందరికీ పార్టీ విప్ జారీ చేయాలని కేటీఆర్ ఇప్పటికే నిర్ణయించారు. బీఆర్ఎస్ విప్ జారీ చేస్తే పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' అన్న చందంగా మారనుంది. విప్ పాటిస్తే కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేయాల్సి ఉంటుంది. ఒకవేళ విప్ బేఖాతరు చేస్తే పార్టీ ఆదేశాలను ధిక్కరించినందుకు వారిపై అనర్హత వేటు వేసేందుకు బీఆర్ఎస్‌కు బలమైన చట్టపరమైన ఆధారం లభించనుంది.

**జగిత్యాలలో జీవన్ రెడ్డి అనుచరుల హవా..**

జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కకపోవడంతో రెబల్స్‌గా, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనుచరులు ఏకంగా 14 వార్డుల్లో విజయం సాధించి 'కింగ్ మేకర్లు'గా నిలిచారు. దీంతో జగిత్యాల మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంలో వీరి మద్దతు అత్యంత కీలకంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ కేవలం 12 స్థానాలకే పరిమితం కాగా, బీఆర్ఎస్, బీజేపీలు నామమాత్రపు స్థానాలకే పరిమితమయ్యాయి. ఎంఐఎం రెండు వార్డుల్లో తన ఉనికిని చాటుకుంది. ఇప్పుడు ఈ స్వతంత్ర అభ్యర్థులు ఏ పార్టీకి మద్దతు ఇస్తారనే దానిపై మున్సిపల్ ఛైర్మన్ పీఠం ఆధారపడి ఉంది.



**సస్పెండ్ అయిన పోలీస్ కానిస్టేబుల్ భార్య విజయం..**

సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీలో విధుల నుంచి సస్పెండ్ అయిన పోలీస్ కానిస్టేబుల్ భార్య విజయం సాధించింది. పట్టణంలోని రెండో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిపై 223 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి గీతాంజలి గెలిచారు. గీతాంజలి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తుందని ఆమె భర్తను ఉన్నతాధికారులు విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.



# జాతీయం-అంతర్జాతీయం



## రష్యా నుంచి మరిన్ని ఎస్-400లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఉదయం):**
యుద్ధ క్షిపణులకు రక్షణ సముపార్జన మండలి ఆవశ్యకతను అంగీకరించిన తర్వాత, భారత సాయుధ దళాలు రష్యా నుండి అదనపు S400 క్షిపణులను అందుకోబోతున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నూతన క్షిపణులు ఉనికిలో ఉన్న ఎస్400 బ్యాటరీలకు ఉద్దేశించినవి. రష్యా నుంచి రెండు స్క్వాడ్రన్లు ఇంకా డెలివరీ కోసం పెండింగ్‌లో ఉండగా, భారత్ ప్రస్తుతం ఎస్400 వ్యవస్థ మూడు స్క్వాడ్రన్‌లను నిర్వహిస్తోంది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలోజరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణులు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణులు ఉన్నాయి. ఇప్పటికే ఒప్పందం జరిగిన మరో రెండు ఎస్400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా రక్షణవర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ బలోపేతం అవుతుందని, 400 కి.మీ పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ లో ఎస్400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150కి.మీ, 40కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

## తారిక్ రెహమాన్‌ను అభినందించిన పీఎం



**ఢాకా, ఫిబ్రవరి 13 (ఉదయం):**
బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో బిఎన్‌పి నిర్ణయాత్మక విజయం సాధించిన నేపథ్యంలో పార్టీ చైర్‌పర్సన్ తారిక్ రెహమాన్‌ను అభినందించినందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) కృతజ్ఞతలు తెలిపింది.

ఫిబ్రవరి 12, 2026న జరిగిన ఈ ఎన్నికలు, మాజీ ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతి తర్వాత దేశంలో జరిగిన తొలి జాతీయ ఎన్నికలు. బిఎన్‌పి నేతృత్వంలోని కూటమి 300 మంది సభ్యులు కలిగిన జాతీయ సంసద్ (పార్లమెంటు)లో 200కంటే ఎక్కువ సీట్లను గెలుచుకుని, స్థిర మెజారిటీని సాధించిందని, 17 సంవత్సరాల ప్రవాసం తర్వాత తారిక్ రెహమాన్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించడానికి మార్గం సుగమం చేసిందని ప్రాథమిక ఫలితాలు సూచిస్తున్నాయి.

**తారిక్ రెహమాన్‌కు అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**

ఫలితాలపై సామాజిక మాధ్యమమైన ఎక్స్‌పై స్పందిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీబిఎన్‌పిని అఖండ విజయందిశగా నడిపించినందుకు రెహమాన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. ఈ తీర్పు బంగ్లాదేశ్ ప్రజలకు ఆయన నాయకత్వంపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య, ప్రగతిశీల, కలుపుకుపోయే బంగ్లాదేశ్‌కు మద్దతు ఇస్తూనే ఉంటుందని, ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి, ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త నాయకత్వంతో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని మోడీ అన్నారు.

**ప్రధానమోడీ అభినందనలకు స్పందించిన బిఎన్‌పి**

తొలి ఫలితాలు వెలువడుతుండగానే న్యూఢిల్లీ నుంచి సందేశం వెలువడింది. రాజకీయ పరివర్తనా కాలంలో బంగ్లదేశ్‌తో సంబంధాలకు భారత్ ఎంత ప్రాధాన్యతను ఇస్తుందో అది పట్టి చూపింది. మోడీ అభినందనలకు ప్రతిస్పందిస్తూ, బిఎన్‌పి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, పార్టీ పోల్ కోఆర్డినేషన్ అధిపతి నజ్రుల్ ఇస్లాం ఖాన్ ఈ చర్యను స్వాగతించారు. తారిక్ రెహమాన్ నాయకత్వంలో రెండు దేశాల మధ్య సంబంధాలు బలపడతాయని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల ప్రజాస్వామ్య తీర్పును గుర్తించినందుకు మోడీని ఆయన ప్రశంసించారు.

2025 చివరలో తన తల్లి, మాజీ ప్రధాన మంత్రి, బిఎన్‌పి చైర్‌పర్సన్ ఖలీదా జియా మరణం అనంతరం తారిక్ రెహమాన్ బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చిన తరువాత బిఎన్‌పి బలమైన ప్రదర్శన కనబరిచింది. రెహమాన్ తన రెండు నియోజకవర్గాలలో, బోగురా6 , ఢాకా17 లలో విజయం సాధించారు. కాగా, బిఎన్‌పి సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లాం అలంగీర్ ప్రముఖంగా రాణించి, ఠాకూర్‌గావ్1 నియోజకవర్గంలో దాదాపు 2.5 లక్షల ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు.

## చైనాతో నెహ్రూ పంచశీల ఒప్పందం ఎందుకు ?

### సిడిఎస్ వివరణ





**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఉదయం):**
టిబెట్టును చైనాలో భాగంగా 1954లో భారత్ గుర్తించింది, తర్వాత ఇరు దేశాలూ పంచశీల్ ఒప్పందంపై సంతకాలు చేశాయి. అయితే, దీని అర్థం ఉత్తర సరిహద్దుపై ఒక అధికారిక ఒప్పందం ద్వారా పరిష్కారం జరిగిందని భారత్ భావించిందని, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే, ఈ ఒప్పందం కేవలం వాణిజ్యం కోసం మాత్రమే చేసుకుందని, ఇది ఏ రకంగానూ సరిహద్దుపై చైనా వైఖరిని ప్రతిఫలించడం లేదన్నది చైనా అభిప్రాయమని జనరల్ చౌహాన్ అన్నారు. నేటివరకు కఠినమైన హిమాలయ భూభాగంలో గల వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి) సున్నితంగా ఉంది. దేశ తొలి ప్రధాన అయిన జవహర్‌లాల్ నెహ్రూ, చైనా ప్రధాని ఝౌఎన్‌లయ్ పంచశీల్ ఒప్పందంపై సంతకాలు చేసింది. శాంతియుత సహజీవనం సహా ఈ ఐదు సూత్రాలు ఉన్నాయి.

"...బ్రిటిష్‌వారు వెళ్ళిపోయారు, వారు ఒక రోజు వెళ్ళాల్సి వచ్చింది, మన సరిహద్దు ఎక్కడ ఉందో భారతదేశం నిర్ణయించుకోవాలి. తూర్పున మనకు మెక్‌మహాన్ లైన్ లాంటిది ఉందని నెహ్రూకు బహుశా తెలుసు; లడఖ్ ప్రాంతంలో మనకు ఏదో రకమైన హక్కు ఉంది, కానీ అది ఇక్కడ [తూర్పున] లేదు. అందుకే ఆయన పంచశీల ఒప్పందాన్ని కోరుకుని ఉండవచ్చు," అని సిడి ఎస్ వివరించారు. తూర్పున ఉన్న టిబెట్‌తో బ్రిటిష్ ఇండియాకు 890 కిమీల మెక్‌మోహన్ రేఖ సరిహద్దుగా ఉంది. టిబెట్‌ను తాము స్వతంత్రం చేశామన్న తర్వాత ఆ ప్రాంతంలో స్థిరత్వం కావాలని చైనా కోరుకుందని జనరల్ చౌహాన్ అన్నారు.

**టిబెట్ అంశం**

చైనీయులకు కూడా, వారు విముక్తి చేశారు కనుక దానిని విముక్త టిబెట్ అని పిలిచేవారు వారు లాసాలోకి వెళ్లారు, వారు జిన్జియాంగ్‌లోకి వెళ్లారు ఈ ప్రత్యేక ప్రాంతం రెండు వైపుల నుండి తీవ్రంగా ఉంది, కాబట్టి ఈ ప్రత్యేక ప్రాంతంలోవారు స్థిరత్వాన్ని కోరుకున్నారు.

కనుక, ఈ ప్రాంతం ఒక రకమైన ప్రాధాన్యతను సంతరించుకుంది. స్వతంత్ర భారతదేశం చైనాతో మంచి సంబంధాన్ని ఏర్పరచుకోవాలని ఆసక్తిగా ఉంద. 1949లో చైనా స్వాతంత్ర్యం పొందిన తర్వాత, అది తన ఎన్క్లేవ్‌ల వాదనలను కొనసాగించలేదు, బ్రిటిష్ వారి నుండి వారసత్వంగా పొందిన ప్రత్యేక అధికారాలను వదులుకుంది" అని జనరల్ చౌహాన్ అన్నారు.

అతని ప్రకారం, చైనా టిబెట్‌ను ఆక్రమించిన తర్వాత భారత్ చైనాకు ఐక్య రాజ్యసమితిలో శాశ్వత స్థానం ఉందని గుర్తించిన తర్వాత, భారతదేశం, టిబెట్ మధ్య ఉన్న హిమాలయన్ బఫర్ ఆవిరైపోయి, అది సరిహద్దుగా మారుతుంది. 1954లో టిబెట్‌ను చైనాలో భాగంగా భారత్ గుర్తించింది; ఇరు దేశాలు పంచశీల్ ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీనితో తమ ఉత్తర సరిహద్దుల సమస్య పరిష్కారం అయిందని భారత్ భావించింది. కేవలం ఈ ప్రాంతాన్నే అధికారిక ఒప్పందం ద్వారా పరిష్కరించలేదు. భారతదేశానికి, ఈ సరిహద్దు చట్టబద్ధత ఇప్పుడు పంచశీల ఒప్పందంపై ఆధారపడి ఉంది, వాణిజ్యం జరిగే లేదా యాత్రికులు వెళ్ళే ఆరు మార్గాలను గుర్తించడం ద్వారా దీనిని వేరు చేసినట్లు భావించింది, అవి షిప్కి లా, మానా, నీతి, కింగ్రిబింగ్రి, లిపులేఖ్ , ధర్మ. అయితే, పంచశీల్‌కు సరిహద్దులకు సంబంధం లేదని చైనా స్పష్టం చేసిందని సిడిఎస్ వివరించారు. ఇటీవలి సంవత్సరాలలో ఎల్‌ఎసి వెంబడి భారత , చైనా దళాల మధ్య అత్యంత ఘోరమైన ఘర్షణ జూన్ 2020లో జరిగింది, ఆ సమయంలో దేశాన్ని రక్షించే ప్రయత్నంలో 20 మంది భారతీయ సైనికులు మరణించారు. నిఘా నివేదికల ప్రకారం, 30 మందికి పైగా చైనా సైనికులు మరణించారు.

## సేవా తీర్థ కార్యాలయం నుంచి ప్రధాని మోడీ తొలి నిర్ణయాలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఉదయం):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ల్యూటెన్స్ ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లోని బ్రిటిష్ కాలం నాటి తన కార్యాలయం నుంచి తన నూతన కార్యాలయం సేవా తీర్థ కు మారిన తర్వాతమహిళలు, యువత , బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లపై సంతకం చేశారు. వీటిని తన ప్రాథమిక ప్రాధాన్యతగా మోడీ భావించారు.

**పిఎం రాహత్ పథకం ప్రారంభం**

పిఎం రాహత్ పథకాన్ని ప్రారంభించడానికి ప్రధానమంత్రి ఆమోదం తెలిపారు. ఈ చొరవ కింద, ప్రమాద బాధితులకు రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స లభిస్తుంది, తక్షణ వైద్య సహాయం లేకపోవడం వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూసుకుంటారు.

**లఖ్‌పతి దీదీల లక్ష్యాన్ని 6 కోట్లకు రెట్టింపు**

మార్చి 2029 నాటికి 6 కోట్ల లఖ్‌పతి దీదీలను సాధించాలనే కొత్త, ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నిర్దేశించారు. ఇది స్థాయి, ఆకాంక్ష రెండింటినీ రెట్టింపు చేసింది. మార్చి 2027 నాటికి 3 కోట్లపతి లఖ్‌పతీ దీదీలను సాధించాలన్న లక్ష్యానికి ఒక ఏడాది ముందు పూర్తి కావడంతో వచ్చింది.

**వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి రెట్టింపు**

భారతదేశ మొత్తం వ్యవసాయ విలువ గొలుసును బలోపేతం చేసే లక్ష్యంతో, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి వ్యయాన్ని రూ. 1 లక్ష కోట్ల నుండి రూ. 2 లక్షల కోట్లకు రెట్టింపు చేయడానికి ప్రధానమంత్రి మోదీ ఆమోదం తెలిపారు.

**స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0**

భారతదేశంలో ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను, ముఖ్యంగా లోతైన సాంకేతికత, ప్రారంభ దశ ఆలోచనలు, అధునాతన తయారీ, పురోగతి సాంకేతికతలను శక్తివంతం చేయడానికి,రూ. 10,000 కోట్ల మూలధనంతో ప్రధానమంత్రి స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0ని ఆమోదించారు.

## 'బెయిల్ పై ఉన్న వారిని అనుకోవడంతోనే తిరిగి అరెస్టు చేయరాదు'



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఉదయం):**
బెయిల్‌పై విడుదలైన వ్యక్తుల కోసం సుప్రీంకోర్టు శుక్రవారం కీలకమైన చట్టపరమైన రక్షణను ఏర్పాటు చేసింది.

చట్ట అమలు సంస్థలు ఒక వ్యక్తి పై కొత్త, మరిన్ని తీవ్రమైన అభియోగాలు మోపినంత మాత్రాన వారిని తిరిగి జైలులో వేయలేవని దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక తీర్పులో పేర్కొంది. ఛార్జిషీటును తాజాపరిచినంత మాత్రాన న్యాయ ప్రక్రియ మాయమైపోదని జస్టిస్ జెబి పార్దివాలా, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కొత్తగా జత అయిన నాన్ బెయిలబుల్ నేరాల కోసం ఒక వ్యక్తిని తిరిగి కస్టడీలోకి తీసుకోవాలని ఏదైనా ఏజెన్సీ అనుకుంటే, తొలి విడుదలకు ఉత్తర్వులను ఇచ్చిన కోర్టు వద్దనుంచి నిర్దిష్ట ఉత్తర్వులను మొదటగా పొందాలని స్పష్టం చేసింది.

ఒక క్రిమినల్ ఫైల్ పరిణామం ఆధారంగా మాత్రమే ఒక వ్యక్తి స్వేచ్ఛను రద్దు చేసే ఏకపక్ష అధికారం దర్యాప్తు అధికారులకు లేదని తీర్పు స్పష్టం చేస్తుంది. అభియోగం మోపిన వెంటనే అరెస్టు చేయడానికి బదులుగా, అధికారులు న్యాయవ్యవస్థకు పిటిషన్ వేయాలి. ఇది ఒక వ్యక్తి స్వేచ్ఛకు కోర్టు అంతిమ మధ్యవర్తిగా ఉంటుందని ఈ ప్రక్రియ నిర్ధారిస్తుంది.

**గత కేసులు**

ప్రదీప్ రామ్, ప్రహ్లాద్ సింగ్ భాటి వంటి మునుపటి చట్టపరమైన ప్రమాణాలను ఉదహరించడం ద్వారా, బెయిల్ నుండి జైలుకు మారడం అనేది పరిపాలనాపరమైన ప్రతిచర్యగా కాకుండా పారదర్శకంగా, కోర్టు పర్యవేక్షణలో జరిగే ప్రక్రియగా ఉండాలని సుప్రీం కోర్టు పునరుద్ఘాటించింది.

ఈ పరిస్థితులను న్యాయ వ్యవస్థలో ఎలా నిర్వహించాలో కోర్టు ఒక నిర్దిష్ట రోడ్‌మ్యాప్‌ను వివరించింది. మొదట, నిందితుడు స్వచ్ఛందంగా లొంగిపోయే హక్కును కలిగి ఉంటాడు. ప్రత్యేకంగా తాజా ఆరోపణలకు బెయిల్ కోరతాడు. కోర్టు ఈ అభ్యర్థనను తిరస్కరిస్తే, అప్పుడు మాత్రమే అరెస్టు v. ఇంకా, దర్యాప్తు సంస్థ సిఆర్‌పిసిలోని సెక్షన్లు 437(5) లేదా 439(2) కింద కస్టడీ ఆర్డర్ కోరుతూ అధికారికంగా కోర్టును ఆశ్రయించాలి. అరెస్టుకు ఆదేశించడానికి లేదా ముందస్తు బెయిల్‌ను రద్దు చేయడానికి ప్రిసైడింగ్ జడ్జికి విచక్షణాధికారం ఉంటుంది, కానీ వారు అరెస్టును కొత్త అభియోగాల స్వయంచాలక పరిణామంగా పరిగణించకుండా కేసు కొత్త వాస్తవాలను తమ దృష్టిలో పెట్టుకోవాలి.

**సుప్రీం వ్యాఖ్యలకు కారణమేమిటి?**

సుమిత్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యుపి & ఎఎన్‌ఆర్ కేసులో వరకట్న మరణ అప్పీల్ కేసులో బాధితురాలి బావమరిది జోక్యం ఉన్న కేసు నుంచి ఈ ముఖ్యమైన చట్టపరమైన స్పష్టత వచ్చింది. అప్పీలుదారునికి మొదట అలహాబాద్ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది, కానీ అధికారిక చార్జిషీట్ సమర్పించిన తర్వాత అతను చట్టపరమైన అస్థిరతను ఎదుర్కొన్నాడు. ఈ తీర్పు ఇలాంటి స్థానాల్లోతక్షణ అరెస్టు చేసే అవకాశం ఉన్న వ్యక్తులను విషయంలో కొత్తగా న్యాయ సమీక్ష లేకుండా తక్షణ నిర్బంధానికి గురిచేయకుండా నిర్ధారిస్తుంది.

## ఆరావళిని తాకితే సహించం : సుప్రీం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఉదయం) :**
హర్యానాలో ప్రతిపాదిత ఆరావళి జూ సఫారీ ప్రాజెక్టుకు సంబంధించిన ఏ అభ్యర్థనను ఈ దశలో స్వీకరించమని నిరాకరిస్తూనే, ఆరావళి శ్రేణిని ఎవరూ తాకడానికి అనుమతించబోమని సుప్రీం కోర్టు గురువారం స్పష్టం చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం, ప్రధాన అంశమైన ఆరావళి శ్రేణి నిర్వచనం గురించి కోర్టు సమగ్ర అభిప్రాయాన్ని తీసుకునే వరకు ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేసింది. గుర్గావ్, నూహ్ జిల్లాల్లో ప్రతిపాదిత జంగిల్ సఫారీ కోసం సవరించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను కోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సిఇసి)కి సమర్పించడానికి అనుమతి కోరుతూ హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. డిపిఆర్‌ను సవరించారని, ప్రాజెక్ట్ ప్రాంతాన్ని 10,000 ఎకరాల నుండి 3,300 ఎకరాలకు తగ్గించామని రాష్ట్రం తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సవరించిన నివేదికను సిఇసి ముందు ఉంచడానికి అనుమతించాలని కోర్టును కోరారు. మేము ఈ రోజు దేనినీ అనుమతించం. మేం దృఢ వైఖరితో ఉన్నాం. ప్రస్తుతానికి ఈ ఆరావళి శ్రేణిని తాకడానికి మేము ఎవరినీ అనుమతించం, చాలా శాస్త్రీయ ప్రాతిపదికన, నిష్పాక్షిక మధ్యవర్తి, నిపుణుల బృందం తయారుచేసిన సమగ్ర నివేదిక నిజంగా మాకు సంతృప్తినిచ్చే వరకు అందుకు అనుమతించమని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. దీని కోసం మేము ఇప్పటికే కేంద్రాన్ని అభ్యర్థించామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చిన సూచనల ఆధారంగా ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మేం ఖచ్చితంగా నిపుణులం కాదు. కాబట్టి, మమ్మల్ని ఏదైనా స్వతంత్ర సంస్థ మార్గనిర్దేశం చేయాలనుకుంటున్నాం" అని ఆయన పేర్కొన్నారు. నిపుణుల కమిటీ ఈ విషయంలో తన అభిప్రాయాన్ని సమర్పించిన తర్వాతే సఫారీ ప్రాజెక్టును పరిశీలిస్తామని ధర్మాసనం తెలిపింది. ప్రధాన అంశంలో మేం చట్టం ప్రకారం పూర్తిగా సంతృప్తి చెందేవరకూ ఒక్క అంగుళం కోసం కూడా మేము ఎటువంటి అనుమతి ఇవ్వమని ధర్మాసనం స్పష్టంగా తెలిపింది. కమిటీ నివేదికను డొమైన్ నిపుణుల బృందం అంచనా వేసే వరకు మునుపటి తీర్పును నిలిపివేశారు. కాగా, ఆరవళి శ్రేణుల వ్యవహారం మైనింగ్‌కు సంబంధించిందని, సఫారీ ప్రాజెక్టుకు దీనితో సంబంధం లేదని హర్యానా న్యాయవాది వాదించారు. అందుకే, నిర్వచనం సమస్య పరిష్కారం అయ్యేవరకూ ఏ ప్రాజెక్టును అనుమతించలేమని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

ఆరావళి శ్రేణి అన్నది రాష్ట్ర సరిహద్దుల పరిధిని దాటి ఉన్నందున ఒక సమగ్ర వైఖరిని తీసుకోవల్సిన అవసరాన్ని సిజెఐ నొక్కి చెప్పారు. ఆరావళి హర్యానాలో ప్రారంభం అయ్యి అక్కడే ముగిసిపోదు. అలాగే రాజస్థానంలో ప్రారంభమై అంతం కాదు. ఆరావళి ఒక పూర్తి శ్రేణి ఉంది. ఆరావళి, మిశ్రమ శ్రేణికి సంబంధించిన మొత్తం అంశాలను బట్టి మనం సమగ్ర దృక్పథాన్ని తీసుకోవాలి, అని ఆయన అన్నారు. సఫారీ ప్రాజెక్ట్ పర్యావరణపరంగా దుర్బలమైన ఆరావళి శ్రేణికి వినాశనం కలిగిస్తుందని ఆరోపిస్తూ ఐదుగురు రిటైర్డ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు, 'పీపుల్ ఫర్ ఆరావలీస్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. అక్టోబర్ 2025లో, ఈ పిటిషన్‌ను విచారిస్తున్నప్పుడు, ఈ ప్రాజెక్టును కొనసాగించవద్దని అత్యున్నత న్యాయస్థానం హర్యానా ప్రభుత్వాన్ని కోరింది.

## గోప్యతా హక్కుపై ఛత్తీస్‌గఢ్ కోర్టు సంచలన ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఉదయం):**
వాట్సాప్ చాట్లు, కాల్ రికార్డింగ్‌లు, ప్రైవేటు ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లను వైవాహిక వివాదాలలో ఆధారాలుగా ఉపయోగించవచ్చని ఛత్తీస్‌గఢ్ హైకోర్టు పేర్కొంది. జస్టిస్ సచిన్ సింగ్ రాజ్‌పుత్ నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం ఒక సంక్లిష్టమైన వైవాహిక వివాద కేసును విచారిస్తున్న సందర్భంగా ఈ ఉత్తర్వును జారీ చేసింది. వైవాహిక వివాదాలలో ఎలక్ట్రానిక్ సాక్ష్యాల ఆమోదయోగ్యతపై, జస్టిస్ రాజ్‌పుత్ మాట్లాడుతూ, గోప్యత హక్కు సంపూర్ణమైనది కాదని; దానిని న్యాయమైన విచారణ హక్కుతో సమతుల్యం చేయాలని అన్నారు. డిజిటల్ యుగంలో మారుతున్న కుటుంబ లిటిగేషన్ స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నందున హైకోర్టు ఉత్తర్వులు ముఖ్యమైనవే. అలాగే, గోప్యతా హక్కు, న్యాయం పొందే హక్కు మధ్య సమతుల్యతకు న్యాయ వివరణ ఉద్భవించింది.

**వివాదం ఏమిటి?**

రాయ్‌పూర్‌కు చెందిన వ్యక్తి కుటుంబ కోర్టులో భార్యకు వ్యతిరేకంగా డైవర్స్ పిటిషన్‌ను దాఖలు చేశాడు. తన ఆరోపణలను రుజువు చేయడానికి ఇతర వ్యక్తులతో ఆమె చేసిన వాట్సాప్ చాట్లు, కాల్ రికార్డింగులు కీలకమని భర్త పేర్కొన్నారు. ఆ విషయాలను రికార్డు చేసేందుకు కోర్టు నుంచి అనుమతి కోరాడు. అయితే, తన భర్త తన మొబైల్ ఫోన్‌ను హ్యాక్ చేసి, ఆ వివరాలను తీసుకున్నాడని ఆరోపిస్తూ, ఇది ఆమె గోప్యతా హక్కును ఉల్లంఘిస్తుందని ఆరోపించింది. కుటుంబ కోర్టు భర్త పిటిషన్‌ను స్వీకరించింది, ఈ ఉత్తర్వును అతని భార్య హైకోర్టులో సవాలు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద గోప్యతా హక్కుకు హామీ ఉన్నప్పటికీ, అది సంపూర్ణం కాదు. న్యాయమైన విచారణ కూడా న్యాయవ్యవస్థలో ఒక ప్రాథమిక అంశం. గోప్యత పేరుతో సహేతుకమైన సాక్ష్యాలను నిలిపివేస్తే, కోర్టు సత్యాన్ని కనుగొనలేదని జస్టిస్ రాజ్‌పుట్ పేర్కొన్నారు. కుటుంబ న్యాయస్థానాల చట్టం, 1984లోని సెక్షన్ 14ను హైకోర్టు ఉదహరించింది. అది సాధారణ సాక్ష్య నియమాల ప్రకారం సాంకేతికంగా ఆమోదయోగ్యం కాకపోయినా కూడా. వివాదాన్ని సమర్థవంతంగా పరిష్కరించడంలో సహాయపడే ఏదైనా పత్రం లేదా విషయాన్ని కుటుంబ న్యాయస్థానం రికార్డులోకి తీసుకోవచ్చని ఇది చెబుతుంది. అంటే, కుటుంబ విషయాలలో కోర్టు లక్ష్యం సాంకేతిక అడ్డంకులను అధిగమించి సత్యాన్ని చేరుకోవడం. మహిళకు గోప్యత హక్కు ఉన్నప్పటికీ, ఆమె భర్తకు న్యాయమైన విచారణ, తన వాదనను నిరూపించుకునే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. రెండింటి మధ్య సమతుల్యతను సాధించాల్సిన బాధ్యత హైకోర్టుకు ఉందని పేర్కొంది డిజిటల్ ఆధారాలు వివాదానికి నేరుగా సంబంధించినవి అయితే, వాటిని పొందిన వైనం కారణంగా మాత్రమే దానిని తిరస్కరించలేం అని పేర్కొంటూ, హైకోర్టు మహిళ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ఓటుకు నోటు ఇవ్వడం అంతం కావాలి : విజయ్





**చెన్నై, ఫిబ్రవరి 13 (ఉదయం) :**
ఈ ఏడాది ఎన్నికలు జరుగనున్న దరిమిలా తమిళనాడు పాలక ద్రవిడ మున్నేట్ర కళగం (డిఎంకె) ప్రభుత్వం మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుండటంపై తమిళ వెట్రి కళగం (టివికె) అధిపతి విజయ్ శుక్రవారం తీవ్ర విమర్శలు చేశారు. ఓటుకు నోటు ఇవ్వడం అంతం కావాలి, అని ఆయన అన్నారు. ఎవరికీ ఓట్లు కొనే హక్కు లేదని ఆయన అన్నారు.

కలైంగర్ మహిళా హక్కుల పథకం కింద మహిళా లబ్ధిదారులకు ముందస్తుగా రూ. 3,000 జమ చేశామని, వేసవి ప్రత్యేక ప్యాకేజీగా అదనంగా రూ. 2,000 జమ చేశామని ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.31 కోట్ల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ.5,000 జమ అయ్యాయని స్టాలిన్ చెప్పారు. ద్రవిడ మోడల్ 2.0కింద, తిరిగి అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్నరూ.1,000నెలవారీ సహాయాన్నిరూ.2,000కి రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సేలంలోని సీలనాయక్కన్‌పట్టిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన విజయ్, ఎన్నికల సమయంలో ప్రలోభాలను తిరస్కరించాలని యువతను కోరారు.

ఓట్ల కోసం నగదు ఇవ్వడం ఆగిపోవాలి. నా ఓటు నా హక్కు. ఎవరూ మన ఓట్లను కొనలేరు. మనం మోసపోము, అని ఆయన అన్నారు. అవినీతి రాజకీయ పద్ధతులకు వ్యతిరేకంగా తన పార్టీని ఒక శక్తిగా నిలబెట్టేందుకు విజయ్ కృషి చేస్తున్నారు.

**ప్రతిదానికీ ఆధారం సాహసమే**

అంతర్గత బలం చుట్టూ తన రాజకీయ కథనాన్ని అల్లుతున్న విజయ్, తన మద్దతుదారులతో మాట్లాడుతూ, "ధైర్యం ప్రతిదానికీ ఆధారం. మనల్ని ఎదుటివారు తక్కువగా అంచనా వేసినప్పుడు అది ప్రారంభమవుతుంది. విమర్శకులకు మనం నిరూపించుకోవాల్సిన సమయం వస్తోంది అని అన్నారు.

తన రాజకీయ గాంభీర్యతను ప్రశ్నించిన విమర్శకులకు ప్రతిస్పందిస్తూ, హే విజయ్, బయటకు రా, పన్నయూర్ నుంచి బయటకు రా అని తెగ అంటున్నారు. కానీ, నా ఇల్లు ఎక్కడ ఉందో మీకు తెలుసా? నా ఇల్లు మొత్తం తమిళనాడు, అంటూ విజయ్ పేర్కొన్నారు. నా ఇంట్లో ఎంతమంది వ్యక్తులు ఉన్నారో తెలుసా? ఎనిమిది కోట్లకు పైగా ప్రజలు నా యింట్లో ఉంటారు. నేను మొత్తం 8 కోట్ల ప్రజల పక్షాన నిలబడతానని విజయ్ అన్నారు. మీ విజయ్ ఓట్లను కోరడానికి రాలేదు, న్యాయం కోరడానికి వచ్చారని ఆయన పేర్కొన్నారు.

**డిఎంకెపై దాడి, పాలనపై ప్రశ్నలు**

ఎన్నికల యుద్ధం ప్రత్యక్షమని , పోరాటం డీఎంకె, టీవీకె మధ్యనేనని విజయ్ అన్నారు. పాలక పార్టీ తన హామీలను నెరవేర్చడంలో పదేపదే విఫలమైందని ఆయన ఆరోపించారు. డీఎంకెని ఉద్దేశించి, మీరు మ్యానిఫెస్టో హామీలను నెరవేరుస్తామని చెప్పారు. పాలక ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చానని చెబుతోంది, కానీ వారు రాష్ట్రప్రజలకు పదేపదే అబద్ధాలు చెబుతున్నారు. ఇదే పరిస్థితి అయితే వచ్చేది అబద్ధాల తర్వాత అబద్ధాలే అని ఆయన అన్నారు.

శాంతి భద్రతలపై మాట్లాడుతూ, నేరాలు, మహిళా భద్రతను ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరును ఆయన ప్రశ్నించారు. ప్రతి చోటా మహిళలకు భద్రత ఉందని ముఖ్యమంత్రి అంటున్నారు, అది నిజమైతే మహిళలకు వ్యతిరేకంగా నేరాలు ఎందుకు పెరుగుతున్నాయి? నేరాల రేటు పెరుగుతోంది. డీజీపీ ఎక్కడికి వెళ్లాడు? రాష్ట్రంలో మనకు డీజీపీ ఎందుకు లేదు? ఆ స్థానం ఇంకా ఖాళీగా ఎందుకు ఉందని ఆయన ప్రశ్నించారు.

ప్రజా ప్రదర్శనలను ప్రస్తావిస్తూ, ప్రజలు సంతోషంగా ఉన్నారని మీరంటున్నారు కానీ, రైతులు, బెస్తవారు, వైద్యులు నిరసన ప్రదర్శనలు చేస్తున్నారని అడిగారు. నీరు, మౌలిక సదుపాయాలు, ఆసుపత్రికి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఆయన ఉదహరించారు.






1954లో టిబెట్‌ను చైనాలో భాగంగా భారత్ గుర్తించింది; రెండు దేశాలు పంచశీల ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీనితో తమ ఉత్తర సరిహద్దుల సమస్య పరిష్కారం అయిందని భారత్ భావించింది. కేవలం ఈ ప్రాంతాన్నే అధికారిక ఒప్పందం ద్వారా పరిష్కరించలేదు. ఈ సరిహద్దు చట్టబద్ధత ఇప్పుడు పంచశీల ఒప్పందంపై ఆధారపడి ఉంది, వాణిజ్యం జరిగే లేదా యాత్రికులు వెళ్ళే ఆరు మార్గాలను గుర్తించడం ద్వారా దీనిని వేరు చేసినట్లు భావించింది, అవి షిప్కిలా, మానా, నీతి, కింగ్రి–బింగ్రి, లిపులేఖ్, ధర్మ. అయితే, పంచశీలకు సరిహద్దులకు సంబంధం లేదని చైనా స్పష్టం చేసింది.

* 
*

- జనరల్ అనిల్ చౌహాన్ , చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్)

## వే'మన'పద్యం

**ఇనుము విరిగెనేని యిరుమారు ముమ్మారు**
**కాచి యతుకవచ్చు క్రమముగాను**
**మనసు విరిగెనేని మరియంట నేర్చునా**
**విశ్వదాభిరామ! వినురవేమ**



## సంపాదకీయం

# చర్చ ఒక్కటే శరణ్యం

పార్లమెంటులో సమగ్ర చర్చలు తప్ప మిగతావన్నీ జరుగుతున్నాయి. విమర్శను పాలకపక్షం తట్టుకోలేకపోతున్నప్పుడే ఇలా జరుగుతుంది. కీలక అంశాలపై ప్రశ్నించినందుకు ప్రతిపక్ష నేత లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని పాలక పక్ష సభ్యుడు డిమాండ్ చేయడం కంటే ఆశ్చర్యపోవలసింది ఏముంటుంది? వాదన –చర్చ ప్రజాస్వామ్యానికిప్రాణ సమానమైనవి. అవిలోపించినప్పుడు అది మూక స్వామ్యం అవుతుంది. ఏ పరిణామం గురించి అయినా ఒకరినొకరు గొంతు చించుకొని తిట్టుకోడానికి బదులు పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకుంటే బాగుంటుంది. అదే అడుగంటింది.అసాధారణ జాప్యం తర్వాత భారత,అమెరికాల మధ్య తాత్కాలికంగా కుదిరిన వాణిజ్య ఒప్పందం ద్వారా ప్రధాని మోడీ ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేసిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులోనే చేసిన ఘాటు విమర్శ కూడా వేడిని సృష్టించింది గాని ఆ ఆరోపణలోని నిజానిజాలను ప్రజలకు ఎరుకపరిచే వాడైన చర్చకు దోహదం చేయలేదు. దేశాన్ని అమ్మేశారనే విమర్శ ప్రతిపక్ష నేత నుంచి పదే పదే దూసుకు వస్తున్న సమయంలోనే ఒప్పందానికి కొన్ని సవరణలను అమెరికా ప్రకటించింది. వాటి ప్రకారం ఎటువంటి సుంకాలు లేకుండా భారత్ మార్కెట్లకు వెల్లువెత్తించడానికి అంగీకారం కుదిరిన సరకుల జాబితా నుంచి కొన్ని రకాల పప్పులను తొలగించినట్టు అమెరికా వెల్లడించింది. 500 బిలియన్ డాలర్ల అమెరికన్ ఉత్పత్తులను కొనడానికి భారత్ కట్టుబడి ఉందని ఒప్పందంలో ఉన్నదానికి బదులుగా కొనడానికి ఉద్దేశించిందని సవరించినట్టు అమెరికా ప్రకటించింది.కట్టుబడిన సరకుల జాబితాను "కమిటెడ్" జాబితా అంటున్నారు.తాత్కాలిక ఒప్పందంలో ఇండియాలో డిజిటల్ సర్వీసుల టాక్స్ విధింపు నుంచి మినహాయించినట్టు పేర్కొన్న వ్యవసాయ సరకులను తిరిగి ఆ సుంకం పరిధిలో చేర్చినట్టు అమెరికా చెప్పింది . ఈ సవరణలు అమెరికా ఏకపక్షంగానే ప్రకటించింది. కాని పరస్పర అంగీకారం మీద ఒక ఒప్పందానికి వచ్చి చేసిన సవరణలు కావని బోధపడుతున్నది. డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ ఆర్థిక నియమాలే అతలాకుతలమయ్యాయి. గాట్, డబ్ల్యూ టి ఒ వంటి అంతర్జాతీయ వాణిజ్య నియమ నిబంధన సంస్థలు పనికిరానివైపోయాయి. అసలు ఆ పద్ధతులే అదృశ్యమయ్యే దుస్థితి సంభవించింది.రష్యా నుంచి చౌకగా దొరికిన చమురు కొనడం మన దేశ శ్రేయస్సుకు అత్యవసరమైనది,అది నేరం కాదు. అలా చేసినందుకు తాను ప్రియమిత్రుడని పదే పదే ప్రకటించుకున్న ప్రధాని మోడీనే ట్రంప్ దూరంగా ఉంచాడు. ఇండియా మీద టారిఫ్ లను 50 శాతానికి పెంచి ఉతికి ఆరావేశాడు. చివరకు వాటిని తగ్గించినప్పుడు సైతం గతంలో ఉన్న 3–5 శాతం సుంకాలను పునరుద్దరించకుండా 18 శాతం విధించా డు. ఒక పాడి పద్ధతి లేని ట్రంప్ కరాళ నృత్యం ముందు మోడీకి మౌనమే శరణ్యమైంది. ప్రతిపక్షం ఈ మారిన పరిస్థితులను గమనించకపోవడం శోచనీయం. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు వ్యవసాయ ఉత్పత్తులపై కొన్ని రాయితీలతో కూడిన సవరణలను అమెరికా ప్రకటించడానికి దోహదపడిందనే అభిప్రాయానికి దారి తీసింది. ఈ విషయంలో సభలో సమగ్ర చర్చ ఒక్కటే ఇందులోని వివిధ కోణాలను వెలుగులోకి తేగలదు.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ప్రజాస్వామ్యం పట్ల అసహనం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరిగిన తీరు చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం పట్ల, ప్రజాస్వామ్య సంస్థల పట్ల అసహనం పెరుగుతుందా? అనే అనుమానం కలుగుతుంది. ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రపతి ప్రసంగంకు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పకుండానే ఆమోదించారు. పైగా, ఆయన సభకు వస్తే ఆయనను అడ్డుకొనేందుకు కాంగ్రెస్ ఎంపీలు సిద్ధంగా ఉన్నారని తెలిసి, తానే సభకు రావద్దని చెప్పానని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించడం మరింత ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రధాన మంత్రికే లోక్ సభలో భద్రత కరువైన పరిస్థితులు మన దేశ ప్రజాస్వామ్య సంస్థల ఉనికిని ప్రశ్నార్ధకం చేస్తున్నాయి. ఎమర్జెన్సీ సమయంలో సహితం అటువంటి పరిస్థితులు లేవు. నిజంగా అటువంటి ప్రయత్నం జరిగితే స్పీకర్ ఎందుకు నిస్తేజంగా ఉండిపోయారు? బాధ్యత వహించాల్సిన సంస్థలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయి? పార్లమెంట్ భద్రతకు పోలీసులకు ఫిర్యాదు చేయడమో, సభా కమిటీ ద్వారా విచారణ జరిపించడమో, తగు చర్య తీసుకోవడమో ఎందుకు చేయలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్పీకర్ చేసిన ఆ విధమైన ప్రకటన భారత ప్రజాస్వామ్యంలో ఓ చీకటి రోజుగా పేర్కొనవచ్చు. మరోవంక, మరి ఆర్మీ చీఫ్ నరవణే 'అముద్రిత' గ్రంథంలోని అంశాలను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చదివే ప్రయత్నం చేస్తే ప్రభుత్వం ఆందోళన చెందింది. 'అసలు ముద్రణ కానీ గ్రంథం నుండి ఏవిధంగా చదువుతారు?' అని రక్షణ మంత్రి రాజనాధ్ సింగ్ ప్రశ్నించారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ ఆ గ్రంధాన్ని స్వయంగా పార్లమెంట్ ఆవరణలో చూపించారు. పైగా, ఆ గ్రంధంలో రాహుల్ గాంధీ చదవాలి అనుకున్న అంశాలను గత ఏడాది హిందూ వంటి పత్రికలు ప్రచురించాయి. తాజాగా, కారవాన్ పత్రికలో ప్రచురించారు. పార్లమెంట్ లో ఈ దుమారం చెలరేగిన తర్వాత మొత్తం మీడియా ప్రచురించింది. అందులో దేశ భద్రతకు ప్రమాదం గాని, మన సైనికుల మనోస్థైర్యంకు విఘాతం కలిగించే అంశాలను గాని ఏవీ లేవు. పైగా, ఆ గ్రంధంలో పలు చోట్ల ప్రధాని మోదీని పొగడ్తలతో ముంచెత్తారు. పైగా, జనరల్ నరవణి నిబద్ధతతో పనిచేసిన సైనికాధికారి, పదవీ విరమణ అనంతరం ఇతర పదవుల కోసం ఎవ్వరి చుట్టూ ప్రదక్షిణలు చేయలేదు.

రెండేళ్లుగా ఆయన గ్రంధాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉందంటూ ప్రచురించకుండా ప్రభుత్వం అడ్డుకోవడం వెనుక రాజకీయ అంశాలే కనిపిస్తున్నాయి. అంతగా అభ్యంతరకరంగా ఉంటె ఆ గ్రంధాన్ని నిషేధింపవచ్చు గదా? గతంలో అన్ని యుద్ధాల గురించి పార్లమెంట్ లో అరమరికలు లేకుండా చర్చలు జరిగాయి. చైనా యుద్ధంలో నాటి ప్రధాని నెహ్రూను తప్పుబడుతూ వాజపేయి వంటి నేతలు పార్లమెంట్ లోనే ప్రసంగాలు చేశారు. 'చైనా యుద్ధంలో సైనికుడు ఓడిపోలేదు' అంటూ నెహ్రూ తప్పిదంగా ఓ సైనికాధికారి గ్రంథం కూడా వ్రాసారు. కార్గిల్ యుద్ధం తర్వాత ప్రభుత్వం నేటి విదేశాంగమంత్రి జైశంకర్ తండ్రి సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ఓ కమిటీ నియమించారు. దేశ చరిత్రలో తొలిసారిగా సైనిక వ్యవహారాలపై ఆ కమిటీ బహిరంగ విచారం జరిపి, వ్యవస్థలో అనేక లోపాలను ఎత్తిచూపుతూ సమగ్ర నివేదిక సమర్పించింది. ఆ నివేదికపై మంత్రివర్గ ఉపసంఘాలు, నిపుణుల కమిటీలు సహితం చర్చించాయి. కానీ నేడు గాల్విన్ ఘర్షణ, ఆపరేషన్ సిందూర్ వంటి అంశాలపై లోతయిన చర్చలకు ఈ ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుంది? ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కాల్పుల విరమణ గురించి మొదటగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏ విధంగా ప్రకటించారు? అదేవిధంగా వాణిజ్య ఒప్పందం గురించి పార్లమెంట్ లో కాకుండా సోషల్ మీడియాలో ఎందుకు ప్రకటనలు చేస్తున్నారు? ప్రభుత్వంలో పారదర్శకత లోపించినట్లు స్పష్టం అవుతుంది. మరోవంక ఎప్‌స్టీన్ ఫైల్స్ విషయంలో కూడా

*మరోవంక ఎప్‌స్టీన్ ఫైల్స్ విషయంలో కూడా ప్రభుత్వం మౌనమే తప్ప నోరు మెదపడం లేదు. అనేక ప్రభుత్వాలు ఈ ఫైల్స్ పై తక్షణం చర్యలకు ఉపక్రమించాయి. కొందరు రాజీనామాలు చేశారు. బ్రిటన్ ప్రధాని వంటి వారు బహిరంగ క్షమాపణ తెలిపారు. కొందరు విచారణకు ఆదేశించారు. ప్రజాస్వామ్యంకు మాతృక అని చెప్పుకుంటున్న భారతదేశం ఆ విధంగా ఎందుకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరింపలేక పోతున్నది?వాటిల్లో తన పేరు రాగానే కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఖండించడం, రాహుల్ గాంధీపై ఎదురు ఆరోపణలు చేయడం మినహా అనుమానాలను నివృత్తి చేయలేక పోయారు.*



*నేడు గాల్విన్ ఘర్షణ, ఆపరేషన్ సిందూర్ వంటి అంశాలపై లోతయిన చర్చలకు ఈ ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుంది? ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కాల్పుల విరమణ గురించి మొదటగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏ విధంగా ప్రకటించారు? అదేవిధంగా వాణిజ్య ఒప్పందం గురించి పార్లమెంట్ లో కాకుండా సోషల్ మీడియాలో ఎందుకు ప్రకటనలు చేస్తున్నారు? ప్రభుత్వంలో పారదర్శకత లోపించినట్లు స్పష్టం అవుతుంది.*

ప్రభుత్వం మౌనమే తప్ప నోరు మెదపడం లేదు. అనేక ప్రభుత్వాలు ఈ ఫైల్స్ పై తక్షణం చర్యలకు ఉపక్రమించాయి. కొందరు రాజీనామాలు చేశారు. బ్రిటన్ ప్రధాని వంటి వారు బహిరంగ క్షమాపణ తెలిపారు. కొందరు విచారణకు ఆదేశించారు. ప్రజాస్వామ్యంకు మాతృక అని చెప్పుకుంటున్న భారతదేశం ఆ విధంగా ఎందుకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరింపలేక పోతున్నది?వాటిల్లో తన పేరు రాగానే కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఖండించడం, రాహుల్ గాంధీపై ఎదురు ఆరోపణలు చేయడం మినహా అనుమానాలను నివృత్తి చేయలేక పోయారు. మరోవంక, అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో సహితం ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం లేదు. అంతర్జాతీయ వత్తిడులకు లొంగిపోతున్నారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుని భారతదేశ ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీపడిందని రాహుల్ గాంధీ లోక్‌సభలో ఆరోపించిన మరుసటి రోజే రాహుల్ గాంధీ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన ఎన్నికల్లో పోటీచేయకుండా జీవితకాల నిషేధం విధించాలని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నోటీసు ఇవ్వడం కూడా ఈ సందర్భంగా మరిన్ని ప్రశ్నలకు దారితీస్తుంది.

అదేవిధంగా, చైనాకు సంబంధించిన అంశాల గురించి గత ఐదేళ్లల్లో పార్లమెంటులో ఒక ప్రశ్నను లేదా వాయిదా తీర్మానాన్ని ఆమోదించడం జరగలేదు. అదే సమయంలో లోక్‌సభలో వ్యవహారాల నిర్వహణకు సంబంధించిన నిబంధనల ప్రకారం పీఎం కేర్స్ నిధి, ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎస్), జాతీయ రక్షణ నిధి (ఎన్డిఎఫ్)లకు సంబంధించిన ప్రశ్నలు, విషయాలు చర్చకు అనుమతిపవద్దని స్పష్టం చేస్తూ ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) లోక్‌సభ సచివాలయానికి తెలిపింది. లోక్‌సభలో కార్యక్రమాల పక్రియ, ప్రవర్తన నియమాలలోని 41(2) (viii), 41(2)(xvii) నిబంధనల ప్రకారం ఈ మూడు నిధులకు సంబంధించిన ప్రశ్నలు, విషయాలు అనుమతించబడవని పిఎంఒ లోక్‌సభ సెక్రటేరియట్‌కు తెలిపింది. స్వతంత్ర భారత దేశ చరిత్రలో అధికారికంగా లోక్ సభ స్పీకర్ కు ఈ విధంగా ప్రధాన మంత్రి కార్యాలయం ఆదేశించిన ఉదంతాలు లేవు. లోపాయికారిగా 'ఆదేశాలు' ఇస్తుంటారు గాని, నేరుగా అధికారిక ఆదేశాలు ఇవ్వడం అంటే పార్లమెంట్ వ్యవస్థను నిర్వీర్యం చేసే ధోరణులు కనిపిస్తున్నాయి. ప్రధాన మంత్రి కార్యాలయంకు పార్లమెంట్ ఏ విధంగా పనిచేయాలో ఆదేశించే అధికారం ఏవిధంగా సంక్రమించిందో విస్మయం కలిగిస్తుంది. అటువంటి ఆదేశాలు వచ్చిన్నప్పుడు తనను ఆదేశించే అధికారం ప్రధానమంత్రి కార్యాలయంకు లేదని స్పీకర్ ఓం బిర్లా నేరుగా సమాధానం చెప్పే సాహసం చేయకపోవడం గమనార్హం. పార్లమెంట్ ను సవ్యంగా జరిగేటట్లు చేయడం, సభ్యులు అందరికి మాట్లాడే అవకాశాలు ఇవ్వడం, అర్ధవంతమైన చర్యలు జరిగేటట్లు చూడటం స్పీకర్ బాధ్యత. కానీ ఆయన ప్రతిపక్షాల ముఖం చూడడానికే ఇబ్బంది పడుతున్నట్లు ఆయన ముఖకవళికలు సూచిస్తున్నాయి.

ప్రజాప్రయోజనంకు సంబంధించిన ఏ విషయంపై కూడా సమగ్రమైన చర్చలకు పార్లమెంట్ లో అవకాశం ఉండటం లేదు. ఓటర్ల జాబితా సవరణ గురించి దేశ ప్రజలలో అనేక అనుమానాలు వెల్లడి అవుతున్న సమయంలో వాటి గురించి ప్రస్తావనకు కూడా అవకాశం ఇవ్వడం లేదు. కీలకమైన ఏ అంశం లేవనెత్తిగా రోజుల తరబడి సమావేశాలు గందరగోళంలో కొట్టుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ పరిణామాలు మన దేశంలో ప్రజాస్వామ్య సంస్థల మనుగడ పట్ల ఆందోళనలు కలిగిస్తున్నాయి. పార్లమెంట్ చర్చల ద్వారా వ్యక్తం కాలేని పారదర్శకత సమాచార హక్కు, సమాచార కమిషన్ల ఏర్పాటు వంటి వాటి ద్వారా కొంతమేరకు వ్యక్తం అవుతూ ఉండగా, ఆయా సంస్థలను నిర్వీర్యం కావించారు. అటవీ హక్కుల చట్టం, భూసేకణ సవరణ చట్టం, విద్యాహక్కు వంటి విప్లవాత్మక చట్టాలకు సహితం నిరుపయోగంగా మారుతున్నాయి. ఇవ్వన్నీ ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సంస్థల పట్ల పెరుగుతున్న అసహనాన్ని మాత్రమే వెల్లడి చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సహితం దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై దృష్టి సారిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. యువతలో నిరుద్యోగం, ధరల పెరుగుదలతో పాటు పెరుగుతున్న ఆర్థిక వ్యత్యాసాలు దేశ ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. గత వందేళ్లలో ఎరుగని ఆర్థిక వ్యత్యాసాలు నెలకొన్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటిస్తున్న అనేక పథకాలకు నిధులలో అత్యధిక భాగం ఖర్చు చేయడం లేదు. ముఖ్యంగా ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి పథకాలు ఘోరంగా విఫలం అవుతున్నాయి. ప్రభుత్వం 'స్మార్ట్ సిటీ'ల పేరుతో వంద నగరాల అభివృద్ధికి సుమారుగా రూ. 1.60 లక్షల కోట్లు ఖర్చు పెట్టింది. కానీ, వాటిల్లో ఒకటైన అత్యాధునిక నగరంగా చెప్పుకోగలమా? కనీసం కాలుష్యం లేని గాలి, నీరు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని చెప్పగలమా? ప్రపంచంలోని అత్యంత కాలుష్యమైన పది నగరాలలో ఎక్కువగా భారత్ లోనే ఉండటం గమనార్హం. ఇటువంటి పరిస్థితులకు పాలనలో పారదర్శకత లోపించడం, ప్రజాస్వామ్య వ్యవస్థలు కుంటూ పడటం, వాటి పనితీరు ఖాయిలా పడటమే అని చెప్పవచ్చు.



చలసాని నరేంద్ర

'ప్రేమ'కు పట్టం కట్టిన ధీరుడు

# సేయింట్ వాలంటైన్

ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన "వాలంటైన్స్ వారోత్సవాలు" ప్రతి ఏట ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన "వాలంటైన్స్ దినం" లేదా "ప్రేమికుల దినం"గా కూడా పెద్ద ఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. "ప్రేమ", "ఆప్యాయత"లే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి "ప్రేమ"ను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న "ఆప్యాయత"ను రుచి చూస్తుంది. అమ్మానాన్నలతో ప్రారంభమైన "ప్రేమానురాగాలు", అనంత "ఆప్యాయత"లు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన "ప్రేమలు" చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటి వరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగుల సింగిడిలను రుచి చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది. రోమన్ కాథలిక్ చర్చ్‌కు చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడాని తన ప్రాణాలను సహితం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను, అప్యాయతలనుధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్లు చేసుకోవడాన్ని నిషేధించారు నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్-2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న

## హృదయ సదనం.. ప్రేమ మందిరం



సేయింట్ వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సేయింట్ వాలంటీన్‌కు క్రీ. శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సేయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సేయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున "వాలంటీన్స్ లేదా ప్రేమికుల దినం" నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

*ప్రేమ మూడుముళ్ల బంధంగా మారాలి:*

భారతీయ సంస్కృతిలో ఇలాంటి పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ. పాశ్చాత్య దేశాల యువతలో తల్లితండ్రులకు తెలియకుండా ఇలాంటి ప్రేమలు వ్యక్తం చేసుకోవడం ప్రేమికులకు సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో యువ ప్రేమికుల జంట కొంత సమయం ఉభయుల అంగీకారంతో తర్వాత విడిపోవడం కూడా సులభంగా జరుగుతుంది. సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీయువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడు ముళ్లు పడిన అనంతరం మాత్రమే ఆలింగనాలు, ముద్దుల వర్షాలు లాంటి శారీరక స్పర్శలకు అనుమతి ఇవ్వబడుతుంది. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, ఆలింగన ముద్దుల హద్దులు దాటడం, అన్ని రకాల శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం. తల్లితండ్రులు కుదిర్చిన అరేంజ్డ్ మ్యారేజీలు కాని ప్రేమ వివాహాలు కాని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని కడదాక ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామం కమ్మిన ఆకర్షణకు, అంతరంగిక ప్రేమామృత బంధాలకు మధ్య తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మామిడి తోరణాలు వాడిపోక ముందే విడిపోకుండా, విడాకులే కానరాని యువ భారతాన్ని కనులారా చూసి తరిద్దాం.



మధుసూదన్ రెడ్డి
9949700037

# అవరోధాలు దాటి అసాధారణ స్థాయికి..

దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవ శీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిరస్మరణీయుడు దామోదరం సంజీవయ్య. దామోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్దికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు.



దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు. లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లాలో ఆయనకు సహాధ్యాయి అయిన ప్రముఖ రచయిత రావిశాస్త్రి వాటిని తెలుగు పాటగా మలిచి పాడుకుంటే బాగా గుర్తుంటాయని సలహా ఇచ్చారు. లా చదివే రోజుల్లో సంజీవయ్య చంద్రగుప్త అనే నాటకములో పాత్ర ధరించాడు. శివాజీ అనే ఇంకొక నాటకాన్ని తామే రచించి రంగస్థలము మీద ప్రదర్శించారు. ఈయన గయోపాఖ్యానము గద్యముగా రచించారు. అయితే ఇందులో ఏ ఒక్కటి ప్రస్తుతము లభ్యము అవుటలేదు. లా పట్ట చేతపుచ్చుకొని సంజీవయ్య 1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. 1950 జనవరి 26న రాజ్యాంగము అమలు లోకి రావడముతో అప్పటి దాకా రాజ్యాంగ రచన నిర్వహించిన భారత రాజ్యాంగ సభ ప్రొవిజనల్ పార్లమెంట్ గా అవతరించింది. అయితే ప్రొవిజనల్ పార్లమెంటులో, రాష్ట్రాల శాసన సభలలో రెండిట్లో సభ్యత్వము ఉన్న సభ్యులు ఏదో ఒక సభ్యత్వముని ఎన్నుకోవలసి వచ్చింది. షెడ్యూల్డ్ కులమునకు చెందిన ఎస్.నాగప్ప అలా తన శాసనసభ సభ్యత్వము అట్టిపెట్టుకొని ప్రొవిజనల్ పార్లమెంటుకు రాజీనామా చేయడముతో ఆ స్థానమును పూరించడానికి బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరఫున సంజీవయ్యను ఎంపిక చేశాడు. ఎన్నికలు జరిగి తొలి విధాన సభ ప్రమాణ స్వీకారము చేయడముతో 1952 మే 13 న ప్రొవిజనల్ పార్లమెంటు రద్దయినది. టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉపాధ్యాయినిగా పని చేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేదు. సుజాత అను ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సు రూట్లను జాతీయాకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకువచ్చారు. సంజీవయ్య శాసన సభలో అధిక సంఖ్యాకుల బలంతో వచ్చిన వ్యక్తి కాదు. సహజంగా కుల, ముఠా రాజకీయాల మధ్య సతమత మయ్యారు. బలీయమైన రెడ్డి వర్గం ఎ.సి.సుబ్బారెడ్డి నాయకత్వాన ఎదురు తిరిగి సొంత పక్షం పెట్టుకున్నారు. 1962లో ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సంజీవయ్య పోటీ చేద్దామనుకున్నారు కానీ ఢిల్లీ నాయకత్వం అందుకు అంగీకరించలేదు. ఎ.సి. సుబ్బారెడ్డి మరీ తలబిరుసు తనంతో కులం పేరు ఎత్తి సంజీవయ్యను ఎద్దేవ చేసారు.1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరా బాదులో తన భార్యను వెంట బెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు. 1950 – 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడుగా, 1952 ఏప్రిల్ 20 – 1953 అక్టోబర్ 1 రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రిగా, 1953 అక్టోబర్ 1 – 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రిగా, 1955 మార్చి 28 – 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, 1956 నవంబర్ 1 – 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా, 1960 జనవరి 11 – 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 1962 జూన్ – 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు.1964 జనవరి 24 – 1964 జూన్ 9 నెహ్రూ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రిగా, 1964 జూన్ 9 – 1966 జనవరి 23 లాల్ బహుదూర్ శాస్త్రి ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖమంత్రిగా, 1966 జనవరి 24 – 1967 మార్చి 12 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి1970 ఫిబ్రవరి 18 – 1971 మార్చి 18 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, పునరావాస శాఖ మంత్రిగా, 1971 మార్చి 18 నుండి 1972 మే 7 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా పని చేశారు.1967లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదం నుంచి పూర్తిగా ఎన్నటికి కోలుకోలేకపోయారు. 1972 మే 7 వ తేదీ రాత్రి 10:30 గంటల ప్రాంతములో ఢిల్లీలో గుండె పోటుతో మరణించారు.



సంగనబట్ల
9440595494



# గ్రేటర్ హైదరాబాద్



## సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ విజయం

### ప్రజలకు నిర్మల, జగ్గారెడ్డి కృతజ్ఞతలు



**సంగారెడ్డి, (వుదయం ప్రతినిధి):** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి లభించిన ఘన విజయంపై నిర్మల, జగ్గారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఓటరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు చూపిన విశ్వాసం తమపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థుల విజయానికి అహర్నిశలు కృషి చేసిన నాయకులు, కార్యకర్తల శ్రమను ప్రత్యేకంగా అభినందించారు. వారి అంకితభావం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఇకపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రెండు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనరసింహ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామిల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు. మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు తదితర అంశాల్లో ప్రాధాన్యతనిస్తూ పట్టణాలను ఆదర్శ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఇంతటి విజయాన్ని అందించిన సంగారెడ్డి, సదాశివపేట ప్రజలకు నిర్మల, జగ్గారెడ్డి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా నిరంతరం పని చేస్తామని వారు పేర్కొన్నారు.

## ఉద్యోగులకు అండగా జీహెచ్ఎంసీ

### పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఫోకస్‌గా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం







**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వుదయం) :** క్యాన్సర్ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తోంది. అందుబాటులో సరైన సదుపాయాలు లేక ఆరోగ్య పరీక్షలు నిర్లక్ష్యం చేస్తున్నారు కొందరు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ తమ ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికులు, సిబ్బందినీ క్యాన్సర్ బారిన పడకుండా, క్యాన్సర్ నుంచి సంరక్షించేందుకు నడుం బిగించింది. ఈ కార్యక్రమంలోనే పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగులకు కార్కినోస్ హెల్త్ కేర్ భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో జీహెచ్ఎంసీ మొబైల్ ఉచిత క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ శిబిరం ను ఏర్పాటు చేసింది. హిళలకు ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, పురుషులకు ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. క్యాన్సర్ భయాలు తొలగించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం. ప్రమాద స్థాయిలో ఉన్నవారిని గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు చెయ్యడం ద్వారా వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం, వైద్య సేవలు అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతుంది.ఇండియన్ క్యాన్సర్ సొసైటి దీనికి ఫండింగ్ చేస్తుంది. ఇప్పటికే 20 సర్కిల్ లను కవర్ చేశారు. కమిషనర్ ఆర్ వి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో నిర్వహిస్తున్న శిబిరాన్ని పరిశీలించారు. మొబైల్ ఉచిత క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ శిబిరాల నిర్వహణను కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ప్రభావంతంగా ప్రాథమిక పరీక్షలు జరిగేలా అధికారులను దిశా నిర్దేశం చేస్తున్నారు.

### ఎంతో ప్రయోజనకరం



కార్కినోస్ హెల్త్ కేర్ భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ ఉద్యోగులకు మొబైల్ ఉచిత క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తుంది. పారిశుద్ధ్య కార్మికుల ప్రత్యేక ఫోకస్ గా శిబిరం నిర్వహిస్తుంది. ప్రాథమిక స్థాయిలోనే వ్యాధులు గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుంది. పరిశుద్ధ కార్మికులకు ఈ శిబిరం ఎంతగానో ప్రయోజనకరం

**- శైలజ, జూనియర్ సహాయకులు,హెల్త్ సెక్షన్, జీహెచ్ఎంసీ**

### పరీక్షలు చేసుకొనేలా ప్రోత్సహిస్తున్నాం



పారిశుద్ధ కార్మికులకు, ఉద్యోగులకు జిహెచ్ఎంసి ప్రత్యేక చొరవతో మొబైల్ ఉచిత క్యాన్సర్ అవగాహన,స్క్రీనింగ్ శిబిరం నిర్వహించడం హర్షణీయం. మా ఆరోగ్యం పట్ల జిహెచ్ఎంసికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. మేము జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో పరీక్షలు చేసుకున్నాం. సహచర పారిశుద్ధ కార్మికులను కూడా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాల్సిందిగా ప్రోత్సహిస్తున్నాం.

**- జీ ప్రమీల, పారిశుద్ధ కార్మికురాలు, మల్కపేట**

### జీహెచ్ఎంసీకి ధన్యవాదాలు



ఈ శిబిరం మాకు ఎంతో మేలు చేస్తుంది. క్యాన్సర్ పై చక్కగా అవగాహన కల్పించారు. మాలో ఉన్న భయాన్ని సిబ్బంది తొలగించారు. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే క్యాన్సర్ కు ప్రభావంతమైన చికిత్స అందించవచ్చు అని సిబ్బంది తెలియజేశారు. మా ఆరోగ్యం కోసం జిహెచ్ఎంసి తీసుకున్న చొరవకు ధన్యవాదాలు.

**- ఏ లక్ష్మమ్మ, పారిశుద్ధ కార్మికురాలు మల్కపేట**

## కమాన్‌ను ప్రారంభించిన కెఎస్అర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13, (వుదయం ప్రతినిధి):** నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వామి, శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ముఖ ద్వార కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ ధర్మకర్త, చైర్మన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా కామన్ శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ బి అర్ ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సాంబా శివరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సరళ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ ముద్దికుప్పం కుమార్ రెడ్డి, ట్రెజరర్ వి వి రమణ, జాయింట్ సెక్రెటరీ దశరథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల రామకృష్ణ గుప్తా, ఎగ్జిక్యూటివ్ నెంబర్ సలాడి శివ, ఎగ్జిక్యూట్ నెంబర్, వై దాలి నాయుడు, ఎగ్జిక్యూట్ నెంబర్ ఎన్ బాలకృష్ణ, అంగ శ్రీనివాసరావు, ఏలూరి సత్య (నాని), బండ్ల విజయ్ కుమార్, లాలయ్య, నిజాంపేట్ పెద్దలు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల కీలక పాత్ర

### గ్రామాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతాం: సర్పంచ్



**సిద్దిపేట, ఫిబ్రవరి, 13 (వుదయం ప్రతినిధి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని నర్మేట గ్రామ సర్పంచ్ స్వాతి బాబు తెలిపారు. నర్మేట గ్రామంలో గ్రామపంచాయతీ సహకారంతో మొత్తం 27 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. స్వీయ రక్షణతో పాటు గ్రామంలో శాంతి భద్రతలను కాపాడడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో జరిగే అనైతిక చర్యలను అరికట్టడమే కాకుండా, ప్రజల్లో భద్రతాభావం పెంపొందుతుందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి, భద్రతకు సంబంధించిన మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విక్రమ్, కార్యదర్శి సురేష్ రెడ్డి, వార్డు సభ్యుడు పుర్ర రాజు, సభ్యులు గంధమాల శ్రీకాంత్, వీరన్నపేట వంశీ, ప్రదీప్, గౌస్ మరియు సీసీ కెమెరాల బృందం సభ్యులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించకపోతే రద్దు



**సంగారెడ్డి , ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):** డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివసించక పోతే, వాటి కేటాయింపును రద్దు చేసి అర్హులైన ఇతరులకు మంజూరు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ స్పష్టం చేశారు. వివిధ దశల్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఆయన పఠాన్ చెరు అసెంబ్లీ నియోజక వర్గం లోని పలు డబల్ బెడ్ రూమ్ కాలనీ లను సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు. హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కూమార్, సంగారెడ్డి ప్రాజెక్టు డైరెక్టర్ సి. చలపతి రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవీందర్, డి.నర్సయ్య తదితరులతో కలిసి కర్దనూరు, పోచారం, అమీన్ పూర్, రామేశ్వరం బండ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆయా కాలనీల్లోని స్థితిగతులను తెలుసుకున్నారు.

తొలుత కర్దనూనూర్ లో సుమారు 9 ఎకరాల విస్తీర్ణం లో దాదాపు రూ. 140 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కాలనీ లోని పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి నివాస యోగ్యంగా తీర్చిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. శంకరపల్లి ప్రధాన రహదారిలో, అవుటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ఉన్న ఈ కాలనీ మంచి ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని,కాలనీలో మెరుగైన వసతులతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. మొదటి ఫేస్ లో పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించిన 540 ఇండ్ల కాలనీని ఆకస్మికంగా తనిఖీ చేసి, లబ్ధిదారులే నివసిస్తున్నారా, లేదా అన్న అంశం పై సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇక్కడ చాలామంది నివసించటం లేదని, వారు రాకుంటే రద్దు చేస్తామని స్పష్టం చేస్తూ, ఇకపై ఆకస్మికంగా తనిఖీ లు చేస్తామన్నారు. స్థానికులతో మాట్లాడుతూ, వెల్ఫేర్ అసోసియేషన్ వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, సెక్యూరిటీ సిబ్బందిని కూడా నియమించుకోవడం పట్ల అభినందించారు. అనంతరం పోచారంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 720 ఇండ్ల నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ పనులన్నీ వచ్చే నెలలో పూర్తి కానున్న నేపథ్యంలో, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్, కమ్యూనిటీహాల్ వంటివి కూడా నిర్మించాలని అధికారులకు సూచించారు. పిమ్మట అమీన్ పూర్ లో ప్రాంతంలో ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించినడబుల్ బెడ్ రూం కాలనీలో విస్తృతంగా పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులపై సమీక్షించారు. దీనిపై స్పందిస్తూ, ఇండ్ల కేటాయించిన వారికి ఇక్కడి నివాసం ఉండటానికి ఇష్టపడక పోతే, రద్దు చేసి, ఇండ్లు కావాలని వేచి చూస్తున్న ఇతర పేదలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు.

## ముందే చెప్పాం.. సాధించి చూపించాం

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి,పటాన్చెరు (వుదయం) :** గత పన్నెండేళ్లు సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి గ్రామం వార్డు డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లామని.. ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలైన గడ్డపోతారం గుమ్మడిదల జిన్నారం ఇంద్రేశం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అమూల్యమైన ఓటేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తమ తీర్పు తో గట్టి గుణపాఠం చెప్పారని తెలిపారు. గత పదేండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో..మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని, నేటి ఫలితాలతో ప్రజలు బీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించారని రుజువైందన్నారు. పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు.

గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని, తాను స్వకష్టంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు.

తమను నమ్మి ఓటేసి ఘనవిజయాన్ని కట్టబెట్టిన ఐదు మున్సిపాలిటీల ప్రజానీకానికి.. కృషి చేసిన కార్యకర్తలకు ఋణపడి ఉంటామని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

## యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు:** యువజన వికాస్ సమితి పటాన్చెరు ఆధ్వర్యంలో నేడు సరోజిని నాయుడు 147వ జయంతి మరియు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని పటాన్చెరులోని మంజీర కాలేజీలో ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా సమాజానికి సేవలందిస్తున్న ఆశా వర్కర్లను సన్మానించి, వారికి బహుమతులను అందజేయడం జరిగింది. మహిళా శ్రామిక వర్గానికి గౌరవం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీత హై స్కూల్ కరస్పాండెంట్ గీత మేడం గారు, అతిథిగా శిశు విహార్ హై స్కూల్ చైర్మన్ ఆర్. బీనా పిళ్లై గారు హాజరయ్యారు. యువజన వికాస్ సమితి అధ్యక్షులు విజయకుమార్ గారు మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఒక కుటుంబ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంత ముఖ్యమో, అదే విధంగా దేశ భవిష్య నిర్మాణంలో కూడా మహిళలు ముందుండాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారతకు ప్రతి ఇంటి నుంచే ఇటువంటి కార్యక్రమాలు ప్రారంభించాలని పిలుపునిచ్చారు.అతిథి ఆర్. బీనా పిళ్లై గారు మాట్లాడుతూ, మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్రంగా ఎదగాలని, తమ ప్రతిభతో సమాజంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాలని సూచించారు. దేశ భవిష్యత్తు నిర్మాణంలో మహిళల పాత్ర మరింత బలపడాలని కోరుకున్నారు. ముఖ్య అతిథి గీత మేడం గారు మాట్లాడుతూ, సరోజిని నాయుడు గారు స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో చేసిన కృషి ఫలితంగా మహిళలకు సమానత్వం, ఓటు హక్కు లభించాయని గుర్తుచేశారు. ఆమె దేశానికి తొలి మహిళా గవర్నర్‌గా, భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా సేవలందించారని పేర్కొంటూ, మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ కోఆర్డినేటర్ హైమావతి, ఆశా వర్కర్లు సుమారు 30 మంది, యువజన వికాస్ సమితి ప్రధాన కార్యదర్శి ఎస్. విజయ్ గౌడ్, కార్యదర్శి పి.సత్యనారాయణ, కోశాధికారి షణ్ముఖ, కార్యవర్గ సభ్యులు డి. శంకర్, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ జోగిపేట కాంగ్రెస్ కైవసం

### వార్డులలో భారీ మెజారిటీ గెలుపు వివరాలు



**జోగిపేట మున్సిపల్ పై ఎగిరిన కాంగ్రెస్ జెండా**

- 1 వ వార్డు కాంగ్రెస్ గడ్డి అరుణ్ గెలుపు
- 2 వ వార్డు కాంగ్రెస్ కౌశికే రాజ శేఖర్ గెలుపు
- 3 వ వార్డు కాంగ్రెస్ మర్రి అరుణ కుమారి
- 4 వ వార్డు కాంగ్రెస్ కల్పన హరికృష్ణ గౌడ్ గెలుపు
- 5 వ వార్డు కాంగ్రెస్ కొత్త గొల్ల మాధవి గెలుపు
- 6 వ వార్డు గెలుపు రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ గెలుపు
- 7వ వార్డు కాంగ్రెస్ తోట్ల రామకృష్ణ గెలుపు
- 8 వ వార్డు బిఆర్ఎస్ రత్నం గౌడ్ గెలుపు
- 9 వ వార్డు బీఆర్ఎస్ శోభ నారాయణ గౌడ్
- 10వ వార్డు కాంగ్రెస్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ కుమార్ గెలుపు
- 11 వ వార్డు కాంగ్రెస్ గూడెం కల్పన నాగరాజు గెలుపు
- 12 వ వార్డు కాంగ్రెస్ కొరబోయిన సరస్వతి గెలుపు
- 13వ వార్డు BRS పటూరి శివశేఖర్ గెలుపు
- 14 వ వార్డు ఇండిపెండెంట్ పైతర గారి ఉర్మిల ఇండిపెండెంట్ రింగు గుర్తు గెలుపు
- 15 వ వార్డు కాంగ్రెస్ చిట్టి బాబు గెలుపు
- 16వ వార్డు కాంగ్రెస్ పట్లోళ్ల శ్రీనివాస్ గెలుపు
- 17 వ వార్డు నేనావత్ మేఘరాణి కాంగ్రెస్ గెలుపు
- 18 వ వార్డు వార్డు కాంగ్రెస్ బేకరీ శశిరేఖ అనిల్ కుమార్ గెలుపు
- 19వ వార్డు కాంగ్రెస్ అల్లే మంజుల శ్రీకాంత్ గెలుపు
- 20 వ వార్డు కాంగ్రెస్ కృష్ణారెడ్డి గెలుపు

**అందోల్, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి) :** మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో శుక్రవారం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా. 20 వార్డులలో 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ. 3 వార్డులలో బీ ఆర్ ఎస్ , మిగిలిన 1 వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి (కాంగ్రెస్ రెబల్).ఆందోల్ లో ప్రభావం చూపని బీ ఆర్ ఎస్ , ఖాతా తెరవని బీజేపి. మంత్రి దామోదర్ రాజనర్సింహ సమర్థ నాయకత్వంలో కార్యకర్తల సమష్టి కృషితో మున్సిపాలిటీ నీ హస్తకైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ. మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో ఆందోల్ జోగిపేట లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలుపుకు నాంది పలికాయి.మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు తెలిపారు.ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపని చాటిన ఆందోల్ జోగిపేట ప్రజలు ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఫలితాలు కౌంటింగ్ ప్రారంభం నుండి.. ఫలితాల్లో దూసుకెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థులు జోగిపేట మున్సిపల్ పై ఎగిరిన కాంగ్రెస్ జెండా డీలా పడ్డ కారు..ఇక కోలుకునేనా..!*

3 వార్డులకే పరిమితమైన బీఆర్ఎస్ తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ హవా..

## వ్యక్తి అదృశ్యం

**మేడిపల్లి, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):** మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన సంఘటన శుక్రవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తాళ్ల పద్మజా తన భర్త తాళ్ల నర్సింగ్ రావు (58) తో పీర్జాదిగూడ గవర్నమెంట్ స్కూల్ వద్ద నివాసం ఉంటున్నారు.భర్త తల్లా నర్సింగ్ రావు గత 15 సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి ట్రీట్ మెంట్ తీసుకుంటూ ఇంట్లోనే ఉంటున్నాడు.. గత సంవత్సరం నుండి మతిస్థిమితం కోల్పోయి ఇంట్లోనే ఉంటున్నాడు.. ఈ నెల 10 న పాన్ షాప్ కి వెళ్ళివస్తానని ఇంట్లో చెప్పి ఇరిగి రాలేదు.. గతంలో కూడా ఇలానే వెళ్లి తిరిగి వచ్చేవాడు కానీ ఈ సారి రాకపోవడం భార్య పద్మజా మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.






# మున్సిపల్ ఎన్నికల్లో ట్రాన్స్‌జెండర్ అభ్యర్థి విజయం

**ఇది మా సమాజానికి గర్వకారణం**
**సిద్దిపేట జిల్లా ట్రాన్స్‌జెండర్ సంఘం ఆనందం**



**సిద్దిపేట, ఫిబ్రవరి13 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా పరిధిలోని చిట్యాల మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, పార్టీ తరఫున పోటీ చేసిన ట్రాన్స్‌జెండర్ అభ్యర్థి విజయం సాధించడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ విజయం సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిందని పలు వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సునీతతో పాటు చిన్నారి, కరిష్మా, అంకిత, మేఘన తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థికి విశ్వాసంతో ఓటు వేయడం సమాజంలో మారుతున్న దృక్పథానికి స్పష్టమైన సంకేతమని వారు పేర్కొన్నారు. "ప్రజల విశ్వాసంతో సాధించిన ఈ విజయం మా సమాజానికి గర్వకారణం. ఇది ట్రాన్స్‌జెండర్ సమూహానికి కొత్త ఉత్సాహాన్ని, నమ్మకాన్ని కలిగిస్తుంది. ప్రజాసేవలో తమ పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాము," అని వారు తెలిపారు. అలాగే, ఇదే విధంగా సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో కూడా ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని సిద్దిపేట జిల్లా ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సునీత కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు లభించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ట్రాన్స్‌జెండర్ అభ్యర్థి విజయం సాధించడం ద్వారా స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు సమాన హక్కుల సాధనకు మార్గం సుగమమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌జెండర్ సమాజంలో ఆనందాన్ని నింపింది.

# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు





**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**
**ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ కౌంటింగ్**
**కామారెడ్డిలో భద్రతా ఏర్పాట్లపై సమగ్ర పరిశీలన**
**ఎన్నికల నియమావళి పాటిస్తూ పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహణ**

**కామారెడ్డి, ఫిబ్రవరి 13 (వుదయం) :** ఫలితాల వెల్లడి అనంతరం శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు ఏర్పాటు చేయడంపై పూర్తి నిషేధమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కామారెడ్డి మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన భద్రతా బందోబస్తు ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థ, స్ట్రాంగ్ రూమ్ భద్రతా ప్రమాణాలు, ప్రవేశనిష్క్రమణ మార్గాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. కౌంటింగ్ ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా సజావుగా సాగేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిను కచ్చితంగా పాటిస్తూ, ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా కౌంటింగ్ నిర్వహించబడిందని తెలిపారు. భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠంగా అమలు చేయాలని, ప్రతి దశలో అప్రమత్తత పాటించాలని సంబంధిత అధికారులకు, పోలీస్ సిబ్బందికి సూచించారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు విధుల్లో నిబద్ధతతో కొనసాగాలని, చట్టం, నియమాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే ఈ కీలక ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సజావుగా కొనసాగినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఒకవేళ ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఇంకా అమలులోనే ఉన్నందున, గెలిచిన అభ్యర్థులు, వారి అనుచరులు సంయమనం పాటించాలని, ప్రజలందరూ ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరిస్తూ జిల్లాలో శాంతి సామరస్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# కోరుట్ల మున్సిపల్ లో అధిక స్థానాలు కాంగ్రెస్ వే

**కోరుట్ల ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి)** 1 వ వార్డు కౌన్సిలర్ గా జల మాధవి (బిఆర్ఎస్) 2వ వార్డు కౌన్సిలర్ గా హుమేర కౌసర్ (కాంగ్రెస్) 3వ వార్డు కౌన్సిలర్ గా మోర్తాడ్ లక్ష్మి నారాయణ (కాంగ్రెస్) 4వ వార్డు కౌన్సిలర్ గా తెడ్డు శ్రీజ (కాంగ్రెస్) 5వ వార్డు కౌన్సిలర్ గా సోరుపాక రమాదేవి (బీజేపీ) 6వ వార్డు కౌన్సిలర్ గా మేడిపల్లి శిరీష (కాంగ్రెస్) 7వ వార్డు కౌన్సిలర్ గా గుగ్లవత్ శ్రీకాంత్ (బీజేపీ) 8వ వార్డు కౌన్సిలర్ గా తోట గంగాధర్ (కాంగ్రెస్) 9వ వార్డు కౌన్సిలర్ గా ఎడ్ల జలజ (కాంగ్రెస్) 10వ వార్డు కౌన్సిలర్ గా దాసరి సునీత (కాంగ్రెస్) 11వ వార్డు కౌన్సిలర్ గా కస్తూరి లక్ష్మీనారాయణ (బిజెపి) 12వ వార్డు కౌన్సిలర్ గా గడ్డమీది పవన్ (కాంగ్రెస్) 13వ వార్డు కౌన్సిలర్ గా తిరుమల వసంత (కాంగ్రెస్) 14వ వార్డు కౌన్సిలర్ గా రేంజర్ల కళ్యాణి (కాంగ్రెస్) 15వ వార్డు కౌన్సిలర్ గా హఫీజ్ (బిఆర్ఎస్) 16వ వార్డు కౌన్సిలర్ గా పొట్ట సురేందర్ (బిఆర్ఎస్) 17వ వార్డు కౌన్సిలర్ గా సోగ్రబీ (కాంగ్రెస్) 18వ వార్డు కౌన్సిలర్ గా అబ్దుల్ రహీం (కాంగ్రెస్) 19వ వార్డు కౌన్సిలర్ గా మహ్మద్ మోషిన్ (బిఆర్ఎస్) 20వ వార్డు కౌన్సిలర్ గా చిట్యాల లక్ష్మీనారాయణ (కాంగ్రెస్) 21వ వార్డు కౌన్సిలర్ గా సనా సుల్తానా (ఇండిపెండెంట్) 22వ వార్డు కౌన్సిలర్ గా టేకుల శిరీష (బిఆర్ఎస్)23వ వార్డు కౌన్సిలర్ గా పుప్పాల ఉమాదేవి (కాంగ్రెస్)24వ వార్డు కౌన్సిలర్ గా శీలం వేణు 25వ వార్డు కౌన్సిలర్ గా కాలాల రాధ (బీజేపి) 26వ వార్డు కౌన్సిలర్ గా అన్నం లావణ్య (కాంగ్రెస్) 27వ వార్డు కౌన్సిలర్ గా తిరుమల వాసు (బీజేపీ) 28వ వార్డు కౌన్సిలర్ గా కొక్కెర వెంకటేష్ (బిఆర్ఎస్) 29 వ వార్డు కౌన్సిలర్ గా యాటం పద్మ (కాంగ్రెస్) 30వ వార్డు కౌన్సిలర్ గా షాహిద్ (కాంగ్రెస్) 31వ వార్డు కౌన్సిలర్ గా ఏలుగురి శ్వేత (బిఆర్ఎస్) 32వ వార్డు కౌన్సిలర్ గా వసీం ఉరేమన్ (బిఆర్ఎస్) 33వ వార్డు కౌన్సిలర్ గా రుద్ర సుజాత (బీజేపీ) మొత్తం 33 స్థానాలకు గాను కాంగ్రెస్ 18 8 బిఆర్ఎస్ 6 బిజెపి 01 ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలిచారు

# కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ

**కలెక్టర్ బిఎం. సంతోష్**



**గద్వాల ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి)** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంగా గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేయడంతో ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి జిల్లా కలెక్టర్ అక్కడ పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సులను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. కలెక్టర్, ఎస్పీతోపాటు ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్ని హాల్స్ ను పలుమార్లు తిరుగుతూ కౌంటింగ్ ను పరిశీలించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ల వారీగా వచ్చిన బ్యాలెట్ పేపర్లను మొదట 25 చొప్పున కట్టలు కట్టి ఉంచారు. అనంతరం ఆయా అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. 1000 ఓట్లకు ఒక రౌండుగా పేర్కొంటూ రెండు రౌండ్లలో అన్ని వార్డుల బ్యాలెట్ పేపర్స్ లెక్కింపు పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ.. గద్వాల మున్సిపాలిటీకి సంబంధించి 37 వార్డుల బ్యాలెట్ బాక్స్ లను లెక్కించేందుకు ఆరు హాల్స్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బ్యాలెట్ పేపర్స్ లెక్కించేందుకు వార్డుకు ఒక్కో టేబుల్ చొప్పున 37 టేబుల్స్, ఇతర కౌంటింగ్ సామాగ్రిని అందుబాటులో ఉంచామన్నారు. కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పటిష్ట పోలీసు బందోబస్తు నియమించినట్లు పేర్కొన్నారు. లెక్కింపు పూర్తయ్యాక కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావు సమక్షంలో పలువురు గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా కౌంటింగ్

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కౌంటింగ్ ప్రక్రియ పరిశీలన

**ఖమ్మం, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి) :** జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుంచి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో 15కి 15 వార్డులు హస్తగతం

**ప్రత్యర్థులకు గట్టి షాక్ పట్టణంలో సంబరాల సందడి**



**ధర్మపురి ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):** ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించింది. మొత్తం 15 వార్డులలో 15 వార్డులనూ కైవసం చేసుకుని ప్రత్యర్థి పార్టీలకు చిత్తు చేసింది.15 మంది అభ్యర్థులు 1వ వార్డుఅయ్యోరి.వేణుగోపాల్,2వ వార్డ్ సంఘనబట్ల. సంతోషి,3వ వార్డు ఇందారపు. రామన్న,4వ వార్డు కొము రెల్లి.పవన్ కుమార్,5వ వార్డు వేముల. నాగలక్ష్మి,6వ వార్డు ముదుసుల. ప్రశాం త్,7వ వార్డు వంకుడోత్.విజయ్ బాబు,8వ వార్డు జంజీరిజాని.సువర్ణ,9వ వార్డు వీరవేణి.నాగలక్ష్మి,10వ వార్డు, సంగి. ఆనంద్,11వ వార్డు జక్కు.పద్మ,12వ వార్డు చుక్క.సంధ్య13వ వార్డు చిపిరి శెట్టి రాజేష్,14 వవార్డు వేముల. రమాదేవి,15వ వార్డు వొజ్జాల. లక్ష్మణ్ లు విజయం సాధించారు. ప్రారంభ రౌండ్ నుంచే కాంగ్రెస్ ఆధిక్యం స్పష్టమై, చివరి రౌండ్ వరకు అదే జోరు కొనసా గింది.ఒక్క వార్డులోనూ ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వకుండా క్లీన్ స్వీప్ చేయ డం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.బలంగా పోటీ ఇస్తామన్న ప్రధాన ప్రత్యర్థి పార్టీల అంచనాలు తారుమారయ్యాయి.కొన్ని వార్డుల్లో డిపాజి ట్లు కోల్పోయినట్లు సమాచారం. స్థానిక సమస్యలపై స్పష్టమైన హామీలు, అభివృద్ధి పనులపై ప్రజలకు ఇచ్చిన నమ్మకం ఇవే కాంగ్రెస్ విజయానికి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు భావిస్తున్నారు.రోడ్లు,డ్రైనేజీ,తాగునీ రు వంటి అంశాలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని సద్వినియోగం చేసు కున్న కాంగ్రెస్ అభ్యర్థులు ప్రతి వార్డులోనూ గణనీయమైన మెజా ర్టీతో గెలిచారు. ఫలితాలు వెలువ డగానే పట్టణంలో కాంగ్రెస్ శ్రేణు లు సంబరాల్లోమునిగిపోయాయి. పటాకులు కాల్చి, మిఠాయిలు పంచి విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు.ధర్మపురి ప్రజలు మార్పు ను కోరుకుని అభివృద్ధికి ఓటేశా రు అని పార్టీ నేతలు పేర్కొన్నారు.ధర్మపురిలో కాంగ్రెస్ సాధించిన ఈ ఘనవిజయం రాబోయే రాజకీ య సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీ య విశ్లేషకులు అంచనా వేస్తు న్నా రు. పట్టణ స్థాయిలో మొదలైన ఈ జోరు జిల్లా,రాష్ట్ర రాజకీయా ల్లోనూ ప్రతిధ్వనించే సూచనలు కనిపిస్తు న్నాయి.

# పరకాల మున్సిపాలిటి కాంగ్రెస్ కైవసం

- అనుకున్నట్టుగానే పరకాల చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి పోశెట్టి సునీల్

**పరకాల ఫిబ్రవరి 13 వుదయం ప్రతినిది**



పరకాల మున్సిపాలిటీ ఏడో వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే రేవూరి ఆశీస్సుల తో ఆదరించి కాలనీవాసుల అమూల్యమైన ఓటును వేసి గెలిపించిన ఏడవ వార్డు కాలనీ వాసులకు తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు. తన మీద నమ్మకంతో పరకాల మున్సిపాలిటీ చైర్మన్గా అవకాశం కల్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాపాలనకు ప్రజామోదం



**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పట్టం కట్టారు.**
**సన్న బియ్యం పంపిణీతో విజయాలు నమోదు**
**తెల్ల రేషన్ కార్డుల మంజూరుతో పేదల కళ్ళలో వెలుగులు**

**సూర్యాపేట, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి) :** పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రతిబింబింపజేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సన్నబియ్యం పంపిణీ ఈ ఎన్నికల్లో గేమ్ చెంజర్ గా మారిందని ఆయన చెప్పారు. పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన హైదారాబాద్ నుంచి ఫోన్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అభివృద్ధి, అమలౌతున్న సంక్షేమ పథకాలకు ప్రజామోదం లభించినట్లైందని ఆయన అన్నారు.అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డుల పంపిణీతో పాటు రాష్ట్ర జనాభాలో 85% ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ వట్టి ప్రతిష్టాత్మక కార్యక్రమాలతో పాటు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఇందిరమ్మ ఇళ్ళు ,అర్హులైన నిరుపేద మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న 200 యూనిట్ల విద్యుత్ సరఫరా వంటి పథకాలు పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేశాయన్నారు. వీటన్నింటిని మించి సాగునీటి రంగంలో సాధించిన విజయాలు,యావత్ భారతదేశ చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడులు, అదే స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియతో పాటు రైతాంగానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశాయన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకు పట్టణ ప్రజలు ఆమోదించి పట్టం కట్టారన్నారు. పురపాలక సంఘం ఎన్నికల్లో ఫలితాలు ముందుగా ఊహించినవేనని,యావత్ తెలంగాణా సమాజం కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తోందనడానికి ఈ ఎన్నికల అద్దం పడుతున్నాయన్నారు. పల్లెలతో పాటు పట్టణాలు సైతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరుపై ప్రజలిచ్చిన తీర్పుగా ఆయన అభివర్ణించారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజుర్నగర్,నేరేడుచర్లతో పాటు కోదాడ,సూర్యాపేట పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందిస్తూ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీకీ కంచుకోట అని మరోమారు రుజువైనదన్నారు. ఈ విజయం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో సాధించిందని అందుకు తోడ్పాటునందించిన ఆయా పురపాలక సంఘాల ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2023 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాధించిన సంచలన విజయాల వరవడి ఆ తరువాత జరిగిన లోకసభ ఎన్నికల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తాజాగా జరిగిన పురపాలక సంఘాల ఎన్నికల్లోనూ కొనసాగిందని ఆయన వ్యాఖ్యానించారు. లోకసభ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ, హుజుర్నగర్ నియోజకవర్గాల లో కాంగ్రెస్ సాధించిన ఓట్లు భారతదేశ చరిత్రలోనే ప్రత్యేక రికార్డ్‌గా నమోదు అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం జరిగిన పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలు మరోసారి సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని నిరూపించారని మంత్రి పేర్కొన్నారు.

# సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**
**పురపాలక ఓట్ల లెక్కింపు పరిశీలన**




**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 13(వుదయం జిల్లా ప్రతినిధి) :** జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా మైదానం ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన పురపాలక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, సాధారణ పరిశీలకులు ఫణీంద్రారెడ్డి పరిశీలించారు. మొత్తం 10 టేబుల్స్ వద్ద నిర్వహించిన ఓట్ల లెక్కింపును టేబుల్ వారీగా సమీక్షించి, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఓట్ల లెక్కింపుకు సంబంధించి 10 మంది ఆర్ఓలు, 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు. మొత్తం లెక్కింపు ప్రక్రియను 3 రౌండ్లుగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.అధికారుల సమన్వయంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎన్నికల అధికారి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

**కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్...**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ కాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం వద్ద అమలు చేస్తున్న పోలీస్ బందోబస్తు, కౌంటింగ్ ప్రక్రియను సమీక్షించారు.అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పనితీరు, ప్రవేశ ద్వారాల వద్ద నిర్వహిస్తున్న తనిఖీలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిని కఠినంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.కౌంటింగ్ సిబ్బంది, ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే అభ్యర్థులు, వారి ఏజెంట్లను పూర్తిగా తనిఖీ చేసి ఎలాంటి నిషేధిత వస్తువులు లోపలికి తీసుకెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# గేమ్ చేంజర్‌గా రేవూరి...

**పరకాల ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):**



పరకాల పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం సాధించింది. అనుకున్నట్టుగానే చైర్మన్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి పావుశెట్టి సునీల్ పగ్గాలు చేపట్టనున్నట్లు సమాచారం.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 13 స్థానాలు కైవసం చేసుకోగా, బీఆర్ఎస్‌కు 6, బీజేపీకి 3 స్థానాలు దక్కాయి. స్పష్టమైన మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ పురపాలకంపై పట్టు సాధించింది.ఈ విజయానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చాకచక్యమైన వ్యూహరచన కీలకంగా మారినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో నిత్యం పాల్గొంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందుండి పనిచేశారు. పరకాలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ సీట్లు సాధించి మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకుంటుంది.



# గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**విజయం సాధించిన అభ్యర్థులకు సన్మానం**
**బిఆర్ఎస్‌లో చేరిన 18వ వార్డు అభ్యర్థి పోతారం సతీష్ ముదిరాజ్**

**జిన్నారం, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):** గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన 14 మంది కౌన్సిలర్ అభ్యర్థులు మున్సిపల్ ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఎమ్మెల్సీ సమక్షంలో ఇండిపెండెంట్ 18వ వార్డు అభ్యర్థి పోతారం సతీష్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో అభ్యర్థుల సంఖ్య 15 కు చేరింది. విజయం సాధించిన అభ్యర్థులందరికీ ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. శ్రమకు తగ్గ ప్రతిఫలం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు పనిచేసిన నాయకులు కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో గులాబీ ప్రభంజనానికి ఇది నాంది అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్రెడ్డి మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి మాజీ సర్పంచులు ప్రకాష్ చారి రవీందర్ సురేందర్ గౌడ్ శ్రీనివాస్ గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.





# క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**సిద్దిపేట, ఫిబ్రవరి13 (వుదయం ప్రతినిధి) :** మారుతున్న కాలానుగుణంగా చిన్న వయస్సులోనే అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, పేర్కొన్నారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియం లో ట్రెస్మా ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రెస్మా ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంచి ఆరోగ్యమే నేటి మన విజయానికి, అభివృద్ధికి మూలమని ఆయన అన్నారు. ప్రస్తుతం మన జీవన విధానంలో మార్పుల వల్ల చిన్న వయస్సులోనే అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, మన ఆరోగ్యం గురించి మనకే అవగాహన లేకుండా పోతున్న పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.ఇలాంటి కాలంలో శారీరక, మానసిక ప్రశాంతత చాలా అవసరమని, అందుకు క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. చదువు కేవలం క్వాలిఫికేషన్ కోసం కాదు, జ్ఞానం పెంపొందించుకోవడానికి కావాలని అన్నారు. మన చదువుతోనే నాలెడ్జ్‌ను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ఆన్‌లైన్ గేమ్స్ మరియు ఏఐ వంటి యాప్‌లకు దూరంగా ఉండాలని, చిన్ననాటి నుంచే వ్యాయామం మరియు క్రీడలను దినచర్యలో భాగం చేసుకోవాలని చెప్పారు. అప్పుడు మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ట్రెస్మా ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి నిదర్శనమని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా క్రీడల్లో పాల్గొంటూ విద్యార్థులను ప్రోత్సహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

# ఆదిలాబాద్‌లో బిజెపి హవా

## కాగజ్ నగర్, క్యాతన్‌పల్లిలో బిఆర్‌ఎస్ హవా
## నిర్మల్, చెన్నూరులో కాంగ్రెస్ జోరు
## ఆసిఫాబాద్లో హంగ్.. ఇండిపెండెంట్లే కీలకం
## బైంసాలో మళ్లీ మజ్లిస్ పాగా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి) :**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఓటర్లు విలక్షణ తీర్పుతో ప్రధాన పార్టీలకు పట్టం కట్టారు. తొలిసారిగా ఆదిలాబాద్ పీఠంపై బీజేపీ పాగా వేసేలా మెజార్టీ సీట్లు సాధించింది. అయితే బీజేపీకి కంచుకోటగా ఉన్న బైంసా బల్దియాలో మరోసారి ఎంఐఎం తిరుగులేని మెజార్టీ సాధించి ప్రధాన పార్టీల కు కోలుకోలేని షాక్ ఇచ్చింది. అక్కడ ఈ పార్టీలు ఒక సీటు కూడా గెలవలేకపోయాయి. బీజేపీ తిరుగుబాటు అభ్యర్థులు స్వతంత్రంగా గెలిచి సత్తా చాటుకున్నారు.

**ఆదిలాబాద్‌లో మ్యాజిక్ ఫిగర్...**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పై తొలిసారి బీజేపీ చారిత్రక విజయం సాధించింది. మొత్తం 49 వార్డులకు గాను బీజేపీ 21 చోట్ల విజయం సాధించగా, కాంగ్రెస్ 11 ఎంఐఎం 6 స్థానాల్లో, స్వతంత్ర అభ్యర్థులు ఐదు వార్డుల్లో స్థానాల్లో, బీఆర్‌ఎస్ 6 చోట్ల గెలుపొందాయి. విజయం సాధించారు. చైర్మన్ పీఠం కోసం బీజేపీ తరపున ఎమ్మెల్యే, ఎంపీ కో ఆప్షన్ ఓటు తో (2) పాటు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు బీజేపీకి మద్దతు ఇస్తున్నారు. దీంతో ఏ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీ చైర్మన్ పీఠం కైవసం చేసుకోబోతోంది. అయితే గెలిచిన అభ్యర్థులంతా మధ్యప్రదేశ్ క్యాంపునకు వెళ్లడంతో బీజేపీ శిబిరాల్లో విజయోత్సవాలు మిన్నంటాయి. అందరి అభిప్రాయాన్ని చైర్మన్ అభ్యర్థిని ఖరారు చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆంధ్రప్రభకు తెలిపారు.

**కాగజ్ నగర్‌లో...**

కాగజ్నగర్ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు గాను గులాబీ పార్టీ 11 చోట్ల విజయం సాధించగా, కాంగ్రెస్ 9, బీజేపీ 5, ఎంఐఎం 1, ఇండిపెండెంట్ లు 4 గురు విజయం సాధించారు. మొత్తం 30 స్థానాలకు గాను బీఆర్‌ఎస్ ఇండిపెండెంట్ల సహకారంతో చైర్మన్ పదవిని సాధించే అవకాశం ఏర్పడింది.

**లక్షిరెడ్డిపేటలో...**

లక్ష్మిరెడ్డిపేటలో 15 వార్డులకు గాను కాంగ్రెస్ 11 చోట్ల, బిఆర్‌ఎస్ 3, బీజేపీ 1 స్థానాల్లో విజయం సాధించుకుంది. కాంగ్రెస్‌కు చైర్మన్ పీఠం దక్కనుంది. కేతనపల్లి మున్సిపాలిటీలో 22 స్థానాలకు గాను పది స్థానాల్లో బిఆర్‌ఎస్, 4 స్థానాల్లో సీపీఐ విజయం సాధించడంతో సంకీర్ణ పాలకవర్గం ఎన్నిక కానుంది. నిర్మల్ లో బీజేపీ కంటే కాంగ్రెస్ ముందంజలో ఉంది. ఎంఐఎం సహకా రంతో కాంగ్రెస్ చైర్మన్ పీఠం హస్తగతం చేసుకునే అవకాశం ఉంది.

# ఆసిఫాబాద్‌లో హంగ్

## మ్యాజిక్ ఫిగర్ దక్కించుకోని ప్రధాన పార్టీలు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్, ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో పార్టీలకు స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. దీంతో చైర్మన్ పదవి దక్కించుకునేందుకు పార్టీలు నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా అందులో టిఆర్‌ఎస్ 9 ,కాంగ్రెస్ 7, స్వతంత్రులు 4 విజయం సాధించారు. అదేవిధంగా కాగజ్నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా కాంగ్రెస్ 9, టీఆర్‌ఎస్ 11, బిజెపి 5 ,స్వతంత్రులు 4, ఎంఐఎం 1 స్థానంలో గెలుపొందారు. దీంతో ఇక్కడ కూడా చైర్మన్ పదవి దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో గెలుపొందిన అభ్యర్థులు వార్డుల వారీగా...

1,జాడే. వినోద్, (స్వతంత్ర ) 2,వైరగడి .గోవింద్, (స్వతంత్ర )3,మింగిరే .ఆకాష్, (బి ఆర్ ఎస్ )4,బాలకృష్ణ (బి ఆర్ ఎస్ )5,సంధ్య రాణి, (కాంగ్రెస్ )6,చిలువేరు .వెంకన్న (బిఆర్‌ఎస్ )7,తణుకు. భార్గవి (బిఆర్‌ఎస్ ), 8,తార, 9,సలాంబిన్ అహ్మద్, (బిఆర్‌ఎస్ )10,కంబాల భాగ్యలక్ష్మి, (స్వతంత్ర )11,రాపర్తి కార్తీక్ (కాంగ్రెస్ )12,ఆత్రం కృష్ణమ్మ, (కాంగ్రెస్) 13,గుండ గుండా. స్నేహ (కాంగ్రెస్) 14,కొండ. భారతి (కాంగ్రెస్) ,15,అబ్దుల్లా, (కాంగ్రెస్ )16,లక్ష్మి, 17,ఎండి .హైమద్ (బి ఆర్ ఎస్ )18,కస్తూరి. పుష్ప లత (స్వతంత్ర),19,నాగుబాయి, (బి ఆర్‌ఎస్) 20,షేక్, (బి ఆర్‌ఎస్) లు ఆసిఫాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ లుగా విజయం సాధించారు.

కాగజ్ నగర్ మున్సిపల్ గెలుపొందిన కౌన్సిలర్లు..

1,మహమ్మద్ అఫ్రాజ్ బేగం (కాంగ్రెస్ )2,కామెర్ బాబురావు (బిఆర్‌ఎస్ )3,అలియా బేగం (ఎ ఐ ఎం ఐ ఎం) 4,సల్లగుండ భాగ్యలక్ష్మి (బిఆర్‌ఎస్ ) 5,ఇమ్మడి పోచయ్య (బిఆర్‌ఎస్ )6,ఏం మాజీ శారద (కాంగ్రెస్ )7,మెట్టపల్లి కమల (బిజెపి )8,గజ్జల లావణ్య (బిజెపి )9,ఐశరథ్ తస్కీమ్ మస్తాన్ బేగ్ (కాంగ్రెస్) 10,వనమాల శ్రీధర్ (రాము )(బిఆర్‌ఎస్ )11,మహమ్మద్ వలి (బిఆర్‌ఎస్ )12,దుర్గమ్మ అల్లాడి (కాంగ్రెస్ )13,కమరునిస (కాంగ్రెస్ )14,నసీం భాను (బిఆర్‌ఎస్ ) 15,చింతలపానీ విద్యావతి (బిఆర్‌ఎస్) 16,కచ్చకాయల జ్యోతి (కాంగ్రెస్ )17,కావేటి విజయకుమార్ (కాంగ్రెస్ )18,షాహిన్ సుల్తానా (కాంగ్రెస్ )19,గాజుల స్వప్న (బిఆర్‌ఎస్ )20,పటాన్ తస్కీమ్ బేగం (కాంగ్రెస్ )21,దూసరి కృష్ణవేణి (బిజెపి ) 22,యం ఎ వసీం హైమద్ (కాంగ్రెస్ )23,గజ్జి స్వాతి (బిఆర్‌ఎస్ )24,బైరిశెట్టి రవికుమార్ (బిఆర్‌ఎస్) 25,దుర్గం సూరజ్ (కాంగ్రెస్ )26,వసీమునిస (కాంగ్రెస్ )27,సిద్ధం రాజేశ్వరి (కాంగ్రెస్ )28,విశ్వేశ్వరరావు ఇర్ల (బిజెపి )29,అనిత కొత్తపల్లి (బిజెపి)30, పెందూర్ మాణిక్యరావు (బిఆర్‌ఎస్ )లు కాగజ్నగర్ మున్సిపల్ కౌన్సిలర్లుగా విజయం సాధించారు. ఆసిఫాబాద్, కాగజ్నగర్ మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం ప్రధాన పార్టీల నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

# మహాస్వాముల శివైక్యం తీరని లోటు

## ధర్మపురి క్షేత్ర అభివృద్ధిలో వారి ముద్ర చిరస్మరణీయం
## ఘనంగా నివాళులర్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి మఠాధీశులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహా స్వాముల వారు శివైక్యం చెందడం ఆధ్యాత్మిక లోకానికి, ముఖ్యంగా ధర్మపురి క్షేత్రానికి తీరని లోటని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్వామివారు బ్రహ్మీభూ తులైన వార్త తెలిసిన వెంటనే మంత్రి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆలయ ప్రాంగణం లో ఆలయ ఈఓ సంకటాల. శ్రీనివాస్,వేద పండితులు, అర్చకు లతో కలిసి ఆయన మహాస్వాముల వారికి ఘన నివాళుల ర్పించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రా మానికి మహాస్వాముల వారే మార్గదర్శిగా ఉండేవారని కొనియాడారు. బ్రహ్మోత్సవాలు, శివ కళ్యాణం, వైకుంఠ ఏకాదశి వంటి ప్రతి ప్రధాన పర్వదినాల్లో స్వామివారి సూచనలు, సలహాల మేరకే ముందుకు సాగాం.గతంలో వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవం మరువలేనిది అని మంత్రి గుర్తు చేసుకున్నారు.ధర్మపురి చరిత్రలో మహాస్వాముల వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. క్షేత్ర అభివృద్ధిలో వారి ఆలోచనలు,ఆశయాలను గౌరవి స్తూ మున్ముందు అడుగులు వేస్తా మని చెప్పారు.అనివార్య కారణా ల వల్ల తాను అంతిమ యాత్రకు వ్యక్తిగతంగా హాజరు కాలేకపోతు న్నానని,అందుకే తన తనయుడు ని పంపించినట్లు ఈ సందర్భంగా మంత్రి వివరించారు. మహాస్వా ముల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.





# పోలీసులకు సహకరించాలి

## - సీపీ గౌష్ ఆలం
## ఎస్.ఆర్.ఆర్. కళాశాలలో మూడంచెల భద్రత

**కరీంనగర్ ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి) :**

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నగరంలోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. శుక్రవారం ఉదయం కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్న సీపీ, అక్కడ ఏర్పాటు చేసిన బందోబస్తును మరియు భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ముగిసేలా కరీంనగర్ పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకుందని స్పష్టం చేశారు.పటిష్ట నిఘా కౌంటింగ్ కేంద్రం లోపల మరియు వెలుపల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.మూడంచెల రక్షణ: కేంద్రం చుట్టూ మూడు అంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనుమతి ఉన్న వారిని మాత్రమే క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎక్కడా ఉద్రిక్తతలు తలెత్తకుండా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు, అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు. గెలిచిన అభ్యర్థులు ఎటువంటి విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం, డీజేల వినియోగం, బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేధం అని సీపీ తెలిపారు. ప్రజలు, శాంతిభద్రత భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# మునిసిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13(వుదయం ప్రతినిధి)**

మునిసిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో 18 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా ఆరు వార్డులను బిఆర్‌ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఒకటవ వార్డు నుండి చటమోని అర్జునయ్య సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 475 ఓట్ల తేడాతో విజయం సాధించారు అర్జునయ్యకు 840 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి తిరుపతయ్యకు 365 ఓట్లు దక్కాయి ఈ వార్డులో బంక శ్రీనాథ్ గౌడ్103 స్వతంత్ర అభ్యర్థి కాసింకు 16 ఓట్లు వచ్చాయి రెండో వార్డ్ నుండి బిఆర్‌ఎస్ అభ్యర్థి తిమ్మాజీపేటపాండు 81 ఓట్ల తేడాతో విజయం సాధించారు మూడవ వార్డు నుండి కవిత సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 25 ఓట్ల తేడాతో విజయం సాధించారు నాలుగవ వార్డులో వసంత66 ఓట్ల తేడాతో విజయం సాధించారు ఐదవ వార్డు నుండి నరసింహారెడ్డి 133 ఆదిత్యంతో విజయం సాధించారు. ఆరవ వార్డు నుండి శ్రీనివాసులు కాంగ్రెస్ అభ్యర్థి సమీప బీఆర్‌ఎస్ అభ్యర్థి 92 ఓట్ల ఆదిత్యంతో విజయం సాధించారు. ఏడవ వార్డు నుండి అలివేలమ్మ కాంగ్రెస్ పార్టీ నుండి 135 ఓట్ల తేడాతో విజయం సాధించారు ఎనిమిదో వార్డ్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి బాదం రమేష్, సమీప బీఆర్‌ఎస్ అభ్యర్థి బాబురావు పై 306 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 9వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి సుంకరి అలివేల సమీప టిఆర్‌ఎస్ అభ్యర్థినిర్మలపై విజయం సాధించారు, పదవ వార్డు నుండి టిఆర్‌ఎస్ అభ్యర్థి జయప్రకాశ్ చారి పై సమీప కాంగ్రెస్ అభ్యర్థి హబీబ్ పై 48 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 11వ వార్డు నుండి ఆసిఫా బేగం కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు 12వ వార్డు నుండి టిఆర్‌ఎస్ అభ్యర్థి విజయలక్ష్మి రెండు ఓట్ల తేడాతో సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై విజయం సాధించారు 13వ వార్డు నుండి టిఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త గంగాధర్ కాంగ్రెస్ అభ్యర్థి కొత్త శ్రీనివాసులు పై 138 ఓట్ల తేడాతో విజయం సాధించారు 14వ వార్డు నుండి నాజం కాజా ఖాన్ కాంగ్రెస్ అభ్యర్థి సమీప బీఆర్‌ఎస్ అభ్యర్థి పై 389 ఓట్ల తేడాతో విజయం సాధించారు 15వ వార్డు నుండి గౌసియా బేగం 307 ఓట్ల తేడాతో విజయం సాధించారు 16వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి కూచకుల సింధు సమీప బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆలూరి విజయమ్మ పై12 ఓట్ల తేడాతో విజయం సాధించారు 17వ వార్డు నుండి రాజేశ్వరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిఆర్‌ఎస్ అభ్యర్థి 84 ఓట్ల ఆదిత్యత్వం విజయం సాధించారు. 18 వ వార్డు నుండి కోర్పుల చంద్రకళ కాంగ్రెస్ అభ్యర్థి సమీప బీఆర్‌ఎస్ అభ్యర్థి పై 218 ఓట్ల తేడాతో విజయం సాధించారు 19వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి సునీత టిఆర్‌ఎస్ అభ్యర్థి పై 157 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు 20వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి పద్మమ్మ టిఆర్‌ఎస్ అభ్యర్థి పై 20 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 21 వ వార్డు నుండి పడిగా శంకర్ కాంగ్రెస్ అభ్యర్థి 48 ఓట్ల తేడాతో విజయం సాధించారు 22వ వార్డు నుండి టిఆర్‌ఎస్ అభ్యర్థి పై 243 ఓట్ల తేడాతో విజయం సాధించారు 23వ వార్డు నుండి తీగల సునీంద్ర కుమార్,సమీప బిఆర్‌ఎస్ అభ్యర్థి పాలమూరు శివయ్య పైపై 240 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు 24వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థినిజాముద్దీన్ పై సమీప టిఆర్‌ఎస్ అభ్యర్థిప్రమోదు పై 310 ఓట్ల తేడాతో విజయం సాధించారు గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాలను అందించారు.











# గజ్వేల్‌పై మళ్ళీ గులాబీ జెండా!

**గజ్వేల్, ఫిబ్రవరి 13 వుదయం ప్రతినిధి) :**

రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో భాగంగా గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి తన ఆధిపత్యాన్ని చాటుకుని మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. ప్రధానంగా బిఆర్‌ఎస్ మరియు కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా, బిఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునే దిశగా అడుగులు వేసింది. ఎన్నికల సంఘం విడుదల చేసిన అధికారిక జాబితా ప్రకారం వివిధ వార్డుల్లో గెలిచిన అభ్యర్థుల వివరాలు..1వ వార్డులో కప్ప మమత, 2వ వార్డులో గోలి మమత, 3వ వార్డులో కముని మురళి విజయం సాధించారు. అలాగే 5, 6, 10, 11, 13, 17 వార్డుల్లో కూడా బిఆర్‌ఎస్ అభ్యర్థులు ఘనవిజయం సాధించి పార్టీ పట్టును నిరూపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 7వ వార్డులో మన్నెం విష్ణు వర్ధన్ రెడ్డి, 8వ వార్డులో రమేష్‌గుగులోత్, 9వ వార్డులో షేరుపల్లి ఉపేందర్‌రెడ్డి విజయం సాధించారు. వీటితో పాటు 12, 14, 16 వార్డులను కూడా కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. 4వ వార్డులో బిజెపి అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ గెలుపొంది తన ఉనికిని చాటుకున్నారు.

**మున్సిపల్ పీఠం ఎవరికి?**

గజ్వేల్‌లో బిఆర్‌ఎస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించడంతో మున్సిపల్ చైర్మన్ పదవి ఆ పార్టీకే దక్కే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులు ఫిబ్రవరి 16, 2026న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే రోజున నిర్వహించే పరోక్ష ఎన్నిక ద్వారా చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకోనున్నారు. రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ, గజ్వేల్ నియోజక వర్గ కేంద్రంలో మాత్రం బిఆర్‌ఎస్ తన పట్టును కాపాడుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# వీడని ఉత్కంఠ

## కామారెడ్డిలో హంగ్..
## చైర్మన్ పీఠం ఎవరిదో?
## కాంగ్రెస్ 19, బిజెపి 16, బిఆర్‌ఎస్ 11, ఇండిపెండెంట్లు 03
## కింగ్‌మేకర్ బీఆర్‌ఎస్





**కామారెడ్డి, ఫిబ్రవరి 13 (వుదయం) :**

కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ మెజార్టీ కౌన్సిలర్లు గెలుపొందారు. చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అధిరోహించనున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో చైర్మన్ పీఠం పై ముడి వీడలేదు. మెజార్టీ స్థానాలు కాంగ్రెస్, బిజెపి, టిఆర్‌ఎస్ పార్టీలు సాధించక పోవడంతో చైర్మన్ ఎవరు అవుతారని ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది కౌన్సిలర్లు, బిజెపికి చెందిన 16 మంది కౌన్సిలర్లు, బిఆర్‌ఎస్ కు చెందిన 11 మంది కౌన్సిలర్లు గెలుపొందగా ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. చైర్మన్ పీఠం పొందాలంటే 25 మంది కౌన్సిలర్ల మెజార్టీ ఉంటేనే ఆ పార్టీకి చెందిన వారు చైర్మన్ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది కౌన్సిలర్లు గెలుపొందడంతో ఇండిపెండెంట్ అభ్యర్థుల ముగ్గురిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడంతో పాటు ఎంపీ ఓటు, ఎమ్మెల్సీ ఓటుతో చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతుంది. బిజెపి కూడా చైర్మన్ పీఠాన్ని దక్కించుకునల వద్ద అనే ఆలోచనలో పార్టీ నేతలు ఉన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే బిజెపికి చెందిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఉండడంతో తన ప్రెస్టేజికి సవాల్ గా మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. 16 కౌన్సిలర్ స్థానాలను గెలుపొందగా మరికొన్ని స్థానాలు కొద్ది మెజార్టీతోనే చేజారిపోయాయి. బిఆర్‌ఎస్ పార్టీ కి చెందిన 11 మంది కౌన్సిలర్లు గెలుపొందడంతో వారి మద్దతు కాంగ్రెస్ కి ఇస్తే చైర్మన్ పీఠం కాంగ్రెస్ కు దక్కనుంది. బిజెపికి మద్దతు ఇస్తే బిజెపి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోనుంది. వైస్ చైర్మన్ స్థానాన్ని టిఆర్‌ఎస్ కు ఇస్తే ఆ పార్టీకి చైర్మన్ స్థానానికి మద్దతు తెలిపే ఆలోచనలో బిఆర్‌ఎస్ పార్టీ నేతలు ఉన్నారు. స్థానిక నేతలకు హై కమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకోమని చెప్తే అదేవిధంగా నడుచుకునేలా బిఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు మెజార్టీ స్థానాలు దక్కించుకోకపోవడంతో చైర్మన్ పీఠం పై పీఠముడి నెలకొంది.

**క్యాంపులోకి వెళ్లిన కాంగ్రెస్ కౌన్సిలర్లు..**

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకునేందుకు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లను క్యాంపుకు తరలించారు. ఇండిపెండెంట్ లను తమ పార్టీలోకి రావాలని ప్రయత్నాలు కాంగ్రెస్ ముమ్మరం చేసింది. బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు మద్దతు కీలకంగా మారనుంది. బి ఆర్ ఎస్ కౌన్సిలర్ కాంగ్రెస్ కు మద్దతిస్తే కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. బిజెపికి బిఆర్‌ఎస్ మద్దతి ఇస్తే చైర్మన్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు ఎవరికి ఉంటుందో నన్న ఉత్కంఠ నెలకొంది. కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో హంగు తీర్పును ప్రజలిచ్చారు. ప్రధాన పార్టీలకు పూర్తిస్థాయి మెజార్టీ దక్కకపోవడంతో బీఆర్‌ఎస్ పార్టీ మద్దతు కాంగ్రెస్ పార్టీకి కీలకంగా మారింది. మొదటి రౌండులో 35 కౌన్సిలర్ స్థానాల రిజల్ట్ ప్రకటించారు. రెండవ విడతలో 14 కౌన్సిలర్ స్థానాల కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.

కామారెడ్డి మున్సిపల్ లో 49 వార్డుల కౌంటింగ్ ఎస్పీ కార్యాలయం సమీపంలోని గోదాంలో శుక్రవారం నిర్వహించారు. 1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహేష్, 2వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ మోతిలాల్, 3వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ బబ్లు, 4వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జావిద్, 5వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి తహసిన్ ఉన్నిసా, 6వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నిట్టు గంగాధర్, 7వ వార్డు బిఆర్‌ఎస్ అభ్యర్థి ఫారిన్, 8వ వార్డ్ బిజెపి అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, 9వ వార్డ్ బిజెపి అభ్యర్థి నరేందర్ రెడ్డి, 10వ వార్డ్ బిజెపి అభ్యర్థి కాసర్ల మాధవి, 11వ వార్డు బిజెపి అభ్యర్థి కాసర్ల రాణి శ్రీనివాస్, 12వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి, 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి లలిత, 14వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రాంశెట్టి హర్షిత, 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సూరోజ్ వనిత, 16వ వార్డ్ బిజెపి అభ్యర్థి యాదారం ప్రియాంక, 17 వ వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి లోలం శ్రీనివాస్, 18 వ వార్డు బీఆర్‌ఎస్ మీర్జా హాఫీజ్ బేగ్, 19వ వార్డు బిజెపి అభ్యర్థి భాను ప్రకాష్, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కల్లెం సావిత్రి, 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తాటి లావణ్య, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆఫ్రిన్ సుల్తానా, 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సుల్తానా బేగం, 24వ వార్డ్ కాంగ్రెస్ మొహమ్మద్ అబ్దుల్ వాజిద్, 25వ వార్డు బిజెపి అభ్యర్థి డాకి అరవింద్ రాజ్, 26వ వార్డు బిజెపి అభ్యర్థి గంట మధుకృష్ణ, 27వ వార్డు టిఆర్‌ఎస్ అభ్యర్థి గోపు బాలమణి, 28వ వార్డు బిఆర్‌ఎస్ అభ్యర్థి మామిండ్ల లక్ష్మణ్, 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంజాద్, 30 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఫాతిమా, 31 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి సయ్యద్ అజీజ్, 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గ్యార అఖిల, 33 వ వార్డు బిజెపి అభ్యర్థి కుంట లక్ష్మారెడ్డి, 34వ వార్డు బిజెపి అభ్యర్థి గాండ్ల సుజిత, 35వ వార్డు బిజెపి అభ్యర్థి భోజన్నగారి వినోద, 36వ వార్డు బిజెపి అభ్యర్థి రాహుల్ గౌడ్, 37వ వార్డ్ బిఆర్‌ఎస్ అభ్యర్థి అరకల ప్రభాకర్ యాదవ్, 38వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఇప్ప ఉమారాణి, 39వ వార్డ్ బిజెపి అభ్యర్థి మోటూరి శ్రీకాంత్, 40 వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి సాహెబ్ నాగమణి, 41వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కాళ్ల రాజమణి, 42వ వార్డు బిజెపి అభ్యర్థి పెద్దబోయిన శ్వేత, 43 వ వార్డు బిజెపి అభ్యర్థి తోట వంశీకృష్ణ, 44వ వార్డు బిజెపి అభ్యర్థి ప్రీతి, 45వ వార్డ్ టిఆర్‌ఎస్ అభ్యర్థి పిట్ల వేణుగోపాల్, 46వ వార్డ్ బిఆర్‌ఎస్ అభ్యర్థి గెరిగంటి స్వప్న, 47 వ వార్డు బిఆర్‌ఎస్ అభ్యర్థి గెరిగంటి లక్ష్మీనారాయణ, 48 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ సుల్తానా, 49వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ ఇసాక్ లు గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. వారికి కౌన్సిలర్ లుగా నియామక పత్రాన్ని అందజేశారు.

**కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం సమీపంలోని గోదాంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఎన్నికల ఇన్చార్జి అధికారులను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కనీస సౌకర్యాలు కల్పించలేదని మీడియా ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు. వెంటనే డిపిఆర్‌ఓని పిలిచి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి పోలీస్ బందోబస్తు తీరును పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం సమీపంలో ఐదు అంచెల భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేయడంతో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పని తీరును పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవ వైభవం

## నేటి నుండి "శ్రీ గంగాభవాని సమేత ఉమామహేశ్వర" బ్రహ్మోత్సవాలు

- ★ 14 నుండి 18 వరకు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలు
- ★ భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు



**తుంగతుర్తి(శాలిగౌరారం), ఫిబ్రవరి 13, వుదయం ప్రతినిధి:** నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని భైరవునిబండ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన "శ్రీ గంగాభవాని సమేత శ్రీ ఉమామహేశ్వర దేవాలయం" బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమై ఈనెల 18 వరకు జరగనున్నాయని ఆలయ చైర్మన్ దండ యాదగిరి రెడ్డి, సర్పంచ్ నరిగే యాదయ్య తెలిపారు.
1) 14న శనివారం: మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షారాధన,అఖండ దీప స్థాపన, రాత్రి ఉమామహేశ్వర దేవత మూర్తులుకొండపైకి ఆగమనం. 2)15 ఆదివారం: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు ,అగ్ని ప్రతిష్ట,పీఠదేవతావనాల మంత్ర హోమములు,రుద్ర హోమం,సాయంత్రం ప్రదోషకాల పూజలు,రాత్రి 12 గంటలకు"శ్రీ గంగాభవాని సమేత ఉమామహేశ్వరుల కళ్యాణం",తెల్లవారుజామున స్వామివారి తలంబ్రాలు.
3)16సోమవారం:రుద్ర హోమం,చండీ హోమం, శ్రీ లలితా సహస్రనామ పారాయణం,సాయంత్రం మంగళహారతి,మంత్రపుష్పం.4)17 మంగళవారం: నిత్య పూజలు, రుద్రాభిషేకాలు, మాధికములు,అర్చనలు, మంగళహారతి మంత్రపుష్పం, ఉదయం 10గంటలకు "రేణుక ఎల్లమ్మ కళ్యాణం", సాయంత్రం నాలుగు గంటలకు "శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు", తెల్లవారుజామున 4గంటలకు అగ్నిగుండాలు.
5)18 బుధవారం:నిత్య జలు, రుద్రాభిషేకాలు,హోమం, మధ్యాహ్నం ఎడ్లబండ్ల ట్రాక్టర్ల గిరిప్రదిక్షణలు,సాయంత్రం బలిహరణ నిర్వహించ బడతాయని ఆలయ చైర్మన్ దండ యాదగిరి రెడ్డి తెలిపారు.

# ధర్మపురిలో 'హస్త'గతం

- ప్రతిపక్షాలకు శూన్యం
- 15కు 15 స్థానాల్లోనూ
- కాంగ్రెస్ జయకేతనం
- ఖాతా తెరవని బీఆర్ఎస్, బీజేపీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఘోర పరాభవం
- ఆరు నెలల్లోనే హామీలన్నీ నెరవేరుస్తాం మంత్రి అడ్లూరి



**ధర్మపురి ఫిబ్రవరి13 ( వుదయం ప్రతినిధి ):** ధర్మపురి గడ్డపై కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణ తీర్పుని స్తూ విపక్షాలకు కోలుకోలేని దెబ్బ కొట్టారు. మొత్తం 15 వార్డులకు గాను 15 స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులే విజయదుందుభి మోగించారు. బలమైన క్యాడర్ ఉందని భావించిన బీఆర్ఎస్, బీజేపీలు కనీసం ఒక్క సీటులో కూడా ఖాతా తెరవలేక చతికిల పడ్డాయి.ఈ ఫలితం రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక సంచలనంగా మారింది.ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు.ఎన్నికల ప్రచారం లో మంత్రి అడ్లూరిపై వ్యక్తిగత విమర్శలు చేసినప్పటికీ, ప్రజలు అవేవీ పట్టించుకోకుండా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.ఈ విజయంతో ధర్మపురి నియోజకవర్గం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ తిరుగులేని నాయకుడిగా ఎదిగారు.ఫలితాల అనంతరం మంత్రి అడ్లూరి మీడియాతో మాట్లాడుతూ ఇది ధర్మపురి ప్రజల విజయం అని కొనియా డారు.గడిచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,రైజింగ్ విజన్ చూసే ప్రజలు మాకు పట్టం కట్టారు. ఎన్నికల ప్రచారంలో మేమిచ్చిన ప్రతి హామీని ఆరు నెలల్లోపు పూర్తి చేస్తాం. ఓటమి నుంచి బీఆర్ఎస్, బీజేపీలు ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి, అని ఆయన హితవు పలికారు. ప్రజలు ఇచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని,రానున్న మూడేళ్ల లో ధర్మపురిని ఆదర్శ మున్సిపా లిటీగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు.




## సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన నవజ్యోతి హై స్కూల్ విద్యార్థిని

**కోరుట్ల ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి)** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో నవజ్యోతి హై స్కూల్ కోరుట్ల కు చెందిన విద్యార్థిని ఎస్ సహర్షిత విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది ఆమె ప్రతిభకు ఏఈ భూక్యా శ్రీనివాస్ సబ్ ఇంజనీర్ ఆకుల వరప్రసాద్ ఎఫ్ ఎం బండ రాజావీరు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కోరుట్ల పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సుకుమారన్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు రాష్ట్ర స్థాయిలో కూడా విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు ఇట్టి విజయానికి కారణమైన




పిఈటీ సాయి కుమార్ ని కరెస్పాండంట్ ప్రిన్సిపాల్ ఇతరులు అభినందించారు

## ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం



**కోదాడ ,ఫిబ్రవరి 13(వుదయం)** కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ చైర్మన్ కొప్పుల సుబ్బారెడ్డి పద్మ, వైస్ చైర్మన్ అన్నెం నరసింహారెడ్డి స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి తులశమ్మ కన్నారెడ్డి, కొండపల్లి వెంకట శేషగిరిరావు, ఉప సర్పంచ్ బెల్లంకొండ సీతయ్య, అన్నెం పాపిరెడ్డి, అన్నెం చిన్న వెంకటరెడ్డి, కొప్పుల కోటిరెడ్డి, అన్నెం అంజిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, రామయ్య, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ వార్డులో గులాబీ జెండా రెపరెపలు

## రాజకుమారి చంద్రశేఖర్ ఘనవిజయం



**చండూరు, ఫిబ్రవరి 13 (వుదయం విలేఖరి):** చండూరు మున్సిపాలిటీ 1వ వార్డు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి కల్లెట్ల మారయ్యపై 109 ఓట్ల మెజార్టీతో ఆమె విజయం సాధించింది. కౌంటింగ్ ప్రారంభం నుంచే ఆధిక్యంలో కొనసాగిన రాజకుమారి చివరకు స్పష్టమైన మెజారిటీతో గెలుపొందారు.ఫలితం వెలువడగానే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. పటాకులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.అనంతరం పార్టీ శ్రేణులు రాజకుమారిని అభినందిస్తూ ఆమె నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు.విజయం అనంతరం మాట్లాడిన తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన 1వ వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం తన మొదటి కర్తవ్యమని పేర్కొన్నారు. వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల జానయ్య ,వార్డు అధ్యక్షుడు కొలుగూరు రాంగోపాల్ , చరణ్ , ప్రవీణ్, రవి , బొడ్డు సతీష్ , మాధగోని ప్రతాప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రగతికే ప్రజల మద్దతు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధికి పట్టం కట్టిన ఓటర్లు

*మధిర మున్సిపాలిటీలో 21 వార్డులలో కాంగ్రెస్,టిడిపి అభ్యర్థుల విజయకేతనం.*
*బట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధిర ప్రజలు సంపూర్ణ మద్దతు: గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరావు, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.*



**మధిర,ఫిబ్రవరి 13, (వుదయం ప్రతినిధి)** మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో మధిర మున్సిపాలిటీ ప్రజలు భట్టి అభివృద్ధికి పట్టం కట్టారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని మధిర మున్సిపాలిటీలో సుమారు 1000 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తయారు చేస్తున్న సందర్భంగా జరిగిన మధిర మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులలో 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగరేశారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం అమెరికా బిల్డింగ్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్త అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ మధిర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారని ఈ విజయం బట్టి విక్రమార్క విజయం అని వారు కొనియాడారు.మధిర పై డిప్యూటీ సీఎంకు ఉన్న ప్రేమఅభిమానాలకు వారి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మధిర ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలిపి 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు.మున్సిపల్ ఎన్నికలు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం దగ్గర నుండి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యూహాత్మకంగా అడుగుల వేస్తూ ప్రత్యర్థి పార్టీలకు అందనంతగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని వారు తెలిపారు.భట్టి అంటేనే అభివృద్ధిని అభివృద్ధిని మదిర ప్రజలు కోరుకున్నారని వారు తెలిపారు.నూతన పాలక మండలి ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు వారి విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వరి తెగుళ్లపై రైతులకు అవగాహన



**కోదాడ, ఫిబ్రవరి 13(వుదయం)** అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో నెల్లూరి మురళి రైతు పొలంలో శుక్రవారం నాట్కో హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో వరి పంటలకు వచ్చే తెగుళ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు.రీజనల్ మేనేజర్ నరసింహారెడ్డి వరిలో వచ్చే తెగుళ్లు, నివారణ చర్యలపై వివరించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. 'గ్లాంజ్' శిలీంద్రనాశిని, 'ఎస్ట్రా' ప్రోడక్ట్ తెగుళ్ల నియంత్రణతో పాటు మంచి దిగుబడికి ఉపయోగపడుతాయని మార్కెటింగ్ మేనేజర్ ఓబులేశ్ తెలిపారు.
కార్యక్రమంలో నరసింహారెడ్డి, ఓబులేశ్, రవితేజ, ధీరావత్, గోపాల్ రెడ్డి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలో ముగిసిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ

*22 వార్డుల్లో కాంగ్రెస్ 13 గెలుపు*
*చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్..*
*ఒక్క ఓటుతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి..*




**పరకాల ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులలో పరకాల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు: 1 వార్డు దుబాసి వెంకటస్వామి బి ఆర్ ఎస్. 2 వార్డు బొచ్చు శ్యామల బి ఆర్ఎస్. 3వార్డు పోరండ్ల మౌనిక కాంగ్రెస్. 4వార్డు ఏకు దివ్య కాంగ్రెస్. 5వార్డు గొడుగు రజిత బిఆర్ఎస్. 6వార్డు వార్డు తుమ్మల రాణి. బిఆర్ఎస్.7 వార్డు పావుశెట్టి సునీల్ కుమార్ కాంగ్రెస్ 8వార్డు నల్లెల కుమార్ కాంగ్రెస్.9 వార్డు బెజ్జంకి పూర్ణ చారి బిజెపి అభ్యర్థి పరకాల మున్సిపాలిటీలోనే 361 ఓట్ల అత్యధిక మెజారిటీ తో గెలిచాడు 10 వార్డు పసుల లావణ్య కాంగ్రెస్ 11వ వార్డు గూడెల్లి సదన్ కుమార్ కాంగ్రెస్.12 వార్డు ఆకుల లావణ్య బిజెపి.13 వ వార్డు బొచ్చు మాధవి లత కాంగ్రెస్. 14 వ వార్డు పడిదల దీప్తి బి ఆర్ఎస్.15 వ వార్డు కుక్కల విజయ్ బిజెపి.16 వ వార్డు బండి శ్రీధర్ కాంగ్రెస్.17 వ వార్డు బొచ్చు సుభద్ర కాంగ్రెస్ అభ్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి పై ఒక ఓటుతో గెలుపు.18 వ వార్డు రేగూరి కరుణ జైపాల్ రెడ్డి బి ఆర్ఎస్.19 వార్డు కొయ్యడ శ్రీనివాస్ కాంగ్రెస్.20 వ వార్డు పాలకుర్తి శ్రీనివాస్ కాంగ్రెస్.21 వ వార్డు సుధమల్ల రమేష్ కాంగ్రెస్.22వ వార్డు అల్లే దశరథం కాంగ్రెస్. మొత్తం 22 వార్డులకు, కాంగ్రెస్ 13,బి ఆర్ఎస్ 6 బిజెపి 3. వార్డుల్లో గెలుపొందారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 13 వార్డుల్లో విజయం సాధించడంతో ప్రత్యక్షంగా పరకాల మున్సిపాలిటీ చైర్మన్ గా పావుశెట్టి శెట్టి సునీల్ ని ఏకగ్రీవం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవ వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 13 (వు దయం జిల్లా ప్రతినిధి):** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలలో ఆంగ్ల భాష దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు దానిలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తోపాటు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాసరెడ్డి, ఆధ్వర్యంలో ఆంగ్ల భాషలో అద్భుతమైన రచనలు చేసి దేశంలో ప్రసిద్ధ కవయిత్రిగా పేరు పొందిన భారత కోకిల దివంగత సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆంగ్ల భాషా దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఆమె రాసిన బ్యాంగిల్ సెల్లర్స్, పల్లకిన బీరర్స్ లాంటి కవిత్వం లోని పోయెట్రీ వినిపించి, నాటికలు, డ్యాన్సెస్, స్పీచెస్,క్విజ్ పోటీ, స్పెల్లింగ్ కంపిటేషన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆంగ్ల భాష అవసరాన్ని, దాని ప్రాముఖ్యతను అభివృద్ధికి సూచిక ఆంగ్లమని ఈరోజు ప్రపంచం ఎదుగుదలలో ఆంగ్లభాష పాత్ర ఎనలేనిదని ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత,కవిత, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, అనిల్, షాజహా, సమ్మయ్య,కిరణ్,కోటేశ్వర్లు శ్రీనివాస్,సమ్మయ్, దీపిక, మడక మధు, సుధారాణి, సరిత దేవి, లీలారాణి అజ్మత్ పాషా, రజిత, ప్రసూన,శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజల ఆశీస్సులే నా బలం

## కృతజ్ఞతలు చాటుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### సీఎం రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేసిన మంత్రి తుమ్మల



**అశ్వరావుపేట ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి ):** జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు.
గెలుపే లక్ష్యంగా ఎన్నికలలో శ్రమించిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు తుమ్మల తన అభినందనలు తెలిపారు. ప్రజాపాలనకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారని, ప్రభుత్వంపై నమ్మకం, విశ్వాసం ఉంచి ప్రజలు కాంగ్రెస్కు బ్రహ్మరథం పట్టారని మంత్రి తుమ్మలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మెజారిటీ మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల అభినందనలు తెలియజేశారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీ

# గులాబి మయం

- ఫలించిన బాల్క రాజకీయ చతురత
- కాంగ్రెస్ ను నిండా ముంచిన బడా నేతలు





**క్యాతనపల్లి/ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాల్టీలో బి ఆర్ ఎస్ తన సత్తా చాటింది.ఎన్నికలకు ముందు జరిగిన రాజకీయ పరిణామాల వల్ల కాంగ్రెస్,సి పి ఐ సీట్ల సర్దుబాటులో పొత్తు విచ్చిన్నం అవడంతో,చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సి పి ఐ పార్టీతో పొత్తు పెట్టుకున్నారు.బి ఆర్ ఎస్,సి పి ఐ కూటమి పొత్తులో భాగంగా బి ఆర్ ఎస్ 15 సీట్లలో పోటీ చేయగా,సి పి ఐ 7 స్థానాల్లో పోటీ చేసింది.నిన్న జరిగిన మున్సిపల్ కౌంటింగ్ లో 22 వార్డులలో బి ఆర్ ఎస్ – 10,సి పి ఐ– 4,కాంగ్రెస్ –7,స్వతంత్ర అభ్యర్థి –1 గెలుపొందారు. పొత్తులో భాగంగా కూటమి 14స్థానాలు గెలుపొంది క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. కాంగ్రెస్ నాయకత్వ సమన్వయ లోపం అతి విశ్వాసం వల్లే కాంగ్రెస్ ఓడిపోయిందని, పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు కాకుండా వేరే వాళ్లకు టికెట్లు కేటాయించడం వల్లే కాంగ్రెస్ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందని ఆ పార్టీలోని కొందరు సీనియర్ నాయకులు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అగ్ర నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని కొందరు కాంగ్రెస్ నాయకులు సూచిస్తురు.ఈ విజయాన్ని పురస్కరించుకొని బాల్క సుమన్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీని ఆదరించి ఓట్లు వేసి ఇంత మెజారిటీ ఇచ్చినందుకు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## లక్షెట్టిపేట మున్సిపల్ పీఠం

# కాంగ్రెస్ కైవాసం




**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):** మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ గెలిచింది. ఇక్కడ 15 వార్డులకు గాను 11 వార్డులు కాంగ్రెస్ సాధించింది. 3 వార్డులు BRS, 1 వార్డు బీజేపీ గెలిచింది. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో కాంగ్రెస్ మున్సిపల్ పీఠం కైవాసం చేసుకుంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. గెలుపొందిన కౌన్సిలర్లు వీరే.. 1వ వార్డు బుద్దె సిద్దార్థ్ (బీజేపీ), 2వ వార్డు దొంతు అంజలి నర్సయ్య (కాంగ్రెస్), 3వ వార్డు పెట్టం తిరుపతి (బీఆర్ఎస్), 4వ వార్డు మోత్కూరి రాజేశ్వరి వెంకట్ స్వామి గౌడ్(కాంగ్రెస్), 5వ వార్డు శనిగారపు చిన్నయ్య (కాంగ్రెస్), 6వ వార్డు తోట సువర్ణ (కాంగ్రెస్), 7వ వార్డు బోడ రాజేంద్ర ప్రసాద్ (కాంగ్రెస్), 8వ వార్డు రామ్ దేని జమున (బీఆర్ఎస్), 9వ వార్డు ఒడ్డెపల్లి రాజలింగు (కాంగ్రెస్), 10వ వార్డు పెండెం పద్మ రాజు (కాంగ్రెస్), 11వ వార్డు సూరం చంద్రమౌళి (కాంగ్రెస్), 12వ వార్డు పర్వీన్ సుల్తానా ఆరీఫ్ (కాంగ్రెస్), 13వ వార్డు బిరుదుల సత్యనారాయణ (కాంగ్రెస్), 14వ వార్డు మైలారపు సుధాకర్ (బీఆర్ఎస్), 15వ వార్డు గోప సుజాత రమేష్ (కాంగ్రెస్) కౌన్సిలర్లుగా విజయం సాధించారు.

## పనిచేసే నాయకుడికి ప్రజల మద్దతు



**పరకాల ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి ):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా పరకాల తొమ్మిదో వార్డ్ అభ్యర్థిగా బిజెపి బలపరిచిన బెజ్జంకి పూర్ణ చారి 361 ఓట్ల మెజారిటీతో గెలిపించిన తొమ్మిదో వార్డు ప్రజలకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు ప్రజలు ఎప్పుడు కూడా నాకు అండగా ఉన్నారని. కంటికి రెప్పలా వార్డు ప్రజలని కాపాడుకుంటానని కాలనీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని కాలనీ వాసులకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాలనీ అభివృద్ధి కోసం కృషిచేస్తానని నా మీద నమ్మకంతో రెండవ సారి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన తొమ్మిదో వార్డు ప్రజలకి ఓటర్ మహాశయులకి మరియు నా విజయం కోసం కృషి చేసిన బిజెపి సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్మూర్ మున్సిపాలిటీకి ప్రజల తీర్పు

- కాంగ్రెస్ పార్టీకి 19 స్థానాలు
- రెబల్స్ బెడదతోనే పార్టీల ఓటమి
- చైర్మన్ పీఠం ఎవరికి దక్కేను




**ఆర్మూర్, ఫిబ్రవరి 13 (వుదయం):**
ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల్లో రాజకీయ చైతన్యం చురుగ్గా ఉందని రుజువు చేశారు.అహంకారం,అసలైన వ్యక్తిత్వానికి మధ్య జరిగిన పోటీలో న్యాయ నిర్ణేతలను ప్రజలు ఖచ్చితత్వంగా తీర్పును ఇచ్చారు.పార్టీలు ఏవైనా కొత్త రాజకీయ నాయకులను పరిచయం చేసి ఎన్నుకున్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నిలబడి పోటీలోఉంటాం అనుకున్న వారికి ప్రజల ఓటు అనే వజ్రాయుధంతో ఓడించారు.
నేనంటే నేను అని ప్రచారం,డబ్బు ప్రవాహంలో మారి పంచిన అసలైన నాయకులకు ప్రజలు పట్టం కట్టారు.ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల్లో రెబల్స్ పోటీ బెడద ఎక్కువ కావడమే కొందరి ఓటమికి ప్రధాన కారణంగా తెలిసింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఆర్మూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలు కైవసం చేసుకుంది. బిజెపి ఎమ్మెల్యే ఆర్మూర్ నియోజకవర్గంలో అధికారంలో ఉన్న మున్సిపాలిటీ లో కొన్ని వార్డుల్లో అభ్యర్థులను నిల్పకపోవడంతో ప్రజలకు కొన్ని సందేహాలు నివృత్తి కాక 8 స్థానాలను గెలుచుకుంది.ఎమ్మెల్యే బలమైన అభ్యర్థులను నిలబెట్టి ఉంటే సంఖ్య రెండంకెల స్థానంలో ఉండేది.బిఆర్ఎస్ పార్టీని అసలు జీరో కే పరిమితం చేద్దామనుకున్నా,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రాజకీయ చతురత పనిచేసింది.బిఆర్ఎస్ ఉనికిని కాపాడుకునేలా 5 స్థానాలుదక్కించుకుంది.ఈసారి ఇండిపెండెంట్ అభ్యర్థులు మూడు వార్డుల్లో స్థానాలు గెలిచి ప్రజల్లో హౌరా అనిపించారు.ఎంఐఎం మళ్లీ తన సింగిల్ డిజిట్ ను తీసుకువచ్చింది. కాంగ్రెస్ పార్టీలోనే లోతుగా కొందరిని ఓడించాలన్న సంకల్పం తిరిగి వారి వైపే చూసిందన్నట్టు సమాచారం.కాంగ్రెస్ పార్టీ నుండి 17వ వార్డులో ఏబి చిన్న శ్రీదేవి పోటీలో ఉండడంతో కొందరు నాయకులు తమంత తామే చైర్మన్ పోటీ నుండి తప్పుకున్నారు.చివరి క్షణం వరకు గెలిస్తే చైర్మన్ పీఠం వారికే దక్కుతుందని పుకార్లు చక్కర్లు కొట్టాయి.అదే వార్డులో బిజెపి పార్టీ అభ్యర్థిని నిలబెట్టకపోవడం కాంగ్రెస్ పార్టీకే మరింత బలం చేకూరింది.ప్రధానంగా ఆయా వార్డులో అభ్యర్థి సరిగా ప్రచారం చేయకపోవడమే ప్రధాన కారణంగా తెలిసింది.అయినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ 17వ వార్డులో గెలుపును ఖరారు చేసి అందరిని ఆశ్చర్యపరిచింది.కనీసం కౌన్సిలర్ గా కూడా వారు పెద్ద పదవుల్లో ఉండడం ఏంటని కొందరు పెదవి విరిచారు.చైర్మన్ పీఠంలో దక్కించు కోవాలనుకున్న కందేశ్ సంగీత శ్రీనివాస్,జ్యోతి మారుతి రెడ్డి,మోత్కూరి లింగ గౌడ్ వార్డుల్లో ఓటమి చెంది వారికి నిరాశ మిగిలింది.

**చైర్మన్ పీఠం ఎవరికి దక్కేను..**
ప్రస్తుత ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలు గెల్చుకోవడంతో చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందని అంచనా వేస్తున్నారు.మహిళ జనరల్ రిజర్వేషన్ రావడంతో ఆశావాహులకు నిరాశ మిగలడం జరిగింది.అసలు కౌన్సిలర్ గా కూడా గెలుస్తామో లేదో అనుకున్న వారికి చైర్మన్ పీఠం దక్కేలా కనబడుతుంది.19వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన విజయ్ అగర్వాల్ సోదరి దియా అగర్వాల్ వార్డును గెలిచి రాష్ట్ర సలహాదారు,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కానుకగా ఇస్తామని మీడియా ముఖంగా చెప్పారు.15వ వార్డు నుండి గోనె లహరి,29వ వార్డు నుండి బట్నసే తిరుమలకు చైర్మన్ పీఠం దక్కించుకోవాలన్న ఆత్రుతతో ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి
.చైర్మన్ పీఠంలో ఉన్న వారంతా రాజకీయ అనుభవం లేని కొత్త ముఖాలు కావడమే విశేషం.

# మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి)**



కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలుపడ్డాయి. ఈ ఫలితాలలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ చెరిసగం సీట్లు గెల్చుకుంది. కాంగ్రెస్కు 22, సిపిఐకు 22 సీట్లు వచ్చాయి. బీఆర్ఎస్ 8, సిపిఎం 1, బిజెపి 1,
*ఇండిపెండెంట్ ఆరుగురు గెలిచారు.*

కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు 22 గెలవడం జరిగింది. కాంగ్రెస్ సైతం అదే సంఖ్యలో సీట్లు దక్కించుకుంది. కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ను కల్పి కార్పొరేషన్ ఏర్పాటు చేయగా 60 డివిజన్లుగా విభజించారు. సిపిఐ కాంగ్రెస్ పొత్తు ఉంటుందని మొదట్లో ప్రచారం జరిగింది. ఎన్నికల సమయం దగ్గర పడడంతో ఈ రెండు పార్టీలకు పొత్తు పొడవలేదు. దీంతో కాంగ్రెస్ సిపిఐ సింగిల్గానే ఎన్నికల్లో పోటీ చేసింది. సిపిఐ పార్టీ అభ్యర్థుల తరపున సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు ప్రచార నిర్వహించారు. వీరి ప్రచారం మూలంగా సిపిఐ 22 స్థానాలు గెలుచుకోవడం పట్ల పార్టీల్లో అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ నుండి 22 మంది అభ్యర్థులు గెలిచారు. వీరి విజయ కోసం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తీవ్ర స్థాయిలో కృషి చేశారు.

**మేయర్ పీఠం ఎవరికో...**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ పార్టీల అభ్యర్థులు చెరి సమానంగా సీట్లు గెలవడంతో మేయర్ పీఠంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్కు దక్కుతుందా..? సిపిఐ కి దక్కుతుందా..? అనే దానిపై చర్చ మొదలైంది. ఇదిలా ఉండగా ఇల్లందు అశ్వరావుపేటలో కాంగ్రెస్ హవా కొనసాగింది.
ఈ రెండు ఏరియాలో కాంగ్రెస్ చైర్మన్ పీఠాలను దక్కించుకున్నది.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

*జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి.*

**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 13, ( వుదయం ప్రతినిధి )**

పాఠశాల విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం జరిగిందనిజిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పెంచికల్ పేట మండలం చేడ్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీనివాస్ విద్యార్థినులతో అసభ్య పదజాలంతో సంభాషించి, అనుచితంగా ప్రవర్తించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేసిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ డైరెక్టర్(ట్రైబల్ వెల్ఫేర్), ఆసిఫాబాద్ డి.ఎచ్.ఇ.డబ్ల్యు. విచారణ జరుపగా విద్యార్థినుల నుంచి వచ్చిన ఫిర్యాదు నిజమని తేలడంతో సదరు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ, పోక్సో చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించడం జరిగిందని తెలిపారు. క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు/అభియోగాలకు సంబంధించిన అన్ని చర్యలను ముగించే వరకు ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఉద్యోగి సస్పెన్షన్ లో కొనసాగుతారని, ఉత్తర్వులు అమలులో ఉన్న కాలంలో సదరు ఉపాధ్యాయుడు ముందస్తు అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయం నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు.

# గెలుపొందిన అభ్యర్థులకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సన్మానం



**జిన్నారం ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి)**

గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన 14 మంది కౌన్సిలర్ అభ్యర్థులు మున్సిపల్ ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఎమ్మెల్సీ సమక్షంలో ఇండిపెండెంట్ 18వ వార్డ్ అభ్యర్థి పోతారం సతీష్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో అభ్యర్థుల సంఖ్య 15 కు చేరింది. విజయం సాధించిన అభ్యర్థులందరికీ శంబిపూర్ రాజు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. శ్రమకు తగ్గ ప్రతిఫలం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు పనిచేసిన నాయకులు కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో గులాబీ ప్రభంజనానికి ఇది నాంది అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్రెడ్డి మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు ప్రకాష్ చారి రవీందర్ సురేందర్ గౌడ్ శ్రీనివాస్ గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ ఘన విజయం



**సిద్దిపేట , ఫిబ్రవరి 13, ( వుదయం ప్రతినిధి )**



హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిజాయితీ మరియు పారదర్శకతతో కొనసాగాయి. మొత్తం 20 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, 16 స్థానాలను గెలుచుకుని ఘన విజయం సాధించింది.మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయని నాయకులు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పింఛన్ల పెంపు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని వారు తెలిపారు. ఇతర ప్రభుత్వాల్లో లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు.హుస్నాబాద్ మున్సిపాలిటీ 16వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వైద్యం కిరణ్ విజయం సాధించగా, 19వ వార్డు నుంచి బత్తుల స్వరూప రవీందర్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయంతో పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగింది.ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మాపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. వార్డులో ఉన్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం," అని వారు పేర్కొన్నారు.ఈ విజయం ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని, అభివృద్ధి దిశగా హుస్నాబాద్ పట్టణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

# నిర్మల్ పుర పోరులో కాంగ్రెస్ విజయం

**నిర్మల్ జిల్లా 13 ఫిబ్రవరి 2026 (వుదయం ప్రతినిధి)**



నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ గెలిచింది. ఇక్కడ మొత్తం 42 వార్డులకు గాను 25 వార్డులు కాంగ్రెస్ సాధించింది. 14 వార్డులు బీజేపీ, ఎంఐఎం 2, BRS 1 వార్డు గెలిచింది. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో కాంగ్రెస్ పీఠం దక్కించుకుంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఇక్కడ బీజేపీ MLA మహేశ్వర్ రెడ్డి ఎంత ప్రచారం చేసినా ఆ పార్టీని గెలిపించుకోలేకపోవడంతో స్థానికంగా జోరుగా చర్చ సాగుతోంది.

## అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో
# ముందస్తు మహాశివరాత్రి ఉత్సవాలు

**కరీంనగర్, ఫిబ్రవరి 13, (వుదయం ప్రతినిధి):**





శివుడిని ఆరాధించి, కొలిచిన వారికి అన్ని రకాలుగా మేలు జరగడమే కాకుండా చేసేటువంటి కార్యకలాపాలలో విజయం వరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన ముందస్తు మహాశివరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై పరమశివునికి ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకానికి అధిపతి అయిన ఆ పరమశివుని ఆరాధించిన వారికి సకలశుభాలతో పాటు ఆయురారోగ్యాలు తప్పనిసరిగా సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా తెలుస్తున్నదన్నారు.ఏమీ ఆశించని ఆ మహాదేవున్ని నిత్యం కొలిచిన వారికి ఎన్నో లాభాలు చేకూరడమే కాకుండా చేసేటటువంటి ప్రతి కార్యంలో విజయం వరిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు.మన వేదాలలో శివరాత్రికి ప్రత్యేకత ఉన్నదని మరియు ఈ రోజున జాగరణ చేసిన వారికి పుణ్యఫలాలు దక్కుతాయని వారు చెప్పారు.
చాలా పవిత్రమైన పండుగ అయిన ఇది ఫాల్గుణ మాసంలో కృష్ణపక్ష చతుర్దశిని మహాశివరాత్రిగా జరుపుకుంటారని పరమశివుడు లింగాకారంలో ఉద్భవించినటువంటి రోజు శివరాత్రిగా పిలుస్తారని ప్రధానంగా శివపార్వతుల వివాహ దినంగా సైతం దీన్ని పరిగణిస్తారని వారు చెప్పారు.భక్తుల రోజంతా ఉపవాసం ఉంటారని, రాత్రంతా జాగరణ చేస్తారని ఎన్నో రకాలు శివుని సంబంధించినటువంటి పూజా కార్యక్రమాలు చేసి వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి ఆ స్వామి వారి యొక్క ఆశీస్సులు పొందుతారని వారు గుర్తు చేశారు.శివుడు తాండవం చేసిన రోజును శివరాత్రిగా పిలుస్తారని ఈ పర్వదినాన్ని పరమేశ్వరుడు ఉద్భవించాడని వారు చెప్పారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పళ్ళు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా శివ తాండవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాఠశాల , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గడ్డపోతారం మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ కైవసం
## ఫలితాల్లో కారు జోరు, చతికిల పడ్డ చేయి

**గడ్డపోతారం , ఫిబ్రవరి 13, ( వుదయం ప్రతినిధి )**



మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెల్లడించారు. మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల అధికారులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సజావుగా ముగించారు. మొత్తం 18 వార్డులకు గాను 18 టేబుల్స్ వేసి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఫలితాల్లో టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించింది. ఫలితాల్లో 14 బి ఆర్ ఎస్ కైవసం చేసుకోగా, 3 కాంగ్రెస్, 1 ఇండిపెండెంట్ లు కైవసం చేసుకున్నారు. ఫలితాలను గులాబీ పార్టీ ఆదిత్యాన్ని చాటింది. విజయం సాధించిన అభ్యర్థులకు కమిషనర్ ఎన్నికల అధికారుల సమక్షంలో ధ్రువీకరణ పత్రాలను అందించారు.
కౌన్సిలర్ గా విజయం సాధించిన 18 మంది అభ్యర్థులు వీరే...
1వ వార్డు. కాంగ్రెస్ బాలు గారి మాధవి శ్రీనివాస్
2వ వార్డు భాగ్యలక్ష్మి కొండకళ్ళ బీఆర్ఎస్ 3వ వార్డు. మద్దూరి మమతా పెంటేష్ బీఆర్ఎస్4 వ వార్డు మద్దూరి కార్తీక్ బీఆర్ఎస్ 5 వ వార్డు. బీఆర్ఎస్ గద్దె సుష్మ గణేష్6వ వార్డు బీఆర్ఎస్ స్వప్న కుమార్ యాదవ్7వ వార్డు కాంగ్రెస్ రాయిసాబేగం కాజిపల్లి8 వ వార్డు బీఆర్ఎస్ అరికెల సంధ్య సురేష్ 9వ వార్డు. బీఆర్ఎస్ ఆకుల మత నవీన్ 10వ వార్డు. బీఆర్ఎస్ లక్ష్మణ గౌని మహేందర్ గౌడ్11వ వార్డు. బీర్ఎస్ జలగారి మల్లేశం12వ వార్డు. . బీఆర్ఎస్ కూర్ స్వాతి గణేష్ సింగ్ 13వ వార్డు బీఆర్ఎస్ కూతడి నవీన్ 14వ వార్డు. నిరుడి ప్రభావతి శ్రీనివాస్ బీఆర్ఎస్ 15వ వార్డు. ఇంద్రసేన కాంగ్రెస్16వ వార్డు బీఆర్ఎస్ ఎర్రోళ్ల అశోక్17వ వార్డు బీఆర్ఎస్ కుమ్మరి కృష్ణ 18 వ వార్డు. ఉంగరం గుర్తు పోతారం సతీష్ విజయం సాధించి కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. ఈనెల 16 తేదీ మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నికల సహాయ అధికారి గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరేస్తున్నాం

**సంగారెడ్డి \ పటాన్చెరు, :ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మార్గదర్శకత్వంలో .. మాజీ మంత్రివర్యులు కేటీఆర్, హరీష్ రావుల నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగురవేసి.. కెసిఆర్ గారికి గిఫ్టుగా అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో.. నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీల లో బిఆర్ఎస్ నుండి బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపు లో కౌన్సిలర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు నిర్దేశించిన సమయంలో గా హాల్ లోకి వెళ్లాలని సూచించారు. కౌంటింగ్ జరిగే సమయంలో ప్రతి ఓటును నిశితంగా పరిశీలించాలని.. ఏదైనా సందేహం అనిపిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని తెలిపారు. గెలుపు ధ్రువీకరణ పత్రం అందించే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధిష్ఠానం సూచనలకు అనుగుణంగా గెలిచిన అభ్యర్థులందరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపులకు చేరుకోవాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో లోను కాకూడదని.. అధిష్ఠాన నిర్ణయాన్ని ఉల్లంఘిస్తే పదవి కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి మున్సిపల్ పరిధిలోని సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభ్యర్థులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. బూటకపు హామీలు. మోసపూరిత ప్రకటనలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో పాటు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధి సంక్షేమాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. ప్రజలు తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని.. ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ మాణిక్యం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ యాదవ్, సపాన దేవ్, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. కుమార్ గౌడ్. వెంకటేష్, అంజయ్యయాదవ్,దేవానందం,తుమ్మల పాండురంగ రెడ్డి, యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, సుధాకర్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, నరసింహ గౌడ్, పృథ్వీరాజ్, లియకత్, హమీద్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ

**మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి)**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, అలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ నిర్మల కాంతి వెస్లీ తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్స్లను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బ్యాలెట్ లెక్కింపు నిర్వహించడం జరిగిందన్నారు.
ఆలియాబాదు మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 8 ), బిఆర్ ఎస్ ( 7 ), బిజెపి ( 3 ), బిఎస్పి ( 1 ), స్వతంత్ర అభ్యర్థి ఒకరు, మూడుచింతల పల్లి మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 9 ), బిఆర్ ఎస్ ( 14 ), బిజెపి ( 1 ), ఎల్లంపేట మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 8 ), బిఆర్ ఎస్ (12 ), బిజెపి ( 4 ), అభ్యర్థులుగా గెలుపొందారు. వారందరికి సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

# జిన్నారంలో హంగు ఫలితాలు
## రసవత్తరంగా మారిన రాజకీయం






**జిన్నారం ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి**

జిన్నారం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఎన్నికల అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా జిన్నారం మున్సిపల్ శివారులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించారు. మొదటి రౌండ్లో 14 టేబుల్ లపై, రెండో రౌండ్లో 6 టేబుల్ పై లెక్కింపు ప్రక్రియను ఆర్వోల సమక్షంలో సిబ్బంది చేపట్టారు. ఫలితాల్లో ప్రధాన పార్టీల మధ్య ఓరాహోరీగా సాగింది. ఫలితాలు వెల్లడించిన అనంతరం అభ్యర్థులకు కమిషనర్ ఆర్వోల చేతులమీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ 8, కాంగ్రెస్ 6, బిజెపి 4, ఇండిపెండెంట్ 2 స్థానాల్లో విజయం సాధించారు. పూర్తిగా వెలువడిన ఫలితాలు మ్యాజిక్ నెంబర్ కు అందుకోకపోవడంతో హంగ్ ఏర్పడింది. దీంతో ఇండిపెండెంట్ లు కీలకంగా మారనున్నారు. ప్రధాన పార్టీలు మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మరి ఎవరి ఫలితాలు ఎంతవరకు వరిస్తాయో వేచి చూడాలి.

*కౌన్సిలర్ గా గెలుపొందిన విజేతలు :*

1 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మానస రఘు
2 వార్డులో బిజెపి అభ్యర్థి ప్రతాప్ రెడ్డి
3 వార్డులో బీఆర్ఎస్ ఆశా దేవి శంకరప్ప
4 వార్డులో బిజెపి అభ్యర్థి బురెడ్డి గారి స్వప్న రాజేందర్ రెడ్డి
5 వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి శిల్పా నాగరాజ్
6 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి జనార్దన్
7 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వడ్డే కృష్ణ
8 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వడ్డే లక్ష్మీ కృష్ణ
9 వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి వుణ్యాల శ్రీలత
10 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి పూజారి ప్రమోద రాజు
11 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి బేల కృష్ణ
12 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ నాయక్
13 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పర్వతాలు యాదవ్
14 వార్డులో బిజెపి అభ్యర్థి కుమార స్వామి
15 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి
16 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి
17 వార్డులో బి.ఆర్.ఎస్ అభ్యర్థి బత్తుల మహేష్
18 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రవల్లి దినా ప్రవీణ్
19 వార్డులో బిజెపి అభ్యర్థి బేగరీ వెంకటేష్
20 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ఆది గీతా రామకృష్ణ
ఈ నెల 16వ తేదీన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# చక్కని ఆరోగ్యం

## పాలతో వీటిని కలుపుకొని తాగితే ప్రయోజనాలు మెండు..

పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12, పొటాషియం, భాస్వరం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనకు శక్తిని అందించేందుకు దోహదపడుతాయి. అయితే పాలలో కొన్ని పదార్థా లను కలిపి



తీసు కోవడం వల్ల రు రెట్టింపు శక్తిని పొందవచ్చు. జిమ్‌కు వెళ్లే వాళ్లు శక్తినికి పెంచుకోవాలను కునే వారికి ఇది ఉత్తమం ఉండొచ్చు. కాబట్టి పాలలో కలపుకొని తీసుకోవాల్సి ఆహారాలు ఏవో తెలుసుకుం దాం పదండి. పాలు మన రోజువారీ ఆహారంలో కీలక పాత్రను పోషిస్తాయి. టీ, కాఫీ లేదా ఇతర పదార్థాల రూపంలో రోజూ ఏదో విధంగా మనం వీటిని తీసుకుం టూనే ఉంటాం. ఇందులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, బి12, పొటాషియం, భాస్వరం వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, ప్రతి రోజూ పాలు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించ డమే కాకుండా, ఎముకలు, కండరాలు బలపడతాయి. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలు తాగడం వల్ల హాయిగా నిద్ర పట్టవచ్చు. కానీ సాదా పాలు తాగే బదులు, దానికి కొన్ని సహజ పదార్థాలు జోడించడం వల్ల పాల పోషక విలువలు రెట్టింపు అవుతాయి.

పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది, ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. పాలలోని కొవ్వు పదార్థం శరీరం ఈ కర్కుమిన్‌ను సులభంగా గ్రహించడంలో సహాయపడు తుంది. ఒక గ్లాసు పాలలో ఒక చెంచా పసుపు వేసి మరిగించి తాగడం ద్వారా శరీర రోగనిరోధక శక్తి పెరు గుతుంది. అలాగే వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడానికి ఇది ఒక అద్భుతమైన నివారణ. పాలలో చిటికెడు దాల్చిన చెక్క పొడిని కలుపుకోవడం వల్ల పాల రుచి పెరగడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది. దాల్చిన చెక్క శరీరంలో మంటను తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరు గుపరుస్తుంది. ముఖ్యంగా, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియం త్రించడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది, తద్వారా పాలలోని కేలరీలు కొవ్వుగా నిల్వ కాకుండా శక్తిగా మారుతాయి. సాధారణంగా చాలా మంది రుచి కోసం పాలలో చక్కెర కలిపుకొని తాగుతారు. కానీ చక్కెర ఆరోగ్యానికి హానికరం, కాబట్టి దానికి బదులుగా తేనె వాడటం మంచిది. స్వచ్ఛమైన తేనెలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. తేనెను పాలతో కలిపి తాగ డం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది.శరీరానికి అంతర్గత బలాన్ని ఇస్తుంది. ఇది సహజమైన తీపి పదార్థం, ఎటు వంటి దుష్ప్రభావాలు లేకుండా పాల రుచిని పెంచు తుంది. చియా గింజలు చూడ్డానికి చిన్నగా ఉన్నప్పటికీ వాటి ప్రయోజనాలు మాత్రం అపారమైనవి. వాటిలో ఫైబర్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటా యి. పాలతో కలిపి వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వాటిలో ఉండే ఫైబర్ కంటెంట్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది, ఇది ఎక్కువ తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి చియా గింజలను పాలతో కలిపి తీసుకోవడం ఒక అద్భుతమైన ఎంపిక. పాలలో ఒక చెంచా బాదం వెన్న కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి మంచి ప్రోటీన్, ఆరో గ్యకరమైన కొవ్వులు లభిస్తాయి. ఇది పాలను చిక్కగా చేస్తుంది, ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. బాదం వెన్నలోని పోషకాలు పాలలోని చక్కెర శాతం నెమ్మదిగా రక్తంలోకి విడుదలయ్యేలా చూస్తాయి. ఇది తరచుగా అలసటను నివారిస్తుం.అలాగే రోజంతా రు ఉత్సాహంగా ఉండటానికి సహాయపడుతుంది.

## మెంతులతో ఆరోగ్య సమస్యలకు చెక్



శరీరానికి అవసరమైన మెగ్నీషియం, ఐరన్, ఫైబర్ వంటి పోషకాలు లోపిస్తే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతా యని నిపుణులు చెబుతున్నారు. మందులు వాడకుండానే సహ జంగా ఈ లోపాలను తగ్గించుకు నేందుకు మెంతులు ఉపయోగక రమని వైద్యులు తెలిపారు. మెంతులను నానబెట్టి తాగడం, ఇంగువ, ఖర్జూరంతో కలిపి తీసు కోవడం వల్ల జీర్ణ సమస్యలు, పీరియడ్స్ నొప్పులు తగ్గడంతో పాటు చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. డయాబెటిస్‌కు మెంతి పొడిని తరచుగా ఆహార నిర్వహణలో భాగంగా సిఫార్సు చేస్తారు. మెంతులు కార్బోహైడ్రేట్ శోషణను నెమ్మది స్తాయి మరియు ఇన్సులిన్ సెన్సి టివిటీని మెరు గుపరుస్తాయి. మెంతి గింజల ను క్రమం తప్పకుండా ఉప యోగించడం వల్ల వైద్య మార్గదర్శక త్వంలో తీసుకుంటే ప్రీడయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనం చేకూరుతుంది.

## తిందామా.. ఆకు కూరలు

పచ్చదనంతో నిండిన ఆకుకూరల్లో పోషకాలు ఎక్కువ. ఇవి రోగనిరోధకశక్తిని మెరు గు పరుస్తాయనీ మనకు తెలుసు. కానీ, కొన్ని ఆకుకూరలను ఉడికించి తినడం వల్ల వాటి పోషక విలువలు రెట్టింపు అవుతాయి అంటున్నారు నిపుణులు. అవేం టంటే.. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాల్షియం, ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలను శరీరం గ్రహించకుండా అడ్డుకునే ఆస్కారం ఉంది. పాలకూరను ఉడికిస్తే దీనిలోని ఆమ్ల శాతం తగ్గి పోషకాలు అందడంతో పాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలా అని ఎక్కువ సమయం ఉడికించ డం కూడా మంచిది కాదు. విటమిన్ ఎ, సి, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉండే మునగాకు ఉడికించి తింటే అందులో పోషకాలు పెరుగు



తాయి. ఇవి శరీరంలో వాపు, మంటలను తగ్గిస్తాయి. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. యాంటీఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గిస్తాయి. కెలోరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉండే బచ్చలిని ఉడికించి తినడం మేలు. ఇలా చేయడంవల్ల దానిలో బీటా కెరోటిన్, మెగ్నీషియం స్థాయిలు పెరుగుతాయి. అంతేకాదు, దీన్నుంచి లభించే విటమిన్ ఎ, సి, కాల్షియం, పొటాషియం వంటి పోషకాలు శరీరానికి సమపాళ్లలో అందు తాయి. అయితే కొన్ని ఆకుకూరల్ని మాత్రం సన్నని సెగ మీద కొంచెం నూనెతో వేయించడం వల్ల పోషకాలు పెరుగుతాయి. వాటిలో తోటకూర ఒకటి. దీన్ని వేయించడం వల్ల ఫోలేట్, విట మిన్ సి పెరిగి రోగనిరోధకశక్తిని పెంచుతా యి. మెంతికూరను వేయిస్తే పాలీఫి నాల్స్ పెరిగి జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని కాపాడ తాయి.

## రక్తహీనతకు ఈ లడ్డూ తినండి..

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అందుకే ఆరోగ్యంగా ఉండాలి అంటే తప్పకుండా మంచి ఆహారం తీసుకోవాలి. అయితే ఈ మధ్యకాలంలో చాలా మంది రక్తహీనత, ఎముకల బలహీనతతో బాధపడు తున్నారు. అలాంటి వారు మంచి ఐరన్, ఫైబర్ ఉండే సజ్జల లడ్డు రోజుకు ఒకటి తిన్నారంటే, ఎలాంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. మరి దీనిని ఇంట్లోనే ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం.



కావాల్సిన పదార్థాలు : సజ్జలు అర కిలో, బెల్లం 500 గ్రాములు, నెయ్యి 10 టీస్పూన్స్, తెల్ల నువ్వులు, వేరుశనగలు 100 గ్రాములు, బాదం 75 గ్రాములు, ఎండు ద్రాక్ష 25 గ్రాములు, ఏలకుల పొడి వన్ టీ స్పూన్, శొంఠి పొడి పావు టీస్పూన్, ఉప్పు చిటికెడు. తయారీ విధానం : ముందుగా స్టవ్ వెలిగించి, దానిపై పాన్ పెట్టుకొని సజ్జలను వేయించుకో వాలి. అవి వేగిన తర్వాత పది నిమిషాలు పక్కన పెట్టుకో వాలి. చల్లారిన తర్వాత మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు సజ్జల పిండి రెడీ అయిపోయింది. ఇప్పుడు మరో పాన్ తీసుకొని అందులో కొంచె నెయ్యి వేసి, తెల్ల నువ్వులు, వేరుశనగ పప్పులు, బాదం, ఎండు ద్రాక్ష వేసి దోరగా వేయించుకోవాలి. తర్వాత వీటిని పక్కన పెట్టి, అదే పాన్‌లో మరో టీ స్పూన్ నెయ్యి వేసి, మనం మిక్సీ పట్టుకున్న పిండిని దోర దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు వేయించిన నువ్వులు, పల్లీలు, బాదం అన్నింటినీ మిక్సీలో వేసి గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఈ పొడిని పక్కన పెట్టుకొని, ఒక పెద్ద బౌల్ తీసి, అందులో మనం వేయించి పక్కన పెట్టుకున్న సజ్జల పిండిని, మిక్సీ పట్టిన వేరుశ నగ, నువ్వుల మిశ్రమాన్ని వేసి, కొంచెం ఉప్పు వేసి, మంచిగా కలుపుకోవాలి. ఇప్పుడు బెల్లం పాకం ప్రిపేర్ చేసుకోవాలి. స్టవ్ ఆన్ చేసి, అందులో అర కప్పు నీళ్లు పోసి, అవి మరిగిన తర్వాత బెల్లం వేసి, పాకం వచ్చే వరకు మరిగించుకోవాలి. పాకం వచ్చిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, కొంచెం చల్లారిన తర్వాత అందులో సజ్జల పిండిని వేసి మంచిగా ఉండలు లేకుండా కలుపుకోవాలి.దీని తర్వాత చేతికి నెయ్యిని రాసుకొని, సజ్జల పిండిని చిన్నగా లడ్డూల మాదిరి చుట్టకోవాలి. అంతే ఆరోగ్యాన్ని ఇచ్చే టేస్టీ టేస్టీ సజ్జల లడ్డూలు రెడీ. మరి రు కూడా ఇంటిలో ప్రిపేర్ చేయండి

## చిన్న మార్పుతో లాభాలెన్నో!

'అబ్బా... కూరలో అసలు ఉప్పే లేదు... ఎలా తినాలి?' కుటుంబ సభ్యుల నుంచి ప్రతి ఇల్లాలికీ ఏదో ఒక సందర్భంలో ఎదు రయ్యే సమస్యే. కానీ ఆ విషయాన్ని తేలికగా తీసుకుని, ప్రతిరోజూ అదే పద్ధతిని పాటించండి. కొంతకాలానికి ఇంటిల్లి



పాదికీ ఉప్పు తక్కువగా తినడం అలవాటవుతుంది. బీపీ, హృద్రో గ సమస్యలూ తగ్గుతాయి అంటున్నారు నిపుణులు. అవునండీ, ఈ విషయాన్ని ఫ్రాన్స్, లండన్ పరిశోధకులు ప్రయోగపూర్వకంగా పరిశీలించి మరీ చెబుతున్నారు. అక్కడ రోజువారీ తినే బ్రెడ్, ప్యాకేజ్డ్ ఆహారాల్లో సోడియం శాతాన్ని తగ్గించడం వల్ల హృద్రోగాలు, పక్షవాత సమస్యలు గణనీయం గా తగ్గించవచ్చు అంటున్నారు. ఫ్రాన్స్‌లో ఇప్పటికే బ్రెడ్‌లో కొంతమేర ఉప్పు తగ్గించారట. దీనివల్ల అక్కడి ప్రజలు రోజు వారీ తీసుకునే సోడియంలో 0.35 గ్రా. తగ్గుతుందనీ, ఈ చిన్న మార్పు వాళ్ల ఆరోగ్యంలో అనేక మార్పుల్ని తీసుకొస్తుందనీ విశ్లేషిస్తున్నారు. అధిక సోడియం వల్ల ఒక్క బీపీ పెరగడమే కాదు... గుండెజబ్బులు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధు లు, మతిమరుపు... ఇలా ఎన్నో సమస్యలు పెరుగు తాయి. అందుకే పెద్దవాళ్ల రోజువారీ ఆహారంలో 2 వేల మి.గ్రా. కన్నా తక్కువ సోడియం ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. అదే బీపీ ఎక్కువగా ఉన్నవాళ్లయితే 1500 మి.గ్రా. కన్నా ఎక్కువ సోడియం వద్దని హెచ్చరిస్తోంది. కాబట్టి కూరలో ఉప్పు తక్కువైందని ఇంట్లోవాళ్లు సణిగినా పెద్దగా పట్టించుకోకండి. కాస్త తగ్గించి వేయడం వల్ల క్రమంగా తక్కువ తినడం అలవాటవు తుంది. ఆరోగ్య సమస్యలూ తగ్గుతాయ న్నది మర్చిపోకండి.

## రెట్రో వాక్ చేయండి...

ఆరోగ్యంగా ఉండాలన్నా, అందంగా కనిపించాలన్నా వ్యాయామం తప్పనిసరి. ఇందుకోసం మహిళలు సులువుగా ఎంచుకునే మార్గం నడక. అయితే, ఈసారి ముం దుకు కాకుండా వెనక్కి అడుగులేసి చూడండి. ఎందుకంటే దీనివల్ల బోలెడు ప్రయోజనాలున్నాయని ఆరోగ్య నిపుణులు చెప్పడంతో యువతరం ఈ రెట్రోవాక్‌ని అనుసరిస్తోంది. ఈ నడక వల్ల శరీరానికీ, మెదడుకీ మధ్య సమన్వయం పెరుగుతుంది. కండరాల కదలిక మరింత మెరుగ్గా ఉంటుంది. అంతేకాదు, దీనివల్ల కీళ్లపై ఒత్తిడీ తగ్గు తుందట. ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కెలోరీలూ ఎక్కువగానే కరు గుతాయి కాబట్టి బరువూ అదుపులో ఉంటుంది. మాన సికంగానూ చురుగ్గా ఉంటా రు. అయితే, దీన్ని ఎక్కడప డితే అక్కడ చేయొద్దు. సురక్షి తమైన బహిరంగ ప్రదేశాల్లో నెమ్మదిగా చేయండి. చిన్న చిన్న సెషన్లుగా ఓ పదినిమి షాలు చేస్తే చాలు.



## నెలసరిలో జ్వరమా?

నెలసరిలో కడుపు నొప్పి, నడుం నొప్పి.. వంటివి సహజమే! అయితే కొంతమం దిలో ఈ సమయంలో జ్వరం, ఫ్లూ తాలూకు లక్షణాలు కూడా కనిపిస్తుం టాయి. రుతుచక్రంలో లేదంటే నెలసరి రావడానికి కొన్ని రోజుల ముందు నుంచే తలెత్తే ఈ సమస్యల్ని 'పిరియడ్ ఫ్లూ'గా పేర్కొంటున్నారు నిపుణులు. దీన్నుంచి ఉపశమనం పొందడానికి వారందిస్తున్న సలహాలేమిటో చూద్దాం రండి.. అలసట-నీరసం, వికారం-వాంతులు, జలుబు-దగ్గు.. జ్వరంతో బాధపడు తున్న వారిలో



ఇలాంటి లక్షణాలు కనిపించడం సహజమే! అయితే ఇవే లక్షణాలు కొంతమందిలో నెలసరి సమయంలోనూ కనిపిస్తుం టాయి. 'పిరియడ్ ఫ్లూ'గా పిలిచే ఈ పరిస్థితి కొంతమందిలో రుతుచక్రం ప్రారంభమయ్యాక, మరికొంతమందిలో నెలసరికి కొన్ని రోజుల ముందు నుంచే కనిపిస్తుందట. 'పీఎంఎస్ (ప్రి-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్)'లో ఇదీ ఓ భాగమే అంటున్నారు నిపుణులు. అయితే ఈ సమయంలో శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో జరిగే మార్పుల వల్లే ఈ లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు. రుతుచక్రాన్ని బట్టి వారం లేదా రెండుమూడు రోజుల ముందు నుంచే పిరియడ్ ఫ్లూ లక్షణాలు కనిపిస్తా యంటున్నారు నిపుణులు. వీటిలోనూ ముఖ్యంగా వికారం, విరేచనాలు, మలబ ద్ధకం, అలసట, తలనొప్పి, శారీరక నొప్పులు తీవ్రంగా ఉండడం, కడుపుబ్బరం, నడుంనొప్పి.. వంటి లక్షణాల్ని గమనించచ్చంటున్నారు. అయితే ఈ పిరియడ్ ఫ్లూ లక్షణాలు అందరిలో ఒకేలా ఉండవని, వాళ్ల శరీర తత్వాన్ని బట్టి వేర్వేరు లక్షణాలు కనిపించే అవకాశం కూడా ఉందంటున్నారు నిపుణులు. అయితే ఈ పిరియడ్ ఫ్లూ లక్షణాల నుంచి ఉపశమనం పొందాలంటే కొన్ని చిట్కాలు పాటించడం మేలంటున్నారు. శారీరక నొప్పులు వేధిస్తుంటే.. హాట్‌ప్యాక్, ఐస్‌ప్యాక్ వంటివి ఉపయోగించి ఉపశమనం పొందచ్చు. శరీరం డీహైడ్రేట్ కాకుండా చూసుకో వాలి. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలోని మలినాలు, టాక్సిన్లు బయటికి వెళ్లిపోయి కడుపుబ్బరం, వాపు.. వంటి లక్షణాలు దూరమ వుతాయి. ఈ సమయంలో శరీ రానికి ఎంత విశ్రాంతినిస్తే తిరిగి అంత పునరుత్తేజితం కావచ్చం టున్నారు నిపుణులు. నడక, యోగా, ధ్యానం.. వంటి తేలి కపాటి వ్యాయామాలు శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరిచి శక్తిని అందిస్తాయి. అలాగే మానసిక ప్రశాంత తనూ చేకూర్చు తాయి. కొన్ని రకాల ఆహార పదార్థాలు కూడా పిరియడ్ ఫ్లూ లక్షణాల నుంచి ఉపశ మనం కలిగిస్తాయంటున్నారు నిపుణులు. ఈ సమయంలో క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల మూడ్‌స్వింగ్స్ నుంచి బయటపడచ్చని చెబుతున్నారు. అలాగే కెఫీన్, ఫ్రైడ్ ఫుడ్స్, మసాలాలకు దూరంగా ఉండడమూ ముఖ్యమే అంటున్నారు. నెలసరి నొప్పుల మాదిరిగానే పిరియడ్ ఫ్లూ లక్షణాలు కూడా రుతుచ క్రంలో సహజంగానే తలెత్తుతాయి. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. వీటి నుంచి ఉపశమనం కలగకపోయినా, లక్షణాలు తీవ్రంగా ఉన్నా.. వైద్యుల్ని సంప్రదించడం తప్పనిసరి. తద్వారా ఇతర అనారోగ్యాలేవైనా ఉన్నాయేమో గుర్తించి.. సరైన సమయంలో సరైన చికిత్స తీసుకోగలుగుతారు.

## పిల్లలు ఎత్తు పెరగాలంటే..!

'పిల్లలు ఎత్తు పెరగాలి.. ఎత్తుకు తగ్గ బరువుండాలి..' అని తల్లిదం డ్రులు కోరుకోవడం సహజం. అయితే కొంతమంది చిన్నారుల్లో పెరుగుదల మందకొడిగా సాగడం, ఒక వయసొచ్చాక ఆగిపోవడం వల్ల సరైన ఎత్తు పెరగక పొట్టిగా కనిపి స్తుంటారు. తల్లిదండ్రుల జీన్స్ ఒక్కటే దీనికి కారణం అనుకుంటే పొరపాటే! ఎందుకంటే పోషకాహార లోపం, శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, వారుండే వాతా వరణం.. వంటివీ చిన్నారుల ఎత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పిల్లలు ఎత్తు పెరగడానికి కొన్ని వ్యాయామాలు దోహదం చేస్తాయంటున్నారు. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడానికి సులభంగా ఉండడంతో పాటు, పిల్లల ఎత్తును పెంచడంలో ఎంతో ప్రభావ వంతంగా పని చేస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో నిటారుగా నిల్చొని కిందికి వంగుతూ కాలి వేళ్లను అందుకోవడం, కూర్చొని కాళ్లు ముందుకు చాపి చేతి వేళ్లతో కాళ్లను అందుకోవడం, శరీర పైభాగాన్ని ఇరువైపులా వంచుతూ చేసే వ్యాయామాలు.. ఇలాంటి వర్కవుట్లు వెన్నెముకకు ఫ్లెక్సి బులిటీని అందిస్తాయి. అది సులభంగా సాగేలా చేస్తాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం సులువవుతుందంటున్నారు నిపుణులు. పిల్లలు ఎత్తు పెరగడానికి చాలామంది నిపుణులు సూచించే వ్యాయామాలివి. బార్ హ్యాంగింగ్స్, హ్యాంగింగ్ రాడ్, పులప్స్, చిన్-అప్స్.. వంటి ఎక్సర్‌సైజెస్ వెన్నెముకను సులభంగా సాగేలా చేస్తాయి. తద్వారా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగచ్చు. అలాగే ఈ వ్యాయామాలు వెన్ను, భుజాల కండరాలకు దృఢత్వాన్ని అందించి ఫిట్‌గా మార్చుతాయి. కొన్ని రకాల యోగాసనాలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాదు.. పిల్లలు ఎత్తు పెరగడానికీ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరమంతటికీ చక్కటి వ్యాయామం అందుతుంది. అలాగే భుజాలు, వీపు, కాళ్లలోని కండరాలను బలంగా మార్చి సులభంగా సాగేలా చేస్తాయి. ఇక చక్రాసనం వల్ల భుజాలు, పాదాలపై ఒత్తిడి పడుతుంది. తద్వారా అక్కడి కండరాలు దృఢమవడంతో పాటు సాగుతాయి. ఫలితంగా ఎత్తు పెరిగే ప్రక్రియ వేగవంతమవు తుంది. స్కిప్పింగ్ ఆడడమంటే ఆడపిల్లలకు భలే సరదా. ఎంతో సరదాగా చేసే ఈ వ్యాయామం వారి శరీరానికి దృఢత్వాన్ని అందించడమే కాదు.. గుండె ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది. అలాగే ఈ వర్కవుట్‌లో భాగంగా ఎగిరి దూకే క్రమంలో వెన్నెముక, భుజాలు, కాళ్లలోని కండరాలు ఫ్లెక్సిబుల్‌గా మారతాయి.. సులభంగా సాగేలా తయారవు తాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం ఈజీ అవుతుంది. విటమిన్ 'డి' సైతం చిన్నారులు ఎత్తు పెరిగేందుకు ప్రేరేపి స్తుందంటున్నారు నిపుణులు. ఇది కండరాలు, ఎముకల సామర్థ్యం పెరిగేలా చేసి.. పరోక్షంగా ఎత్తు పెరగడానికి సహకరి స్తుంది. ఇందుకోసం రోజూ కాసేపు చిన్నారుల్ని ఎండలో ఆడుకునేలా ప్రోత్సహించడం.. చేపలు, పుట్టగొడు గులు, గుడ్లు.. వంటి విటమిన్ 'డి' అధికంగా లభించే ఆహార పదార్థాలు వారి డైట్‌లో భాగం చేయడం మంచిది.



## రోజూ వాడే ఉప్పు గురించి తెలుసా!

స్వచ్ఛమైన ఉప్పుకు గడువు తేదీ ఉండదు, కానీ ప్యాకెట్లపై కనిపించే తేదీ అయోడిన్, యాంటీ-కేకింగ్ ఏజెంట్ల ప్రభావం తగ్గడాన్ని సూచిస్తుంది. తేమ, గాలి తగలడం వల్ల అయోడిన్ పోషక విలువ క్షీణిస్తుంది, ఉప్పు ముద్దలుగా మారుతుంది. గడువు ముగిసినా, సరిగ్గా నిల్వ చేస్తే ఉప్పు సురక్షితమే; దాని పోషక విలువ మాత్రమే తగ్గుతుంది. గాలి చొరబడని కంసర్లలో నిల్వ చేయడం ఉత్తమం. వంటగదిలో అతి ముఖ్యమైన పదార్థం ఏది అంటే.. అందరూ ఠక్కున చెప్పే సమాధానం ఉప్పు అని. ఎందుకంటే? ఉప్పు లేకుండా ఏ వంటకం రుచిక రంగా ఉండదు. కూర ఎంత మంచిదైనా చిటికెడు ఉప్పు లేకపోతే, ఆహారం తిన కూడనిదిగా ఉంటుంది. అందుకే ఉప్పు లేని కూర వృధా అనే సామెత ఉంది. రుచిలో మాత్రమే కాకుండా ఆహారాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచడంలో కూడా ఉప్పు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, మనం ప్రతిరోజూ ఉపయోగించే ఈ ఉప్పుకు గడువు తేదీ ఉంటుందా..? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. మార్కెట్‌లో లభించే ఉప్పు ప్యాకెట్లపై గడువు తేదీని చూసి చాలా మంది అయోమయానికి గురవుతారు. నిజానికి స్వచ్ఛమైన ఉప్పు అంటే సోడియం క్లోరైడ్. ఇది ప్రకృతిలో త్వరగా చెడిపోదు. ఉప్పు తేమను ఆకర్షిస్తుంది. ఇది బ్యాక్టీరియా, సూక్ష్మజీవుల పెరుగుద లను తగ్గిస్తుంది. అయితే, మనం ఉప యోగించే టేబుల్ సాల్ట్ కేవలం ఉప్పు మాత్రమే కాదు. దానిలో అయోడిన్ కూడా కలుపుతారు. శరీరానికి అవసరమైన అయోడిన్‌ను అందించ డానికి ఈ పద్ధతిని అవ లంబిస్తారు. కాలక్ర మేణా గాలి, వెలుతురు తగిలితే, అయోడిన్



కంటెంట్ తగ్గుతుంది. అందుకే తయారీదారులు ప్యాకెట్‌పై గడువు తేదీని సూచిస్తారు. దీని అర్థం ఉప్పు చెడిపోతుందని కాదు, కానీ, దాని పోషక విలువ తగ్గుముఖం పడుతుందని మాత్రమే సూచిస్తుంది. మరో కారణం కూడా ఉంది. ఉప్పు గాలి నుండి తేమను త్వరగా ఆకర్షిస్తుంది. దీనివల్ల అది గట్టిపడి రాతి ముక్కలుగా మారుతుంది. ఈ సమస్యను నివారించడానికి, యాంటీ-కేకింగ్ ఏజెంట్లు అనే పదార్థాలు కలిపి తయారు చేస్తారు. కొంతకాలం తర్వాత ఇవి వాటి ప్రభావాన్ని కోల్పోతాయి. అప్పుడు ఉప్పు ముద్దలుగా మారుతుంది. ఇది కేవలం నాణ్యత, వాడుకలో సౌలభ్యం విషయం మాత్రమే. కాబట్టి, గడువు ముగిసిన ఉప్పు దొరికితే, దానిని వెంటనే పారవేయాల్సిన అవసరం లేదు. అది పొడిగా, వాసన లేనిదిగా, కలుషితం కాకపోతే దానిని ఉపయోగించవచ్చు. అయితే, అయోడిన్ కంటెంట్ తక్కువగా ఉండవచ్చు. అందుకే గాలి చొరబడని కంసర్‌లో, తేమ లేని ప్రదేశంలో ఉప్పును నిల్వ చేయడం సరైన పద్ధతి. సరిగ్గా నిల్వ చేస్తే, ఉప్పును చాలా కాలం పాటు సురక్షితంగా ఉపయోగించవచ్చు.

# ఏఐ సంస్థ ఆంథ్రోపిక్‌పై మస్క్ అక్కసు

'క్లాడ్ చాట్‌బాట్' సృష్టికర్త, అమెరికా కంపెనీ ఆంథ్రోపిక్ (AI Startup Anthropic) తన కొత్త ఏఐ టూల్ 'క్లాడ్ కోవర్క్ ఏజెంట్'ను ఆవిష్కరించిన విషయం తెలిసిందే. లీగల్, సేల్స్, మార్కెటింగ్, డేటా అనాలసిస్ వంటి రంగాల్లో ఆటోమేషన్ కోసం ఈ ప్లగ్ఇన్‌లు ఉపయోగపడనున్నాయి. ఈ నేపథ్యంలో తమ పరిశోధనలు, ఆవిష్కరణలు మరింత పెంచడానికి 30 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ క్రమంలో కంపెనీ మొత్తం విలువ 380 బిలియన్ డాలర్ల (సుమారు రూ.34 లక్షల కోట్లు)గా లెక్కగట్టినట్లు తెలిపింది. ఈ ప్రకటనపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ (Musk) స్పందిస్తూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆంథ్రోపిక్ ఏఐ శ్వేత జాతీయులు, ఆసియన్లు, చైనీయులు, పురుషులను ద్వేషిస్తుందంటూ పోస్ట్ చేశారు. ఈ దుష్ప్రవర్తనను ముందు సరిదిద్దుకోవాలని సూచించారు. ఆంథ్రోపిక్‌ను.. మిస్‌ఆంథ్రోపిక్‌గా (ఇతరులను ద్వేషించేదిగా) మారకుండా తప్పించేందుకు మీరు ఏమీ చేయలేరని దాని యాజమాన్యాన్ని విమర్శించారు. ఆంథ్రోపిక్ సంస్థ తీసుకువచ్చిన 'క్లాడ్ కోవర్క్' వల్ల మస్క్ నేతృత్వంలోని




కృత్రిమ మేధ స్టార్టప్ ఎక్స్‌ఏఐ (xAI) కూడా పలు మార్పులకు గురవుతోన్న సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక ప్రకారం..ఆంథ్రోపిక్ సంస్థకు ఉన్న 380 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో ఇది ఓపెన్‌ఏఐ (OpenAI), స్పేస్‌ఎక్స్ (SpaceX)లతో పాటు ప్రపంచంలోని అత్యంత విలువైన స్టార్టప్‌లలో ఒకటిగా నిలిచింది. ప్రముఖ పెట్టుబడి బ్యాంకు రినైసాన్స్ క్యాపిటల్.. ఆంథ్రోపిక్‌ను మూడో అత్యంత విలువైన ప్రైవేట్ సంస్థగా అభివర్ణించింది.

# బిజినెస్

## వాణిజ్య మిగులు రూ.8 లక్షల కోట్లు

అమెరికాతో వాణిజ్య ఒప్పందం వల్ల మన ఎగుమతులు భారీగా పెరుగుతాయని.. దిగుమతులు రాణించినా కూడా, ఏడాది వ్యవధిలోనే మనకు వాణిజ్య మిగులు 90 బిలియన్ డాలర్లు (రూ.8.19 లక్షల కోట్లు)గా ఉండొచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ తాజా నివేదికలో పేర్కొంది. ఏడాది వ్యవధిలో అగ్రగామి 15 వస్తువుల ఎగుమతులే 97 బి. డాలర్లకు చేరతాయని, మిగతా వస్తువులూ కలిపితే ఏటా 100 బి. డాలర్ల మార్కును చేరొచ్చని వివరించింది. 2024-25లో అమెరికాతో మనకు 40.9 బి.డాలర్ల మిగులు ఉండగా, 2025-26లో ఏప్రిల్-డిసెంబరు కాలానికి 26 బి.డాలర్లుగా ఉంది. అదనపు ఎగుమతుల వల్ల ఏడాదికి ఇది 90 బి.డాలర్లకు చేరగలదని నివేదిక అంచనా వేసింది. జీడీపీపై నికరంగా



1.1% సానుకూల ప్రభావం పడుతుందనీ తెలిపింది. మన మార్కెట్‌కు అవకాశాలు..: భారత ఎగుమతుల్లో అమెరికా వాటా 20% కాగా, మన దిగుమతుల్లో అమెరికా వాటా 7 శాతంగానే ఉంది. సేవల దిగుమతుల్లో అమెరికాకు 15% వాటానే ఉండడంతో, భారత్ మంచి మార్కెట్‌గా ఆ దేశానికి మారే అవకాశం కనిపిస్తోంది.

# స్టాక్స్, ఫండ్ల కంటే పసిడి వైపే యువత మొగ్గు

జెన్ జీ, మిలీనియల్స్‌లో (18 నుంచి 45 ఏళ్ల వయసున్న) అత్యధికులు (62% మంది) స్టాక్స్, మ్యూచువల్ ఫండ్ల (ఎంఎఫ్) కంటే పసిడినే అత్యంత సురక్షిత పెట్టుబడి మార్గంగా భావిస్తున్నారని ఓ సర్వే తెలిపింది. కుటుంబ పెట్టుబడి నిర్ణయాలతో సంబంధం లేకుండా, సొంతంగానే తక్కువ పరిమాణంలో, పసిడి కొనుగోలు నిర్ణయాలను యువత తీసుకుంటున్నారని వివరించింది. దేశవ్యాప్తంగా



5,000 మంది యువత నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ నివేదిక రూపొందించినట్లు 'స్మిటైన్ పల్స్‌ఏఐ' తెలిపింది. దీని ప్రకారం.. ప్రస్తుతం 66.7% వరకు పసిడి కొనుగోళ్లు, వ్యక్తిగత నిర్ణయాల ఆధారంగానే జరుగుతున్నాయి. ఇటీవల తమ కుటుంబం చేసిన పసిడి కొనుగోళ్ల విషయంలో, తామే నిర్ణయం తీసుకున్నామని 42.3% మంది యువత తెలుపగా.. తల్లిదండ్రులు లేదా కుటుంబంలో పెద్దవాళ్ల నిర్ణయమని 40% మంది వెల్లడించారు. 5 గ్రాముల లోపే పసిడి కొన్నామని 61.90% మంది వెల్లడించారు. 2 గ్రాముల లోపు కొనుగోలు చేసిన వాళ్లు 27.5% మంది కాగా.. 2-5 గ్రాముల మధ్య కొనుగోలు చేసిన వాళ్లు 34.4% మంది ఉన్నారు. రూ.25,000 నిధులుంటే, పసిడి కొంటామని 61.9% మంది పేర్కొన్నారు. దీంతో పోలిస్తే ఎంఎఫ్ (16.6%), డిపాజిట్లు (13%), షేర్లు (6.6%), క్రిప్టో (1.9%) వైపు ఆసక్తి చూపిన వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పుడు బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం, ఎంఎఫ్‌లు, షేర్ల కొనుగోలు కంటే పసిడిలో పెట్టుబడి ఉత్తమమని 65.7% మంది తెలిపారు. మొదటి జీతంతో తొలిసారి పసిడి కొనుగోలు చేసినట్లు 24.3% మంది తెలపగా.. పెట్టుబడిగా పసిడిని కొనుగోలు చేసినట్లు 23.9% మంది వెల్లడించారు. ఆన్‌లైన్‌లో 5% మందే అన్నీ ఆన్‌లైన్‌లో కొనే యువత, బంగారం విషయంలో మాత్రం అందుకు దూరంగా ఉంటోంది. దిగ్గజ ఆభరణాల సంస్థల్లో కొనుగోళ్లకు 38.3% మంది ప్రాధాన్యం ఇస్తున్నారు. స్థానిక విక్రయశాలలపై 34.7% మంది మొగ్గుచూపారు. 5.2% మంది మాత్రమే ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు జరుపుతున్నారు. అంతర్జాతీయ విపణిలో బంగారం, వెండి ధరలు గురువారం భారీగా పతనం అయ్యాయి. భారత కాలమానం ప్రకారం రాత్రి 11.55 గంటలకు ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 155 డాలర్లు తగ్గి, 4918 డాలర్లకు, ఔన్సు వెండి ధర 8 డాలర్లు పతనమై 75 డాలర్లకు దిగివచ్చాయి. ఫలితంగా హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1,56,650, కిలో వెండి ధర రూ.2,49,760 వద్ద స్థిరపడ్డాయి.

# మార్కెట్ విలువలో టీసీఎస్‌ను దాటేసిన ఐసీఐసీఐ




మార్కెట్ విలువ పరంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)ను ఐసీఐసీఐ బ్యాంక్ అధిగమించింది. 2009 జూన్ తర్వాత మళ్లీ ఇలా జరగడం ఇప్పుడే. దేశంలో మార్కెట్ విలువ పరంగా అగ్రగామి సంస్థల జాబితాలో అయిదో స్థానానికి ఐసీఐసీఐ బ్యాంకు చేరగా, టీసీఎస్ ఆరో స్థానానికి పడింది. టీసీఎస్ మార్కెట్ విలువను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. అధిగమించిన ఒక రోజు వ్యవధిలోనే, ఐసీఐసీఐ బ్యాంక్ కూడా ఈ ఘనత సొంతం చేసు కుంది. గురువారం బీఎస్ఈలో టీసీఎస్ షేరు 5.41% నష్టంతో రూ.2,751.90 వద్ద ముగియగా, ఐసీఐసీఐ బ్యాంక్ షేరు 1.86% పెరిగి రూ.1,432 వద్ద స్థిరపడటం ఇందుకు కారణం. రెండేళ్లలో రూ.5 లక్షల కోట్ల నష్టం: టీసీఎస్ మార్కెట్ విలువ రూ.10 లక్షల కోట్ల కంటే తగ్గడం కూడా 2020 డిసెంబరు తరవాత ఇప్పుడే. 2024 ఆరంభంలో సంస్థ మార్కెట్ విలువ రూ.15 లక్షల కోట్లకు పైగా చేరి, గరిష్ఠస్థాయిని నమోదు చేసింది. రెండేళ్లలో రూ.5 లక్షల కోట్ల మేర మార్కెట్ విలువ ఆవిరైంది. ఐటీ సూచీ నేలచూపులు: ఆంథ్రోపిక్ ఏఐ టూల్స్ వల్ల సాఫ్ట్‌వేర్ సంస్థలకు ఇబ్బంది ఏర్పడుతుందనే భయాలు కొనసాగుతున్నాయి. దీంతోపాటు అమెరికాలో జనవరి ఉద్యోగ గణాంకాలు మెరుగ్గా నమోదు కావడంతో, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఇప్పట్లో తగ్గించే అవకాశం ఉండదని మదుపర్లు భావించారు. వడ్డీ రేట్లు తగ్గకపోతే కంపెనీలు వ్యయాలు తగ్గించుకుంటాయి. ఇందువల్ల మన ఐటీ కంపెనీలకు ప్రాజెక్టులు తగ్గుతాయని, వీటి లాభాదాయాలపై ప్రతికూల ప్రభావం పడొచ్చనే అంచనాలు పెరిగాయి. ఫలితంగా ఐటీ షేర్లలో అమ్మకాలు కొనసాగడంతో, ఐటీ సూచీ 5 శాతానికి పైగా నష్టపోయింది. బీఎస్ఈలో కోఫోర్జ్ షేరు 6.48%, టెక్ మహీంద్రా 5.99%, ఇన్ఫోసిస్ 5.79%, ఎల్‌టీఐఎం 5.5%, టీసీఎస్ 5.41%, హెచ్‌సీఎల్ టెక్ 4.84%, విప్రో 4.72% చొప్పున తగ్గాయి. టీసీఎస్, విప్రో షేర్లు తాజాగా 52 వారాల కనిష్ఠస్థాయిలకు చేరాయి.

# భారత్‌లో రోల్స్ రాయిస్ కొత్త ప్రణాళికలు

మనదేశంలో రక్షణ, ఇంధన, పౌర విమానయాన రంగాల్లో తన కార్యకలాపాలు పెంచుతామని బ్రిటన్ దిగ్గజ సంస్థ రోల్స్ రాయిస్ వెల్లడించింది. భారత తదుపరి తరం యుద్ధ విమానాల కోసం అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎమ్‌సీఏ) ప్రోగ్రామ్ కింద ఏరో-ఇంజిన్‌ను ఉమ్మడిగా అభివృద్ధి చేయనున్నట్లు కంపెనీ సీఈఓ తూఫాన్ ఎర్గిన్‌బిల్గిచ్ తెలిపారు. అది కూడా పూర్తిగా మేధోసంపత్తి హక్కుల బదిలీతో చేపట్టనున్నట్లు వివరించారు. ప్రస్తుతం 1,400కు పైగా రోల్స్‌రోయిస్ ఇంజిన్లు భారత త్రివిధ దళాల్లోని వివిధ రక్షణ ప్లాట్‌ఫారాలలో సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో కంపెనీకి ఉన్న సిబ్బందిని రెట్టింపు చేసి 10,000కు చేర్చాలనీ సంస్థ భావిస్తోంది. తన అత్యాధునిక తయారీకి భారత్‌ను అంతర్జాతీయ కేంద్రంగా మార్చే దీర్ఘకాల లక్ష్యంతో స్థానిక సరఫరా వ్యవస్థ వనరులను పదింతలు చేసుకోవాలనీ చూస్తోంది. దీనివల్ల పలు ఎస్ఎమ్ఈ(చిన్న, మధ్య తరహా కంపెనీలు)లకు ప్రయోజనం దక్కనుంది. 'ఇతర దేశాల్లో విజయవంతంగా మా వ్యవస్థను విస్తరించినట్లుగానే, భారత్‌లోనూ రక్షణ, విమాన, ఇంధన రంగాల్లో వృద్ధి చెందాలని భావిస్తున్న'ట్లు తూఫాన్ అన్నారు. ప్రధాని మోదీతో పాటు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్‌తో ఆయన వేర్వేరుగా సమావేశమయ్యారు. 'భారత్‌లో తన కార్యక్రమాలను పెంచుకోవాలన్న




రోల్స్‌రాయిస్ ఉత్సాహాన్ని మేం స్వాగతిస్తున్నామ'ని మోదీ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. హెచ్‌ఏఎల్, ఫోర్స్ మోటార్స్‌తో తయారీ సంయుక్త సంస్థలు; టాటా, భారత్ ఫోర్జ్, గోద్రేజ్ వంటి 100కు పైగా వెండార్లతో సోర్సింగ్ భాగస్వామ్యాలు ఈ కంపెనీకి ఉన్నాయి.

# క్రీడలు

## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఐశ్వరీ సత్తా



ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ సత్తా చాటాడు. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో అతడు స్వర్ణంతో మెరిశాడు. గురువారం ఫైనల్లో ఐశ్వరీ ప్రతాప్ (362) ప్రపంచ రికార్డు సృష్టిస్తూ అగ్రస్థానంలో నిలిచాడు. ఈ ఈవెంట్లో మిగతా రెండు పతకాలు భారత్‌కే దక్కాయి. నీరజ్ కుమార్ (361.8), అఖిల్ షెరోన్ (343.5) వరుసగా రజత, కాంస్య పతకాలు గెలుచుకున్నారు. 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో టీమ్ స్వర్ణం కూడా భారత్‌కే లభించింది. ఐశ్వరీ ప్రతాప్, నీరజ్, అఖిల్‌లతో కూడిన భారత బృందం (1769) అగ్రస్థానంలో నిలిచింది. జపాన్ (1764), కజకిస్థాన్ (1748) తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి. జూనియర్ పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో అడ్రియన్ కర్మాకర్ (353.2) స్వర్ణం కైవసం చేసుకున్నాడు. దిమిత్రి కీమ్ (కజకిస్థాన్, 348.5), మన్వేంద్ర సింగ్ (338.6) రజత, కాంస్య పతకాలు నెగ్గారు.

## ఇప్పుడు నేను మారిపోయాను: ఇషాన్ కిషన్




పొట్టి ప్రపంచకప్‌లో (ICC Mens T20 World Cup) భాగంగా ఈనెల 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్ (Team India), పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అందరి చూపు విచిత్రమైన యాక్షన్‌తో బౌలింగ్ చేస్తున్న ఉస్మాన్ తారిక్‌పైనే ఉంది. అయితే అతడిని ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని టీమ్‌ఇండియా బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. నమీబియాతో మ్యాచ్ అనంతరం అతడు విలేకర్లతో మాట్లాడాడు. మేం ఇప్పటికే అతడి (ఉస్మాన్ తారిక్) బౌలింగ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. మేం బంతిని చూస్తూ.. మా సహజసిద్ధమైన ఆటను ఆడాల్సిన సమయం వచ్చింది. మేం స్కోర్‌బోర్డ్ మీద మంచి టోటల్ ఉంచాలనుకుంటున్నాం. కొన్ని వీడియోలు చూడటంతో అతడి బౌలింగ్ మీద మాకో అవగాహన వచ్చింది' అని ఇషాన్ కిషన్ అన్నాడు. న్యూజిలాండ్ సిరీస్ నుంచి తాము ఎంతో నేర్చుకున్నామని, ఆ ప్రదర్శన తమలో ఆత్మవిశ్వాసం నింపిందని ఇషాన్ కిషన్ అన్నాడు. 'పరుగులు సాధించడం బ్యాటర్లకు మంచి విషయం. గత సిరీస్ నుంచి మేం బాగా ఆడుతున్నాం. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచుల నుంచి మేం చాలా నేర్చుకున్నాం. ఆ సిరీస్‌తో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది' అని ఇషాన్ కిషన్ వివరించాడు. గతంలో తాను జోక్స్‌తో ఎక్కువ కాలక్షేపం చేసేవాడినని.. ప్రస్తుతం తాను క్రికెట్‌కే ఎక్కువ సమయం కేటాయిస్తున్నానని ఇషాన్ కిషన్ అన్నాడు. 'నిజం చెప్పాలంటే నేను ఇప్పుడు మారిపోయిన మనిషినని అనుకుంటున్నాను. ఎందుకంటే నాకు జోకులంటే చాలా ఇష్టం. గతంలో నేను 24x7 జోక్స్‌తో కాలక్షేపం చేసేవాడిని. కానీ ఇప్పుడు ఆ సమయాన్ని రెండు, మూడు గంటలకు తగ్గించాను. ప్రస్తుతం బ్యాటింగ్, నా వికెట్ కీపింగ్ మీదే ఎక్కువ దృష్టి పెడుతున్నాను. ఇది జట్టుకు, అలాగే నాకూ ప్రయోజనకరం. క్రికెట్ తర్వాతే ఏదైనా' అని కిషన్ పేర్కొన్నాడు.

## వారు నిజంగా అద్భుతం: సూర్యకుమార్ యాదవ్




పొట్టి ప్రపంచకప్‌లో భాగంగా దిల్లీ వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 93 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇషాన్ కిషన్ (61), హార్దిక్ పాండ్య (52) ఆడిన అద్భుత ఇన్నింగ్స్.. భారత జట్టు 209 పరుగుల భారీ స్కోర్ చేసేందుకు సాయపడ్డాయి. ఈ మ్యాచ్ అనంతరం టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడాడు. పిచ్ అనుకున్నంత తేలికగా లేదన్నాడు. అలాగే.. నమీబియా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారన్నాడు. 'ఇది అందరికీ మంచి మ్యాచ్. ఈ పిచ్‌పై బ్యాటింగ్ చేయడం అంత తేలిక కాదు. కానీ ఇషాన్ కిషన్, సంజు శాంసన్ ఇన్నింగ్స్ ప్రారంభించిన విధానం చూసి.. అది తేలికగా పరుగులు చేయగలిగే పిచ్ అనుకుంటారు. త్వరత్వరగా రెండు, మూడు వికెట్లు కూలిన తర్వాత శివమ్ దూబె, హార్దిక్ పాండ్య (Hardik Pandya) మధ్య భాగస్వామ్యం (39 బంతుల్లో 81 పరుగులు) టీమ్‌ఇండియాను పటిష్ఠ స్థితికి తీసుకెళ్లింది. బంతి కాస్త ఆగి బ్యాట్ మీదకు వచ్చింది. అయితే నమీబియా బౌలర్లకు క్రెడిట్ ఇవ్వాల్సిందే. వారు నిజంగా చాలా చక్కగా బంతులు వేశారు. వారు కసితో వచ్చి బౌలింగ్ చేస్తూ తమ ప్రణాళికలను చక్కగా అమలుపరిచారు. వారు బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు' అని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. అలాగే జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ గురించి అతడు మాట్లాడాడు. 'మేం త్వరత్వరగా రెండు, మూడు వికెట్లు కోల్పోయాం. అయితే భాగస్వామ్యం వల్ల చివర్లో మంచి ముగింపు ఇవ్వగలిగాం. జస్‌ప్రీత్ బుమ్రా తన కోటాలోని నాలుగు ఓవర్లు పూర్తిచేయడం శుభసూచకం. తర్వాత మ్యాచ్‌కు బుమ్రా సిద్ధంగా ఉన్నాడు. అక్షర్‌పటేల్‌తో కలిసి, వరుణ్ చక్రవర్తి చక్కగా బౌలింగ్ చేశాడు. ఈ కాంబినేషన్‌ను ఎదుర్కోవడం నిజంగా చాలా కష్టం' అని సూర్య పేర్కొన్నాడు.

## అభిషేక్ శర్మ ప్రాక్టీస్ చేశాడు.. వరుణ్ చక్రవర్తి

ఉదర సంబంధ సమస్యతో టీమ్‌ఇండియా టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అభిషేక్ శర్మ నమీబియాతో మ్యాచ్‌కు దూరమైన విషయం తెలిసిందే. అతడు చికిత్స పూర్తి చేసుకొని బుధవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాడు. టీమ్‌ఇండియా ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడనుంది. దానికి అభిషేక్ శర్మ అందుబాటులో ఉండే అవకాశముందని భారత




స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నమీబియాతో మ్యాచ్ అనంతరం అన్నాడు. నేను అతడితో మాట్లాడాను. బాగానే కనిపించాడు. ఈ రోజు కొంత ప్రాక్టీస్ సైతం చేశాడు. నేను గాడిలో పడుతున్నాను అని నాతో చెప్పాడు' అని వరుణ్ చక్రవర్తి పేర్కొన్నాడు. అయితే నమీబియాతో మ్యాచ్‌కు ముందు టాస్ సందర్భంగా టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం మరోలా స్పందించాడు. అభిషేక్ శర్మ ఒకటి లేదా రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చన్నాడు. పాక్ ప్రస్తుతం ఈ వరల్డ్‌కప్‌లో స్పిన్ ప్రధాన ఆయుధంగా బరిలోకి దిగుతోంది. వారి జట్టులో షాహిన్ అఫ్రిది ఒక్కడే సీమర్. సయిామ్ ఆయుబ్, అబ్రార్ అహ్మద్, మహ్మద్ నవాజ్, సాదాబ్ ఖాన్, ఉస్మాన్ తారిక్ తదితరులు స్పిన్నర్లు. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్.. స్పిన్‌పై భారత సన్నద్ధత గురించి వరుణ్ చక్రవర్తిని అడిగాడు. దానికి అతడు మేం వారికన్నా బెటర్, చాలా చక్కగా సిద్ధమయ్యామని సమాధానమిచ్చాడు. వరల్డ్‌కప్‌లో ప్రతి మ్యాచ్ కూడా కీలకమే. మేం స్పిన్ ఆడటంలో బలంగా ఉన్నాం. అలాగే మా దగ్గర చక్కటి స్పిన్ అటాక్ కూడా ఉంది. స్పిన్ విషయంలో మేం వారి కన్నా ముందే ఉన్నాం.

## చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఆర్సీబీ అభిమానులకు కర్ణాటక ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు కర్ణాటక మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. టికెటింగ్, ప్రేక్షకుల నియంత్రణ, స్టేడియం యాక్సెస్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ.. జస్టిస్ జాన్ మైకెల్ డి.కున్హా నివేదికలను అమలుచేస్తామని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ అన్నారు. 'కర్ణాటక, బెంగళూరులోని క్రికెట్ ప్రేమికులకు శుభవార్త. క్రికెట్, అభిమానుల ప్రయోజనాల దృష్ట్యా, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ.. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడానికి అనుమతించాలని ఈరోజు మంత్రివర్గం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. టికెటింగ్, జనసమూహ నియంత్రణ, స్టేడియం యాక్సెస్‌పై నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ.. జస్టిస్ జాన్ మైకెల్ డి కున్హా నివేదిక సిఫార్సులను అమలుచేస్తారు. బాధ్యత, జవాబుదారీతనంతో మేం ముందుకుసాగుతాం' అని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.అంతకుముందు కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి.. జస్టిస్ జాన్ మైకెల్ డి కున్హా నివేదిక సిఫార్సులను అనుసరించి, చిన్నస్వామి స్టేడియంలో



ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడానికి (KSCA) కర్ణాటక క్రికెట్ సంఘానికి రాష్ట్రమంత్రి వర్గం అనుమతి ఇచ్చిందని గురువారం ధ్రువీకరించారు. అయితే గరిష్ఠంగా 35,000 మంది ప్రేక్షకులనే మైదానంలోకి అనుమతిస్తారని వివరించారు. కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర అధ్యక్షతన విధాన సౌధలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం తరువాత ఈ నిర్ణయం వెలువడింది.

## డబ్బుల్లేక రోడ్డున పడ్డ పాక్ హాకీ జట్టు

కరాచి: పాకిస్థాన్ జాతీయ క్రీడ హాకీ అత్యంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటోంది. నిధుల కొరత కారణంగా పాకిస్థాన్ హాకీ సమాఖ్య (పీహెచ్ఎఫ్) హోటల్ బిల్లులు చెల్లించలేని దుస్థితికి చేరుకుంది. దీంతో గత వారం ఆ జట్టు ఆటగాళ్లు గంటల తరబడి రోడ్లపైనే గడపాల్సి వచ్చింది. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ రెండో దశలో భాగంగా హోబర్ట్‌లో జరిగే మ్యాచ్‌ల కోసం ఆస్ట్రేలియా వెళ్లిన పాక్ జట్టుకు ఈ ఘోర అవమానం



ఎదురైంది. ఆటగాళ్లు, అధికారుల కోసం కాన్‌బెర్రాలో నాలుగు నక్షత్రాల హోటల్‌లో గదులను బుక్ చేసినట్లు, దానికి సంబంధించిన ముందస్తు చెల్లింపుల్ని పాకిస్థాన్ స్పోర్ట్స్ బోర్డు (పీఎస్‌బీ), పీహెచ్ఎఫ్ పూర్తిచేసినట్లు జట్టుకు సమాచారం ఇచ్చారు.

# వుదయం సినిమా





## 24 గంటల్లో 200 మిలియన్



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి సంక్రాంతి బ్లాక్ బస్టర్ మన శంకర వర ప్రసాద్ గారు, డిజిటల్ వరల్డ్ లో మరో రికార్డును బద్దలు కొట్టింది. సంక్రాంతి సందర్భంగా థియేటర్లలో అద్భుతాలు సృష్టించి, ప్రపంచవ్యాప్తంగా 400 కోట్లకు పైగా వసూళ్లతో బిగ్గెస్ట్ రీజినల్ హిట్ గా నిలిచిన ఈ చిత్రం ఇప్పుడు ఓటిటి లో అదరగొడుతోంది. జీ5లో ప్రీమియర్ తెలుగు సినిమా ఇంతకు ముందు ఎన్నడూ చూడని చారిత్రాత్మక విజయాన్ని సాధించింది

డిజిటల్ విడుదలైన కేవలం 24 గంటల్లోనే, ఎంఎస్జీ 200 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ మినిట్స్ నమోదు చేసింది, ఇది ప్లాట్ ఫామ్ లో ఒక తెలుగు చిత్రానికి ఇప్పటివరకు లభించిన బిగ్గెస్ట్ ఓపెనింగ్ గా నిలిచింది. ఈ అద్భుతమైన నెంబర్ సినిమాపై ప్రేక్షకులలో ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఎక్సయిట్మెంట్ ని ప్రజెంట్ చేస్తోంది. బాక్సాఫీస్ను ఏలిన సినిమాలు కూడా స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ లలో అరుదుగా మాత్రమే బిగ్ నెంబర్స్ సాధిస్తాయి, ఇప్పుడు ఎంఎస్జీ అరుదైన రికార్డ్ ని సొంతం చేసుకుంది. ఈ సెన్సేషనల్ రెస్పాన్స్ కి మెగాస్టార్ చిరంజీవి ఆకట్టుకునే స్క్రీన్ ప్రెజెన్స్, అద్భుతమైన కామిక్ టైమింగ్ ప్రధాన పాత్ర పోషించాయి. ఆయన కరిజ్మా ప్రేక్షకులను మరోసారి మెస్మరైజ్ చేసింది. అనిల్ రావిపూడి కలర్ఫుల్ కామెడీ, హార్ట్ ఫెల్ట్ డ్రామాతో రూపొందిన ఎంఎస్జీ థియేటర్లలతో పాటు ఓటీటీలో కూడా సమానంగా అలరిస్తోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటించారు.

## ట్విన్స్ పేర్లు పెట్టిన రామ్ చరణ్



రామ్ చరణ్ & ఉపాసన బాబు పేరు శివరామ్, పాప పేరు అన్వీరా దేవి పేర్ల అర్థాలను వివరిస్తూ నామకరణ వేడుక నుంచి ఒక ఆనందకరమైన క్షణాన్ని పంచుకున్న మెగాస్టార్ చిరంజీవి టాలీవుడ్ స్టార్ కపుల్ రామ్ చరణ్, ఉపాసన కొణిదెల జనవరి 31న కవలలకు జన్మనివ్వడంతో కుటుంబంలో ఆనందం రెట్టింపయ్యింది. వారి కుమార్తె క్లీంకారతో కలిసి ఇప్పుడు ముగ్గురు పిల్లలకు తల్లిదండ్రులయ్యారు. ఇటీవల జరిగిన సంప్రదాయ నామకరణ కార్యక్రమంలో రామ్ చరణ్ ఉపాసన తమ ట్విన్స్ పేర్లను ప్రకటించారు. ఆ పేర్లు ఆధ్యాత్మికతతో పాటు కుటుంబ గౌరవాన్ని ప్రతిబింబించేలా ఎంపిక చేశారు. మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో ఈ పేర్ల అర్థాలను వివరిస్తూ, నామకరణ వేడుకలోని ఒక మధుర క్షణాన్ని పంచుకున్నారు."అపారమైన ఆనందం, దైవ అనుగ్రహంతో మా చిన్నారుల అందమైన పేర్లను ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉంది. 'శివరామ్ కొణిదెల ' & 'అన్వీరా దేవి కొణిదెల'. శివరామ్ అనే పేరు రెండు శాశ్వత విలువల కలయిక. 'శివ' అనేది శివ శంకర వరప్రసాద్ ప్రేరణతో, అంతర్ముఖ శక్తి, ఆధ్యాత్మిక లోతు, ప్రశాంతతను సూచిస్తుంది. 'రామ్' అనేది రామ్ చరణ్ నుండి తీసుకున్నది, ధర్మం, కరుణ, నైతిక ధైర్యానికి ప్రతీక. ఈ రెండు కలిసి అంతర్గత శక్తి, బాధ్యతాయుతమైన సమతౌల్యాన్నిసూచిస్తాయి.

# హే భగవాన్

## ఎంటర్టైన్మెంట్ ఎమోషన్ ఉంటుంది



ఇటీవల లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే భగవాన్' అనే ఫుల్లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నగరం, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత బి.నరేంద్ర రెడ్డి విలేకరులతో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**మీ నేపథ్యం ఏమిటి? సినిమాలపై ఆసక్తి ఎలా కలిగింది?**

కడప జిల్లా లోని ప్రొద్దుటూరు నా స్వస్థలం. ప్రస్తుతం నేను బెంగుళూరులో కన్స్ట్రక్షన్ రంగంలో ఉన్నాను. చిన్నప్పటి నుండి సినిమాలంటే ఎంతో ఇష్టం. ఆ ఇష్టంతోనే కన్నడంలో నిర్మాతగా ప్రవేశించాను. తెలుగులో నిర్మాతగా తొలిసినిమా 'హే భగవాన్'

**సినీ పరిశ్రమలోకి ఎలా ప్రవేశించారు?**

కన్నడ సినీ పరిశ్రమలో సినిమాలకు ఫైనాన్స్ ఇచ్చే వాడిని. ఇక సినిమాలంటే పాషన్తో నిర్మాతగా మారాను.

**హేభగవాన్ ప్రాజెక్ట్ ఎలా సెట్ అయ్యింది?**

మా సంస్థలో ఎగ్జిక్యూటివ్ నిర్మాత రమణా రెడ్డి ద్వారా ఈ కథ విన్నాను. హే భగవాన్ కంటే ముందు పది కథలు విన్నాను. కానీ ఏది నచ్చలేదు. 'హే భగవాన్' కథ వినగానే ఎంతో ఎంటర్టైనింగ్గా ఆసక్తిగా అనిపించింది. ఎంటర్టైన్మెంట్ తో పాటు ఎమోషనల్గా ఉండే సినిమా ఇది.

**ఈ సినిమా చేయడానికి ప్రధాన కారణం ఏమిటి? తొలి సినిమా అనుభవం ఎలా ఉంది?**

స్టోరీ నచ్చి ఈ సినిమా చేస్తున్నాను. బడ్జెట్ లోనే సినిమా జరిగింది. ప్రతిది ప్లానింగ్ ప్రకారమే వెళ్లాం. సినిమాకు పెట్టిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది. అంతా క్వాలిటీగా అవుట్ పుట్ ఉంటుంది. ముఖ్యంగా ఈ సినిమాలో ఫాదర్, సన్ ఎమోషన్ అందరి హృదయాలను హత్తుకుంటుంది.

**సినిమా చూసిన తరువాత మీ ఫీలింగ్ ఏమిటి?**

సినిమా కథ విన్నప్పుడు నేను ఏదైతే ఫీల్ అయ్యానో రేపు సినిమా చూసిన తరువాత కూడా ఆడియన్స్ కూడా అదే థ్రిల్ల్ ఫీలవుతారు. ప్రతి సన్నివేశం ఎంతో ఎంటర్టైనింగ్గా ఆసక్తిగా ఉంటుంది. సినిమాలో హీరో సుహాస్, నటుడు నరేష్, కమెడియన్ సుదర్శన్, వెన్నెల కిషోర్ ఇలా ప్రతి పాత్ర ఆడియన్స్ను బాగా ఎంటర్టైన్ చేస్తుంది.

**సినిమాలో ఇంటర్వెల్, పతాక సన్నివేశాల్లో ట్విస్ట్లు ఉంటాయా?**

ఖచ్చితంగా ఆడియన్స్ ఊహకు అందని విధంగా ఈ సినిమా స్క్రీన్ప్లే ఉంటుంది. ప్రతి సన్నివేశం కొత్తగా అనిపిస్తుంది.

**బన్నీవాస్, వంశీ నందిపాటితో కలిసి ఈ సినిమా విడుదల చేయడం ఎలా ఉంది?**

బన్నీ వాస్, వంశీతో ట్రావెల్ వంశీ మొదట్నుంచీ ఉంది. ఈ కథ గురించి వంశీ నందిపాటికి తెలుసు. ఆయనతో ట్రావెల్ అవుతున్నాను. వాళ్ల అసోసియేషన్తో ఈ సినిమా విజయంపై మరింత నమ్మకం పెరిగింది.

**నిర్మాతగా మీ ఇన్వాల్వ్మెంట్ ఈసినిమాలో ఎంత వరకు ఉంటుంది?**

క్రియేటివ్ ప్రాసెస్లో మా ఇన్వాల్వ్మెంట్ ఏమీ వుండదు. కథ ఓకే చేయడం వరకు మన బాధ్యత, ఆతరువాత సినిమా బడ్జెట్ లోనే జరగుతుందా? లేదా షూటింగ్ ఈ రోజే ఏం చేశారు? ఇలా ప్రతిది నిర్మాతగా చెక్ చేసుకుంటాను.

**సినిమా నిర్మాణంతో పాటు ఓ కథను ఎంచుకుని సినిమా తీయడ, జడ్జ్ చేయడం రిస్క్ అనిపించటం లేదా?**

రెండు గంటలు ఆడయన్స్ను కథ ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా తప్పకుండా బ్లాక్బస్టరే. ఆడియన్ కథతో డిస్కనెక్ట్ కాకూడదు. నేను కథ వినేటప్పుడు కూడా ఇదే ఫాలో అవుతాను. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఆసక్తి ఉంది. దీంతో నాకు నిర్మాణం పెద్ద రిస్క్ అనిపించడం లేదు.

**ఈ సినిమా ద్వారా మీరు సంపాందించిన ఎక్స్పీరియన్స్?**

2017 నుంచి ప్రొడక్షన్ బ్యాక్ ఎండ్లో ఉన్నాను. నాకు అనుభవం ఉంది. ప్రాపర్, ప్లానింగ్, డిసిప్లేన్తో ఉండటం, ప్రాపర్ గైడెన్స్తో సినిమా చేయడం నాకు తెలుసు. అందుకే నేను సినిమా నిర్మాణాన్ని కూడా ఇష్టంతోనే చేశాను.

**మీకు ఎలాంటి సినిమాలు చేయడం అంటే ఇష్టం?**

ఎమోషన్ మూవీస్ విత్ ఫన్వే సినిమాలు చేయాలని ఉంది. కన్స్ట్రక్షన్స్, సినిమా నిర్మాణానికి చాలా తేడా ఉంటుంది.

**మీ తదుపరి సినిమా?**

ఫ్రెండ్షిప్ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. సత్యదేవ్ హీరోగా నటిస్తాడు. లక్ష్మీనారాయణ దర్శకుడు.

ఇప్పటివరకు సత్యదేవ్ టచ్ చేయని జోనర్లో అవుట్ అవుట్ అండ్ కమర్షియల్ మూవీ ఇది. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ నటిస్తారు.

## విష్ణు విన్యాసం నుంచి మొదలే మొదలే సాంగ్ రిలీజ్



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు 'విష్ణు విన్యాసం' అనే యూనిక్ ప్రాజెక్ట్ తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతి రావు ఈ చిత్రానికి దర్శకత్వం. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రాన్ని హేమ, షాలిని సమర్పిస్తున్నారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామచారి ఎం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

ఈ సినిమా టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ 'దేఖో విష్ణు విన్యాసం'కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ సెకండ్ సింగిల్ మొదలే మొదలే సాంగ్ రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు రధన్ ఈ సాంగ్ ని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం లవ్ ఫీలింగ్ ని అందంగా ప్రజెంట్ చేసింది. మధుశ్రీ, నరేష్ అయ్యర్ వోకల్స్ మరింత మెలోడీని యాడ్ చేశాయి. ఈ సాంగ్ లో శ్రీ విష్ణు, నయన సారిక కెమిస్ట్రీ లవ్లీగా ఆకట్టుకుంది. వాలెంటైన్స్ డే కి పర్ఫెక్ట్ గిఫ్ట్ గా నిలిచే ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా అలరిస్తోంది. ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళి శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, సత్యం రాజేష్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## హే భగవాన్ ట్రైలర్ లాంచ్

ఇటీవల లిటిల్హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే భగవాన్' అనే ఫుల్లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నగరం, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం హైదరాబాద్లో నాట్ ఏ ట్రైలర్ పేరుతో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ట్రైలర్ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ..''ఈ మూవీ ట్రైలర్ చాలా బాగుంది. ప్రేక్షకులకు నవ్వులు పంచేలా ఈ సినిమా ఉంటుంది. సుహాస్ చాలా హార్డ్ వర్క్ చేస్తాడు. తెలుగు సినిమాలతోపాటు తమిళ మూవీస్లోనూ సత్తా చాటుతున్నాడు. 'హే భగవాన్' చిత్రం అందర్నీ ఎంటర్టైన్ చేస్తుంది. ఈ సినిమా టీమ్ అందరికీ పెద్ద విజయం తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నా''అని చెప్పారు.

మరో అతిథిగా హాజరైన డైరెక్టర్ రామ్ అబ్బరాజు మాట్లాడుతూ.. ''మంచి యూనిక్ పాయింట్ తో రాబోతున్న ఈ చిత్రం అందర్నీ ఎంటర్టైన్ చేస్తుంది. సుహాస్ కెరీర్లో 'హే భగవాన్' మరో హిట్ మూవీగా నిలుస్తుందని నమ్ముతున్నా. టీమ్ అందరికీ ఈ చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నా''అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత బి నరేంద్ర రెడ్డి, సుదర్శన్, స్రవంతి చొక్కాపు, రైటర్ ప్రశాంత్, డీవోపీ మహి రెడ్డి, ఎడిటర్ విప్లవ్, మ్యూజిక్ డైరెక్టర్ వివేక్ సాగర్ ఈ ప్రాజెక్ట్ లో భాగమవడం చాలా ఆనందంగా ఉందని, ఈ చిత్రం కచ్చితంగా విజయవంతం అవుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.



## రుణపడి ఉంటాను



టాలీవుడ్ సెన్సేషనల్ హీరోయిన్ శ్రీలీల తన జీవితంలో ఒక అపురూపమైన మైలురాయిని చేరుకుంది. వెండితెరపై నటిగా అలరిస్తూనే, మరోవైపు వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీల'గా మారిపోయింది. షూటింగ్ సెట్స్లో ఖాళీ సమయం దొరికితే చాలు పుస్తకాలతో కుస్తీ పట్టిన ఆమె కష్టానికి ఫలితం దక్కింది. ఈ విషయాన్ని తెలుపుతూ శ్రీలీల తన ఇన్స్టాగ్రామ్లో పెట్టిన ఎమోషనల్ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. ''ఇది కేవలం ఒక డిగ్రీ మాత్రమే కాదు.. నా ఎదుగుదలకు, నమ్మకానికి, కన్నీళ్లకు, పట్టుదలకు నిదర్శనం. రంగుల ప్రపంచం (సినిమాలు) నుంచి నేను ప్రశాంతంగా తలదాచుకునే నా పవిత్రమైన ప్రదేశమే ఈ వైద్య విద్య. అక్కడ నేను కేవలం ఒక విద్యార్థిగా, నేనేలా ఉండాలనుకున్నానో అలా ఉండగలిగాను'' అని శ్రీలీల భావోద్వేగానికి లోనయ్యారు. తను చదువుకుంటున్న సమయంలో పరీక్షల కోసం షూటింగ్ షెడ్యూల్స్ మార్చుకుని, తనకు ఎంతో మద్దతుగా నిలిచిన నిర్మాతలకు, దర్శకులకు, తోటి నటీనటులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాకంటే ఎక్కువగా నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. ప్రేమతో మీ డాక్టర్ శ్రీలీల'' అని రాసుకొచ్చింది.



## కపుల్ ఫ్రెండ్లీ ప్రీ రిలీజ్ ఈవెంట్

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా తెరకెక్కిన "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేస్తున్నారు. గురువారం హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీవిష్ణు, డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, మేర్లపాక గాంధీ, నందినీరెడ్డి, అభిలాష్ రెడ్డి, ప్రొడ్యూసర్ స్వప్న దత్ అతిథులుగా పాల్గొన్నారు.



## అందుకే ఓకే చేయలేదు

గాయని, కూచిపూడి నృత్యకారిణి అయిన శివానీ నాగారం "అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్" అనే సినిమాతో వెండితెరకు పరిచయం అయింది. 2024వ సంవత్సరంలో విడుదల అయిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలను పొందింది. ఈ మూవీ తర్వాత శివానీ "లిటిల్ హార్ట్స్ " సినిమాలో హీరోయిన్గా నటించింది. మంచి అంచనాల నడుమ పోయిన సంవత్సరం విడుదల అయిన ఈ చిత్రం మొదటి రోజే బ్రేక్ ఈవెన్ ఫార్ములాను కంప్లీట్ చేసుకుని హిట్ స్టేటస్ను అందుకుంది. తాజాగా శివానీ ఈ సినిమా ప్రమోషనల్ ఈవెంట్లో పాల్గొంది. అందులో భాగంగా ఈమె మాట్లాడుతూ... "2024లో వెండితెరకు పరిచయం అయ్యి మంచి ప్రశంసలను అందుకున్నాను. 2025లో మంచి ఫాలోయింగ్ను సంపాదించుకున్నాను. 2026లో నటిగా పూర్తి కమర్షియల్ హీరోయిన్గా మారిపోయాను. ఇలా మూడు సంవత్సరాలు నా కెరియర్ బాగా ముందుకు సాగింది. నేను వరుస పెట్టి సినిమాలు చేయడం లేదు. నేను చేసే సినిమాల సంఖ్య తక్కువగా ఉన్నా కూడా అందులో విజయాల సంఖ్య ఎక్కువగా ఉండాలనే దృష్టితోనే నా కెరీర్ను ముందుకు సాగిస్తున్నాను. తాజాగా నేను నటించిన హే భగవాన్ సినిమా కూడా అద్భుతంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని" శివానీ చెప్పుకొచ్చింది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.